
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






# జై హనుమాన్ - రామభక్తి రత్నాకరా

ఆంజన్న స్వామీ జయంతి శుభ వేళ
భక్తుల హృదయాలు ఆనందంతో నిండిన వేళ...
నీ నామమే మా శ్వాసగా మారిన వేళ...
అంజనమ్మ గర్భాన జన్మించిన వీరుడా..!

సముద్రం దాటి సీతమ్మను చేరి
రామ సందేశం సీతమ్మ తల్లికి అందజేసి
లంకలో అగ్ని జ్వాలలు రగిలించి
రావణుడి గుండెల్లో గుబులు పుట్టించి
రాముని దూతగా వెలిగిన మహావీరుడా..!

లక్ష్మణ మూర్ఛతో రాముని హృదయం
బాధతో నిండిన వేళ..
గగనాన్ని చీల్చి ఎగిరి సంజీవని పర్వతం
చేతబట్టి చేరి రాముని కళ్ళల్లో ఆనందం నింపిన
శ్రీరామ ధూత..!

నీ నామమే మా బలం, మా ఆశ్రయం,
రామ నామ ధ్యాన ప్రియ, కష్ట నివారకా,
మూగప్రాణాలను కాపాడు అభయదాతా..!

మంగళ ఘడియల సమయాన
మంజుల హృదయం నీ స్మరణతో నిండి
మంజుల కలంలో నుంచి జాలు వారిన
కవిత కు

దీవెనలు తెలిపి మంజుల నుదుటిపై నీ
కటాక్ష చాయ
కలిగించి ఆమె దారిలో మంగళం
నింపుము దయాసాగరా..!

అందరికీ ఆనందాలు కలుగాలని
వేడుకొంటూ

రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218.



# ప్రజల ముంగిటకే పాలన, సమస్యల పరిష్కారమే లక్ష్యం

**– 3 నెలల్లో దరఖాస్తుల కొలిక్కి కార్యాచరణ – పాలేరు ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: ప్రజల సమస్యలను వారి గడప వద్దే పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వెల్లడించిన కీలక అంశాలు ఇవే. సమస్యలకు డెడ్‌లైన్, ప్రజల నుంచి వచ్చిన న్యాయబద్ధమైన దరఖాస్తులన్నింటినీ మూడు నెలల్లోగా పరిష్కరించేందుకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించామన్నారు.– క్లస్టర్ విధానం పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని 3 క్లస్టర్లుగా విభజించి, ప్రతి దరఖాస్తుపై జవాబుదారీతనంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.– భూములకు 'భూధార్' భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం మనిషికి ఆధార్ లాగే, ప్రతి భూమికి 'భూధార్' నంబర్ ఇస్తున్నాం అని కూసుమంచి మండలంలో



దీన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామన్నారు.– ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. నిర్మాణ పురోగతిని బట్టి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా బిల్లులు జమ చేస్తున్నాం అని తెలిపారు. – మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువత కోసం మే 4న ఖమ్మంలో భారీ జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. 80కి పైగా కంపెనీలు ఇందులో పాల్గొంటాయి అని తెలిపారు. నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు భరోసా వరి, మొక్కజొన్న పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేస్తున్నామన్నారు. నిధులను రికార్డు సమయంలో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.– అధికారులకు ఆదేశం భూసేకరణ వంటి పెండింగ్ అంశాలను వారం రోజుల్లోగా పరిష్కరించాలని యంత్రాంగాన్ని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక శోభితం కోక్యాతండా

**– కన్నులపండువగా కోదండ రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ**
**– వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: మండలంలోని కోక్యాతండాలో బుధవారం ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయ ధ్వజస్తంభం, నాభిశిల, బొడ్రాయి, ముత్యాలమ్మ దేవాలయాల ప్రతిష్ఠా మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.– మంత్రోచ్చారణలతో మారుమోగిన తండా ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ తండాలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. శాస్త్రోక్తంగా జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజల్లో ఆయన పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు.



# దుమ్ము ధూళితో అవస్థలు పడుతున్న ముత్తారం గ్రామస్తులు ముత్తారం



:నేటి శుభోదయ-29:ముత్తారం మండల పరిధిలో జాతీయ రహదారి పనులు,మంథని నుండి ఓడేడు రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో టిప్పర్లతో మట్టిని తరలిస్తుండగా విపరీతమైన దుమ్ముతో రోగాలపాలైతున్నామని కాసర్ల గడ్డ సెంటర్ నుండి,పెద్దపల్లి రోడ్డు ఇరువైపుల ఉన్న స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాంట్రాక్టర్లకు చెప్పినప్పుడు మాత్రమే పొద్దున సాయంత్రం రోడ్డు తడుపుతున్నారని ఎండాకాలం కావడంతో విపరీతమైన వేడి వల్ల నీరు ఆవిరై రోడ్డు పది నిమిషాల్లోనే యధావిధిగా దుమ్మురేగుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు ఎప్పటికీ తడిగా ఉండేలా ట్యాంకర్లతో నీటిని తరలించాలని సంబంధిత అధికారులు గ్రామ నాయకులు ఇప్పటికైనా పట్టించుకోని దుమ్ము ధూళి బాధ తీర్చాలని స్థానికులు వేడుకుంటున్నారు.

# మోమిన్పేట మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రారంభించిన మార్కెట్ కమిటి చైర్మన్ వై. మహేందర్ రెడ్డి పాల్గొన్న వారు**
**మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు కోస్గి సురేందర్,**
**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్**



వికారాబాద్ ఏప్రిల్ 29 నేటి శుభోదయ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో టీజీ మార్క్‌ఫెడ్ సహకారంతో పీఏసీఎస్ మోమిన్పేట పరిధిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మర్పల్లి నిర్వహణలో మోమిన్పేట మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల రైతులకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మధ్యవర్తులపై ఆధారపడకుండా రైతులు నేరుగా మార్కెట్‌కు పంటను తీసుకువచ్చి విక్రయిస్తే మంచి ధర లభిస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రం ప్రారంభం సందర్భంగా మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ.2400 ధర నిర్ణయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు కోస్గి సురేందర్, మోమిన్పేట కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ యాదవ్, మోమిన్పేట సర్పంచ్ సుభాష్, మండల తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు, మండలంలోని గ్రామాల సర్పంచులు, నాయకులు, రైతులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రపంచ కార్మికుల ఐఖ్యతకు చిహ్నం మేడే

**: సీపీఐ నేత మహమ్మద్ సలాం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల త్రీ టౌన్ ప్రాంతంలో సీపీఐ ముఖ్యుల సమావేశం సీపీఐ త్రీ టౌన్ సహా కార్యదర్శి భూక్య రవీందర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహమ్మద్ సలాం మాట్లాడుతూ మేడే అనేది కార్మికుల ఎనిమిది గంటల పని హక్కు కోసం చికాగో నగరంలో ప్రాణాలు అర్పించిన వారి స్మారకం, అదే స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా నేడు ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల ఐఖ్యతను చాటుకుంటూ జరుపుకుంటున్నాం అని తెలిపారు. మేడే కార్మికుల హక్కులు సమాన వేతనం, పని యొక్క పరిస్థితులలో మెరుగుదల ఉద్యోగ భద్రత కోసం జరిగిన పోరాటానికి గుర్తు. ఎర్ర జెండా కార్మికుల త్యాగానికి ప్రతీకగా ఎగురవేస్తారు అని సలాం అన్నారు. త్రీ టౌన్ కార్యదర్శి నూనె శశిధర్ మాట్లాడుతూ మేడే రోజున త్రీ టౌన్ ప్రాంతంలో ఎర్ర జెండా స్థూపాలు, వీధుల్లో తోరణాలతో,అలంకరించి కార్మికుల త్యాగన్ని గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎండీ సలాం, నూనె శశిధర్, భూక్య రవీందర్, దెయ్యాల రామ్ మల్లేష్, చిర్రా వెంకన్న, నక్క లింగయ్య, డోన్వాన్ సురేష్, మురళి, బిక్షపతి (మున్నా )తదితరులు పాల్గొన్నారు.

# హర్యాతండా గ్రామంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాధపాలెం మండలం, హర్యాతండా గ్రామంలో బుధవారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా, అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవంలో భక్తిశ్రద్ధలతో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్ స్వాతి, ఉప సర్పంచ్ బానోతు శ్రీను నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలోని వార్డు సభ్యులు, పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులతో సహా ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని హర్యాతండా గ్రామాన్ని పండుగ వాతావరణంతో కళకళలాడేలా తీర్చిదిద్దారు. బోనాల జాతర గ్రామంలో భక్తి, ఐక్యత, ఆనందానికి ప్రతీకగా నిలిచింది.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



ముత్తారం:నేటి శుభోదయ-29:ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన వీరగోని సంతోష్ కు మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకుల సమక్షంలో గృహప్రవేశం చేశారు.ఈ కార్యక్రమానిలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,లక్కం ప్రభాకర్,ఆకోజ్ అశోక్,మూగ రవీందర్,వీరగోని తిరుపతి గౌడ్,వార్డు సభ్యులు వీరగోని అంజి,యూత్ కాంగ్రెస్ నాయకులు అంబటి కుమార్ యాదవ్,వీరగోని అనిల్ తదితరులు పాల్గొని సంతోష్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పీఆర్సీ నివేదిక తక్షణమే వెంటనే అమలు చేయాలి




కామేపల్లి, నేటి శుభోదయ :::ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తెలంగాణ రెండో పీఆర్సీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం పీఆర్సీ గడువు పొడిగించకుండా, వెంటనే నివేదిక తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని టీజీ జెఎసి కామేపల్లి మండలకమిటీ డిమాండ్ చేశారు. టి జి ఈ జేఏసీ కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కామేపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన జనగణన శిక్షణా కార్యక్రమంలో ఉపాధ్యాయలను ఉద్దేశించి పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్ అయిన 12 వేలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఏక మొత్తంగా రూ 10000 కోట్లు కేటాయించి పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేయాలి డిమాండ్ చేశారు. జిపిఎఫ్, సిపిఎస్ ఉపాధ్యాయుల డిఎ బకాయిలు విడుదల చేయాలని, బకాయి ఉన్న నాలుగు వాయిదాల డిఎ లను ప్రకటించాలని, హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు చేపట్టాలని కోరుతూ ఉద్యోగుల జెఎసి నాయకత్వంలో దశలవారీ పోరాటంలో భాగంగా మే5న జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్షలు,నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని, ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. టెట్ అర్హత మార్కులు తగ్గించాలని కోరితే పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, 2003 డిఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ అమలు చేయాలని, కెజిబివి, సమగ్ర శిక్షా ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, మోడల్ స్కూల్స్, గురుకులాల ఉద్యోగులకు 010, హెల్త్ కార్డులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జె ఎ సి నాయకులు లింగానాయక్, ఎం రామారావు , జే వెంకటేశ్వర్లు , బి నాగు ,జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హరిపురం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



ముత్తారం:నేటి శుభోదయ-29:ముత్తారం మండలం హరిపురం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,వ్యవసాయ కళాశాల జగిత్యాల వారి ఆధ్వర్యంలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు,వ్యవసాయ,ఉద్యాన శాఖ అధికారులు మాట్లాడుతూ రైతులు ఎరువుల వినియోగం తగ్గించుకొని,సాగు ఖర్చు తగ్గించుకోవాలని,భూమిని సారవంతంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.రైతులు పంట మార్పిడి,ఆరుతడి పంటలు,అంతర పంటలు సాగు చేయాలని అన్నారు.విత్తనాలు,ఎరువులు,రసాయనాలు తీసుకున్నప్పుడు రసీదులు తప్పకుండా తీసుకొని భద్రపరుచుకోవాలని తెలిపారు.కూరగాయలు పండించే రైతులకు సబ్సిడీ రూపంలో విత్తనాలు,డ్రిప్పు,స్ప్రింక్లర్లు పంట నమోదు చేసుకున్న రైతులకు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగులో దీర్ఘకాలికంగా ఆదాయం వస్తుందని ఆయిల్ ఫాం సాగు చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు,మండల వ్యవసాయ అధికారులు,ఉద్యాన శాఖ అధికారులు ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్


**రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు**
**ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి -- అధికారులకు ఆదేశాలు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29,( నేటి శుభోదయ), అన్నపరెడ్డి మండలం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత బుధవారం ఆకస్మికంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. కేంద్రంలో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా స్వీకరిస్తున్నారా అనే విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, సంబంధిత అధికారులను వివిధ అంశాలపై ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ధాన్యంలో తేమ శాతాన్ని నిర్ధారించడాని కి ఉపయోగిస్తున్న మాయిశ్చరైజింగ్ యంత్రం పనితీరును కలెక్టర్ పరిశీలించారు. తేమ శాతం నిర్ధారణలో ఎలాంటి లోపాలు లేకుండా, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా పరీక్షించి వెంటనే కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని సూచించారు.రైస్ మిల్లులకు ధాన్యం ట్యాగింగ్ విధానం, కొనుగోలు రిజిస్టర్ల నిర్వహణ, టోకెన్ పంపిణీ వ్యవస్థపై సమగ్ర సమాచారం సేకరించారు. టోకెన్లను సమయానికి జారీ చేసి రైతులు అనవసరంగా వేచి ఉండకుండా చూడాలని, ప్రతి రైతుకు పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. కొనుగోలు కేంద్రంలో సరైన రికార్డుల నిర్వహణ ఎంతో కీలకమని, ప్రతి నమోదు ఖచ్చితంగా ఉండాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం రైతులకు మద్దతుగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి రైతు లాభపడేలా చూడటం అధికారుల బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం పెంట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లును తనిఖీలు తాసిల్దార్ స్వర్ణ, ఎంపిడిఓ మహాలక్ష్మి, ఎంపీఓ షబానా, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత, వేగం పై జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి

**ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు**
**-- గడువులోపు పూర్తి చేయాలని ఆదేశాలు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29,( నేటి శుభోదయ)అనుపరెడ్డిపల్లి మండలం పెంట్ల గ్రామంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో మొత్తం 46 ఇళ్లకు అనుమతులు మంజూరు కాగా, అందులో 13 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పెంట్ల గ్రామంలో తాటి లక్ష్మి లబ్ధిదారుల ఇళ్లను ప్రత్యక్షంగా సందర్శించి నిర్మాణ నాణ్యత, పనుల పురోగతిని సవివరంగా పరిశీలించారు. లబ్ధిదారుతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు జరిగిన వ్యయం, ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు...



RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 29, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 30 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-







# యూపీ అభివృద్ధికి కొత్త జీవనాడి..

## రూ. 36,230 కోట్లతో గంగా ఎక్స్‌ప్రెస్‌వే.. జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

- ★ఉత్తరప్రదేశ్‌లో గంగా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ★రూ. 36,230 కోట్ల వ్యయంతో 594 కిలోమీటర్ల పొడవున 6 లేన్ల రహదారి నిర్మాణం
- ★మీరట్-ప్రయాగ్‌రాజ్ మధ్య ప్రయాణ సమయం 12 గంటల నుంచి 6 గంటలకు తగ్గింపు
- ★యూపీ అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కొత్త జీవనాడిగా మారుతుంది



ఢిల్లీ: ఉత్తరప్రదేశ్ అభివృద్ధికి కొత్త జీవనాడిలా మారే గంగా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభిం చారు. హర్దోయ్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో, సుమారు రూ. 36,230 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ఆయన జాతికి అంకితం చేశారు. గంగా మాత పరిసర ప్రాంతాల గుండా వెళ్లే ఈ ప్రాజెక్టు ఉత్తరప్రదేశ్ మిగతా.. 2లో




## తెలంగాణలో టెన్త్ ఫలితాలు విడుదల... బాలికలదే పైచేయి

- తెలంగాణ పదో తరగతి ఫలితాలు విడుదల, 95.15 శాతం ఉత్తీర్ణత
- ఫలితాల్లో బాలికలదే పైచేయి, 96.26 శాతం మంది పాస్
- తొలిసారిగా వాట్సాప్ ద్వారా ఫలితాలు పొందే సౌకర్యం
- ఈ ఏడాది నుంచి గ్రేడ్లకు బదులుగా సబ్జెక్టుల వారీగా మార్కులు
- సుమారు 5.28 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు

హైదరాబాద్: తెలంగాణలో

## లాభాల కోసమే ఓపెన్‌ఏఐ.. సంస్థను దోచుకుంటున్నారు: ఎలాన్ మస్క్



### సంచలన ఆరోపణలు

ఓపెన్‌ఏఐపై టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ కోర్టులో వాగ్మూలం




## బీఆర్ఎస్ ఎన్నారై కమిటీలన్నీ రద్దు

పార్టీని క్షేత్రస్థాయి నుంచి ప్రక్షాళన చేసే దిశగా కేసీఆర్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నారై కమిటీలన్నీ రద్దు

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి ప్రక్షాళన చేయాలన్న అధినేత కేసీఆర్ వ్యూహంలో భాగంగా ఇప్పుడు ఎన్నారై విభాగంలో కూడా పెను మార్పులు చోటుచేసుకున్నాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని బీఆర్ఎస్ ఎన్నారై కమిటీలను రద్దు చేస్తున్నట్లు పార్టీ గ్లోబల్ కో-ఆర్డినేటర్ మహేశ్ బిగాల ప్రకటించారు. పార్టీని మరింత పకడ్బందీగా, పద్ధతిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే ఈ రద్దు నిర్ణయం తీసుకున్నారు. పాత కమిటీల స్థానంలో కొత్త రక్తంతో, మరింత ఉత్సాహంగా పనిచేసేలా విభాగాలను పునర్నిర్మిస్తున్నారు. త్వరలోనే విదేశాల్లో ఉన్న పార్టీ మద్దతుదారుల కోసం 'సమగ్ర సభ్యత్వ నమోదు' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాతే, కొత్త నిబంధనల ప్రకారం కొత్త కమిటీలను నియమిస్తారు. ఈ పరివర్తన సమయంలో ఎన్నారై సభ్యులు, మద్దతుదారులు సంయమనంతో ఉండి పార్టీ నాయకత్వానికి సహకరించాలని మహేశ్ బిగాల కోరారు.

## యుద్ధంలో శత్రువులకు తలొంచవద్దని ఇరాన్ పోస్టు

ఇరాన్ ఎంబసీ పోస్టు.. రాయబారికి యూకే సమన్లు



- దేశాన్ని శత్రువులకు అప్పగించే బదులు ప్రాణాలు అర్పిద్దామని పిలుపు
- ఇరాన్ ఎంబసీ చేసిన పోస్టు ఆందోళనకరమైనదనే అభిప్రాయాలు
- రాయబారికి సమన్లు జారీ చేసిన యూకే ప్రభుత్వం

## మోదీ హైదరాబాద్ సభకు 'జనాగ్రహ సభ'గా నామకరణం

### మే 10న తెలంగాణలో పర్యటించనున్న మోదీ

- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగసభ
- 3 లక్షల మందిని సభకు తరలించే లక్ష్యంలో బీజేపీ శ్రేణులు




హైదరాబాద్ : మే 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటంచనున్నారు. కేంద్రంలో మూడోసారి బాధ్యతలు చేపట్టిన మిగతా.. 2లో



## రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ

- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ చెప్పిందొకటి, అధికారంలోకి వచ్చాక చేస్తోంది ఒకటని విమర్శ
- వరిధాన్యం కుప్పలు తెప్పలుగా వస్తున్నా కొనుగోళ్లు ప్రారంభించలేదని విమర్శ
- సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్


హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే



## తెలంగాణలో ఆస్తుల రిజిస్ట్రేషన్ భారం..

- మే మొదటి వారం నుంచి కొత్త విలువలు అమలు!
- తెలంగాణలో పెరగనున్న ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువలు
- మే మొదటి వారం నుంచి కొత్త రేట్లు అమల్లోకి వచ్చే అవకాశం
- ప్రభుత్వ ఆదాయం పెంచుకునేందుకే ఈ నిర్ణయమన్న కేబినెట్ ఉపసంఘం

## బీజేపీ రిగ్గింగ్‌కు పాల్పడుతోంది, ఈసీ అధికారులు ఉగ్రవాదుల్లా ప్రవర్తిస్తున్నారు: మమతా బెనర్జీ



- భవానీపూర్ నియోజకవర్గాలో తారసపడిన మమతా బెనర్జీ, సువేందు అధికారి
- కేంద్ర బలగాలు కార్యకర్తల ఇళ్లలోకి జొరబడి ఓటర్లను భయపెడుతున్నాయన్న మమతా బెనర్జీ
- బీజేపీ, ఈసీ ప్రజాస్వామ్య పండుగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని విమర్శ



## రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు దానవీరశూరకర్ణ, ఎన్నికల తర్వాత కుంభకర్ణ

- రేవంత్ రెడ్డి తాను మారిన మనిషినని చెబుతున్నారన్న కేటీఆర్
- ఎన్నికల తర్వాత కుంభకర్ణుడయ్యాడు కాబట్టి ఆయన చెప్పింది నిజమేనని చురక
- ఈ దుర్మార్గపు పాలనను మరొక్క సంవత్సరం తట్టుకోవాలన్న కేటీఆర్

హైదరాబాద్: తాను మారిన మనిషినని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారని, అయితే ఆయన చెప్పినదాంట్లో నిజం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు ముందు ఆయన దానవీరశూరకర్ణ అయితే, ఎన్నికల తర్వాత కుంభకర్ణుడు అయ్యాడని ఎద్దేవా చేశారు. మిగతా.. 2లో

## ఆందోళన వద్దు, నిల్వలు సరిపడా ఉన్నాయి
# ప్రజలకు ప్రభుత్వం భరోసా

### అసాధారణ డిమాండ్ కారణంగా బంకుల్లో ఖాళీ అవుతున్న స్టాక్

- తెలంగాణలో పెట్రోల్, డీజిల్ కొరతపై ప్రభుత్వం క్లారిటీ.. అసలు కారణం ఇదేనన్న మంత్రి ఉత్తమ్
- ధరల పెరుగుదల వదంతులతోనే రాష్ట్రంలో ఇంధన కొరత ఏర్పడిందన్న మంత్రి
- సరఫరాను 126 శాతానికి పెంచి పరిస్థితిని చక్కదిద్దుతున్నామన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రైతులకు, లారీ యజమానులకు ఇబ్బందుల్లేకుండా ప్రత్యేక చర్యలు



హైదరాబాద్: తెలంగాణలో గత మూడు రోజులుగా పలు ప్రాంతాల్లో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. ఇంధన ధరలు భారీగా పెరగబోతున్నాయంటూ వ్యాపించిన వదంతుల వల్లే ఈ కృత్రిమ కొరత ఏర్పడిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ప్రజలు ఆందోళనతో అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేస్తుండటంతో బంకుల వద్ద భారీ రద్దీ ఏర్పడి, డిమాండ్ అకస్మాత్తుగా పెరిగిందని వివరించారు. మిగతా.. 2లో



## ప్రభుత్వం చేతికి హైదరాబాద్ మెట్రో.. నేడో రేపో ఒప్పందం

- ప్రభుత్వపరం కానున్న హైదరాబాద్ మెట్రో ఫేజ్-1
- వాటా కొనుగోలు ఒప్పందంపై త్వరలో సంతకాలు
- సీఎం రేవంత్, ఎల్ అండ్ టీ ఛైర్మన్ సమక్షంలో ఒప్పందం
- రూ.13,615 కోట్ల అప్పును టేకోవర్ చేయనున్న ప్రభుత్వం
- మెట్రో ఫేజ్-1లో పీపీపీ విధానానికి ముగింపు

## టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేశ్ ప్రమాణస్వీకారం

- నారా లోకేశ్ చేత ప్రమాణస్వీకారం చేయించిన చంద్రబాబు
- ప్రమాణస్వీకారం చేసిన పొలిట్ బ్యూరో, ఇతర కమిటీల నేతలు
- మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమం



అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా యువనేత, మంత్రి నారా లోకేశ్ ప్రమాణస్వీకారం చేశారు. మిగతా.. 2లో

## యుద్ధంలో శత్రువులకు తలొంచవద్దని ఇరాన్ పోస్టు

ఢిల్లీ: యూకేలోని ఇరాన్ రాయబార కార్యాలయం, ఆ దేశంలో నివసిస్తున్న ఇరానీయులను ఉద్దేశించి చేసిన పోస్టు చర్చనీయాంశంగా మారింది. ఇరానీయులు దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలని 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. అమెరికా, ఇజ్రాయెల్‌తో జరుగుతున్న యుద్ధంలో శత్రువులకు తలొంచవద్దని, దేశాన్ని వారికి అప్పగించే బదులు మనమంతా ప్రాణాలను అర్పిద్దామని యూకేలో నివసిస్తున్న తమ పౌరులకు పిలుపునిచ్చింది. దేశంకోసం అత్యంతబలిదానానికి సిద్ధంగా ఉండాలని, అలాంటివారు తమను సంప్రదించాలని కోరింది. అయితే ఇరాన్ ఎంబసీ చేసిన పోస్టుపై విమర్శలు వస్తున్నాయి. ఇరాన్ ఎంబసీ చేసిన పోస్టు అనుచితమైనదని, ఆందోళనకరమైనదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇరాన్ దౌత్య కార్యాలయం చేసిన పోస్టు, ప్రజలను రెచ్చగొట్టేలా ఉందని యూకే అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పోస్టు చేసినందుకు ఆ దేశ రాయబారి సయ్యద్ అలీ మౌసావికి సమన్లు జారీ చేశారు. అయితే ఇరాన్ రాయబార కార్యాలయం తమ పోస్టును సమర్థించుకోవడం గమనార్హం. ఇది దేశభక్తికి, దేశంపై విధేయతకు సంబంధించినదని పేర్కొన్నారు. హింసను ప్రోత్సహిస్తున్నట్లు కాదని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇరానీయులు ఎల్లప్పుడూ తమ మాతృభూమి పరిరక్షణకు ముందుంటారని తెలిపింది. యుద్ధంలో ప్రాణత్యాగానికి తనతో సహా ఇరాన్ పౌరులు సిద్ధంగా ఉండాలని ఆ దేశ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఇటీవల పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

## బీజేపీ రిగ్గింగ్‌కు పాల్పడుతోంది, ఈసీ అధికారులు ఉగ్రవాదుల్లా ప్రవర్తిస్తున్నారు: మమతా బెనర్జీ

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న రెండో దశ పోలింగ్‌లో రిగ్గింగ్ జరుగుతోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. తాను బరిలో నిలిచిన భవానీపూర్ నియోజకవర్గానికి మమతా బెనర్జీ వెళ్లారు. అదే సమయంలో ఆమెపై పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి కూడా అక్కడకు వచ్చారు. మమతా బెనర్జీని చూసిన సువేందు "ఆమెను చూడండి. ఈరోజు ఆమెకు ఎవరూ ఓటు వేయడం లేదు" అని వ్యాఖ్యానించారు. దీనితో బీజేపీ, ఎన్నికల సంఘంపై మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బలగాలకు చెందిన సభ్యులు తమ పార్టీ కార్యకర్తల ఇళ్లలోకి జొరబడి, ఓటర్లను భయపెడుతున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ రిగ్గింగ్‌కు పాల్పడుతోందని మండిపడ్డారు. ఎన్నికల సంఘం ప్రతినిధులు ఉగ్రవాదుల్లా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను రాత్రి కొట్టారని, ఇదేం గూండాయిజమని ప్రశ్నించారు. ఓటింగ్ ఇలా జరగకూడదని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. ఎన్నికలు అంటే ప్రజాస్వామ్య పండుగ అని, కానీ వారు పండుగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. మరోవైపు, సువేందు అధికారి కూడా మమతా బెనర్జీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆమె గూండాలను వెంటేసుకుని తిరుగుతూ ఓటర్లను భయపెడుతున్నారని ఆరోపించారు.

## లాభాల కోసమే ఓపెన్‌ఏఐ.. సంస్థను దోచుకుంటున్నారు: ఎలాన్ మస్క్ సంచలన ఆరోపణలు

ఢిల్లీ: ప్రముఖ కృత్రిమ మేధస్సు సంస్థ ఓపెన్‌ఏఐ, దాని సీఈవో శామ్ ఆల్ట్‌మన్‌పై టెస్లా, ఎక్స్‌ఏఐ సీఈవో ఎలాన్ మస్క్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓపెన్‌ఏఐ తన వ్యవస్థాపక లాభాపేక్ష రహిత లక్ష్యాన్ని విడిచిపెట్టి, పూర్తిగా వాణిజ్య ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోందని ఆయన ఆరోపించారు. అమెరికాలోని ఓక్‌లాండ్ ఫెడరల్ కోర్టులో జరుగుతున్న ఈ కీలక విచారణలో మస్క్ తన వాంగ్మూలాన్ని వినిపించారు. మానవాళి ప్రయోజనాల కోసం సురక్షితమైన ఏఐని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఓపెన్‌ఏఐ ప్రారంభమైందని, కానీ ఇప్పుడు అది ఇతర టెక్ దిగ్గజాలతో పోటీ పడుతూ లాభార్జనే ధ్యేయంగా పనిచేస్తోందని మస్క్ తన వాదనలో పేర్కొన్నారు. సంస్థ ప్రారంభ దశలో తాను ఆర్థికంగా మద్దతు ఇచ్చింది, అది ఒక లాభాపేక్ష రహిత సంస్థగా, పారదర్శకంగా ఉంటుందనే నమ్మకంతోనేనని ఆయన స్పష్టం చేశారు. ఒక స్వచ్ఛంద సంస్థను 'దోచుకోవడం' సరైందేనని కోర్టు తీర్పు ఇస్తే, అది అమెరికాలోని దాతృత్వ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ భద్రతపై గూగుల్ పెద్దగా దృష్టి పెట్టడం లేదనే భావనతోనే తాను ఓపెన్‌ఏఐ ఏర్పాటులో పాలుపంచుకున్నట్లు వివరించారు. సంస్థ ప్రారంభంలో ప్రతిభావంతులను నియమించుకోవడంలో, ఇతర టెక్ భాగస్వాములతో సంబంధాలు నెలకొల్పడంలో తాను కీలక పాత్ర పోషించానని మస్క్ కోర్టుకు తెలిపారు.

మస్క్ ఆరోపణలను ఖండించిన ఓపెన్‌ఏఐ

మరోవైపు ఓపెన్‌ఏఐ ఈ ఆరోపణలను ఖండించింది. అధునాతన ఏఐ పరిశోధనలకు అయ్యే భారీ ఖర్చులను భరించడానికే పరిమిత-లాభాల నమూనాకు మారాల్సి వచ్చిందని వివరించింది. సంస్థపై తన నియంత్రణ ఇప్పటికీ లాభాపేక్ష రహిత విభాగం చేతిలోనే ఉందని స్పష్టం చేసింది. 2015లో ఓపెన్‌ఏఐ సహ వ్యవస్థాపకుడిగా ఉన్న మస్క్, 2018లో సంస్థ నుంచి బయటకు వచ్చారు. ఆ తర్వాత ఓపెన్‌ఏఐ వాణిజ్య విభాగాన్ని ఏర్పాటు చేసి మైక్రోసాఫ్ట్ వంటి సంస్థల నుంచి భారీగా పెట్టుబడులు ఆకర్షించింది. చాట్‌జీపీటీ విజయంతో ప్రపంచ ఏఐ రంగంలో అగ్రగామిగా నిలిచింది. ఓపెన్‌ఏఐతో విభేదించిన తర్వాత మస్క్ సొంతంగా 'ఎక్స్‌ఏఐ' పేరుతో మరో ఏఐ సంస్థను ప్రారంభించారు. ఈ కేసులో తనకు ఎలాంటి ఆర్థిక పరిహారం అవసరం లేదని, ఓపెన్‌ఏఐలో కేవలం వ్యవస్థాగత మార్పులనే కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాబోయే కొద్ది వారాల్లో కోర్టు వెలువరించబోయే తీర్పు, భవిష్యత్తులో ఏఐ సంస్థల పాలన, నిధుల సమీకరణ నమూనాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

## తెలంగాణలో టెన్త్ ఫలితాలు విడుదల... బాలికలదే పైచేయి

హైదరాబాద్: తెలంగాణలో పదో తరగతి పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 95.15 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు ప్రకటించారు. సీనియర్ నేత కే. కేశవరావు ఈ ఫలితాలను అధికారికంగా విడుదల చేశారు. ఎప్పటిలాగే ఈసారి కూడా ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 94.07 శాతం కాస్త వెనుకబడ్డారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు జరిగిన ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,28,239 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాల్లో ములుగు జిల్లా 99.30 శాతంతో రాష్ట్రంలోనే అత్యధిక ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, 89.23 శాతంతో హైదరాబాద్ జిల్లా అత్యల్ప ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది. సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత నమోదవడం విశేషం. ఇక మీడియంల వారీగా చూస్తే.. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 95.86 శాతంతో సత్తా చాటగా, తెలుగు మీడియంలో 89.14 శాతం, ఉర్దూ మీడియంలో 86.71 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది విద్యాశాఖ రెండు కీలక మార్పులు చేసింది. గతంలో మాదిరిగా గ్రేడ్లు కాకుండా, ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు. అంతేకాకుండా, విద్యార్థుల సౌలభ్యం కోసం తొలిసారిగా వాట్సాప్ ద్వారా ఫలితాలు తెలుసుకునే సదుపాయాన్ని కల్పించారు. తమ ఫలితాలను పొందాలనుకునే వారు 80969 58096 అనే వాట్సాప్ నెంబర్‌కు 'hi' అని మెసేజ్ పంపితే చాలు, వివరాలు వస్తాయి. వాట్సాప్‌తో పాటు అధికారిక వెబ్‌సైట్లలో కూడా విద్యార్థులు తమ మార్కుల మెమోలను చూసుకోవచ్చని అధికారులు తెలిపారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సులభంగా ఫలితాలను తెలుసుకునే వీలు కలిగింది. మరోవైపు, ఫలితాలపై రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు రేపటి నుంచి మే 15 వరకు అవకాశం కల్పించారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను జూన్ 5 నుంచి 12 వరకు నిర్వహించనుండగా, ఈ పరీక్షల ఫీజు చెల్లింపునకు మే 14వ తేదీని ఆఖరి గడువుగా నిర్ణయించారు.

## తెలంగాణలో ఆస్తుల రిజిస్ట్రేషన్ భారం..

హైదరాబాద్: తెలంగాణలో ఇల్లు లేదా భూమి కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది ముఖ్యమైన వార్త. రాష్ట్రంలో వ్యవసాయ భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య భవనాల రిజిస్ట్రేషన్ల కోసం నిర్ధారించిన ప్రభుత్వ మార్కెట్ విలువలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సవరించిన ఈ కొత్త విలువలు మే మొదటి వారం నుంచే అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో ఆస్తుల కొనుగోలుదారులపై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం గణనీయంగా పెరగనుంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని వనరుల సమీకరణపై ఏర్పాటైన కేబినెట్ ఉపసంఘం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. గత శుక్రవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆమోదించారు. మార్కెట్ విలువలను సవరించి, కొత్త రేట్లను అమలు చేయడానికి అవసరమైన మార్గదర్శకాలు, సాంకేతిక ఏర్పాట్లు చేయాలని రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖను కేబినెట్ ఉపసంఘం ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడం, ప్రభుత్వ మార్కెట్ విలువలకు, బహిరంగ మార్కెట్‌లో ఉన్న వాస్తవ ధరలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడం ఈ పెంపు వెనుక ప్రధాన ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు. ఈ చర్య ద్వారా రియల్ ఎస్టేట్ రంగంలో నల్లధనం లావాదేవీలు తగ్గి, పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సవరణ ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖకు అదనంగా సుమారు రూ.2,000 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా. డిసెంబర్ 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెట్ విలువల సవరణ చేపట్టడం ఇదే తొలిసారి. గతంలో 2021లో బీఆర్ఎస్ ప్రభుత్వం విలువలను సవరించింది. వాస్తవానికి, ఏడాది క్రితమే విలువలను పెంచాలని భావించినా, రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న మందగమనం కారణంగా ఆ ప్రతిపాదనను వాయిదా వేశారు.

## ప్రభుత్వం చేతికి హైదరాబాద్ మెట్రో.. నేడో రేపో ఒప్పందం

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్టు పూర్తిగా ప్రభుత్వపరం కానుంది. ప్రైవేటు భాగస్వామ్యంతో (పీపీపీ) నడుస్తున్న ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఇందుకు సంబంధించి వాటా కొనుగోలు ఒప్పందం (ఎస్‌పీఏ)పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్.ఎన్.సుబ్రమణ్యం సమక్షంలో సంతకాలు జరగనున్నాయి. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన సమావేశమైన హెచ్‌ఎంఆర్ఎల్ బోర్డు.. ఈ స్వాధీన ప్రక్రియకు ఆమోదముద్ర వేసింది. ఒప్పందంపై సంతకాల కోసం ఎల్ అండ్ టీ ఛైర్మన్ హైదరాబాద్ పర్యటన కూడా ఖరారైంది. ఈ నెల 30వ తేదీ గడువు సమీపిస్తుండటంతో అధికారులు ఒప్పంద పత్రాలను సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ఒప్పందం ప్రకారం ఎల్ అండ్ టీ మెట్రోరైలు లిమిటెడ్‌కు ఉన్న రూ.13,615 కోట్ల అప్పును ప్రభుత్వం టేకోవర్ చేస్తుంది. ఈ మొత్తాన్ని ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి తక్కువ వడ్డీకి రుణంగా తీసుకుని రీషెడ్యూల్ చేయనుంది. దీంతో పాటు హెచ్ఎండీఏ నుంచి రూ.1,385 కోట్లను ఈక్విటీగా ఎల్ అండ్ టీకి చెల్లించనుంది. వాస్తవానికి మార్చి 31 నాటికే ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్నా, ఐఆర్ఎఫ్‌సీ నుంచి రుణం మంజూరు ఆలస్యం కావడంతో గడువును ఏప్రిల్ 30కి పొడిగించారు. బుధ లేదా గురువారం ఈ ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఒప్పందంతో మెట్రో మొదటి దశలో పీపీపీ విధానం ముగిసి, అది ప్రభుత్వ ఆస్తిగా మారనుంది.

## యూపీ అభివృద్ధికి కొత్త జీవనాడి..

మూడవ పేజి తరువాయి

గంగా మాత పరిసర ప్రాంతాల గుండా వెళ్లే ఈ ప్రాజెక్టు ఉత్తరప్రదేశ్ అభివృద్ధికి కొత్త ఊతమిస్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... "గంగామాత ఈ దేశానికి, యూపీకి ఎలా జీవనాడిగా ఉందో, అలాగే ఈ ఎక్స్‌ప్రెస్‌వే కూడా రాష్ట్ర అభివృద్ధికి కొత్త జీవనాడిగా మారుతుంది. ఈ రహదారికి గంగా మాత పేరు పెట్టడం సంతోషంగా ఉంది. ఇది మన అభివృద్ధి దార్శనికతతో పాటు మన గొప్ప వారసత్వాన్ని కూడా ప్రతిబింబిస్తుంది" అని అన్నారు. ఈ ఎక్స్‌ప్రెస్‌వేతో ప్రయాగ్‌రాజ్‌లోని సంగం, కాశీలోని బాబా విశ్వనాథుడి దర్శనం గంటల వ్యవధిలోనే సాధ్యమవుతుందని ఆయన వివరించారు.

ప్రాజెక్టు ముఖ్యాంశాలు

ఈ గంగా ఎక్స్‌ప్రెస్‌వే 594 కిలోమీటర్ల పొడవైన 6-లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ హైవే. భవిష్యత్తులో దీనిని 8 లేన్లకు విస్తరించవచ్చు. ఇది ఉత్తరప్రదేశ్‌లోని పశ్చిమ, మధ్య, తూర్పు ప్రాంతాలను కలుపుతూ మీరట్ నుంచి ప్రయాగ్‌రాజ్ వరకు 12 జిల్లాల గుండా వెళుతుంది. దీనివల్ల మీరట్ నుంచి ప్రయాగ్‌రాజ్ మధ్య ప్రస్తుతం 10 నుంచి 12 గంటలుగా ఉన్న ప్రయాణ సమయం కేవలం 6 గంటలకు తగ్గుతుంది. ఈ ప్రాజెక్టులో మరో కీలకమైన అంశం షాజహాన్‌పూర్ జిల్లాలో ఏర్పాటు చేసిన 3.5 కిలోమీటర్ల ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ (ఎయిర్‌స్ట్రిప్). ఇది దేశ రక్షణ సన్నద్ధతకు, వ్యూహాత్మక అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ రహదారి వెంట పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్లను అభివృద్ధి చేయనున్నారు. ఇది పరిశ్రమలను ఆకర్షించడం, రైతులకు మెరుగైన మార్కెట్ సౌకర్యం కల్పించడం, పర్యాటకాన్ని ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలను పెంచడం వంటి బహుళ ప్రయోజనాలను అందిస్తుందని అధికారిక ప్రకటనలో తెలిపారు. ఆగ్రా-లక్నో వంటి ఇతర ఎక్స్‌ప్రెస్‌వేలతో ఈ రహదారి అనుసంధానమై, రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుంది.

## టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేశ్ ప్రమాణస్వీకారం

మూడవ పేజి తరువాయి

మంత్రి నారా లోకేశ్ ప్రమాణస్వీకారం చేశారు. పార్టీ అధినేత చంద్రబాబు లోకేశ్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. లోకేశ్ తో పాటు పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలతో కూడా చంద్రబాబు ప్రమాణం చేయించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరిగింది. యువతకు, క్షేత్రస్థాయి కార్యకర్తలకు ప్రాధాన్యతనిస్తూనే, అనుభవజ్ఞులైన నేతలను పొలిట్ బ్యూరోలో కొనసాగించడం ద్వారా 'పాత-కొత్త' కలయికను సమర్థవంతంగా అమలు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మండల, క్లస్టర్ స్థాయి నేతలకు కూడా పొలిట్ బ్యూరోలో చోటు కల్పించడం ద్వారా, సాధారణ కార్యకర్త కూడా ఉన్నత స్థాయికి ఎదగగలడనే బలమైన సంకేతాన్ని పార్టీ పంపింది.

ఇకపై ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ లోకేశ్ పాత్ర ఇప్పుడు మరింత కీలకం కాబోతోంది. పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే బాధ్యతను ఆయనకు అప్పగించినట్లు కనిపిస్తోంది. పదవుల కేటాయింపులో సామాజిక సమీకరణాలను కూడా పరిగణనలోకి తీసుకుని ఈ భారీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.

## ఆందోళన వద్దు, నిల్వలు సరిపడా ఉన్నాయి ప్రజలకు ప్రభుత్వం భరోసా

మూడవ పేజి తరువాయి

ఈ పరిస్థితికి పలు కారణాలు దోహదం చేశాయని ప్రభుత్వం పేర్కొంది. పశ్చిమ బెంగాల్ ఎన్నికల తర్వాత ఇంధన ధరలు పెరుగుతాయనే ప్రచారం ప్రజల్లో ఆందోళన రేకెత్తించింది. దీనికి తోడు పారిశ్రామిక అవసరాలకు వాడే డీజిల్ ధర లీటరుకు రూ.150కి చేరడంతో ఆ వినియోగదారులు కూడా తక్కువ ధరకే లభించే సాధారణ బంకులపై ఆధారపడుతున్నారు. ఇదే సమయంలో ఏపీ, మహారాష్ట్ర వంటి సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలు కూడా తెలంగాణలోని బంకుల్లోనే ఇంధనం నింపుతుండటంతో డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. దీంతో వచ్చిన సరుకు వచ్చినట్లే అమ్ముడైపోయి, బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిచ్చాయి. ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంధన సరఫరాను సాధారణం కంటే 126 శాతం పెంచినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాను వేగవంతం చేయాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర చమురు కంపెనీలకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 3,100 ట్యాంకర్లను నిరంతర సరఫరా కోసం రంగంలోకి దించారు. ఈ నెల 27వ తేదీ నాటికి రోజువారీ డీజిల్ పంపిణీ 151 శాతం, పెట్రోల్ పంపిణీ 95 శాతానికి పెరిగింది. ప్రస్తుతం పంట కోతలు, ధాన్యం కొనుగోళ్ల సమయం కావడంతో రైతులకు, రవాణా రంగానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి మూడు గంటలకోసారి బంకుల్లోని నిల్వలను సమీక్షిస్తూ, కొరత ఉన్న ప్రాంతాలకు తక్షణమే ట్యాంకర్లను పంపిస్తున్నారు. ప్రజలు వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని, రాష్ట్రంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ప్రభుత్వం భరోసా ఇచ్చింది.

## రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ చెప్పిందొకటి, అధికారంలోకి వచ్చాక చేస్తోంది మరొకటని విమర్శించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్ పెద్ద బోగస్ అని ఆరోపించారు. పంటల కొనుగోళ్లకు సంబంధించి ఆయన ఈ లేఖను రాశారు. గతంలో తాలు పేరిట తరుగు తీస్తే తోలుతీస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు కేంద్రాల్లోకి వెళ్లి చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం కుప్పలు తెప్పలుగా వస్తున్నా, ఇంకా కొనుగోళ్లు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. మిల్లుల దగ్గర కూడా బస్తాకు కిలో, రెండు కిలోల తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఎండల్లో రైతులు మాడిపోతున్నా ప్రభుత్వానికి సోయిలేదని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పొద్దుతిరుగుడు రైతుల కష్టాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి పట్టదా? అని నిలదీశారు. 20 రోజులుగా కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారని అన్నారు. కేంద్రం కొనుగోలు చేసిన పొద్దుతిరుగుడు పంట పావు వంతు మాత్రమేనని అన్నారు. మిగిలిన 1.20 లక్షల క్వింటాళ్లను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. శనగ రైతుల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు శనిలా మారాయని అన్నారు. అనవసర కారణాలతో కేంద్రాల్లో కొనుగోళ్లు నిలిపివేశారని అన్నారు. శనగలకు మద్దతు ధర రూ.5,875 ఉంటే, ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో ప్రైవేటు వ్యాపారులకు మూడు నాలుగు వేల రూపాయలకే రైతులు అమ్ముకునే దుస్థితి వచ్చిందని అన్నారు. జొన్నల కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. కనీస మద్దతు ధర రూ.3,370 ఉంటే ప్రైవేటు వ్యక్తులకు రూ.2,500కు రైతులు అమ్మవలసిన పరిస్థితి వస్తోందని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు నిబంధనను సడలించాలని కోరారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని హరీశ్ రావు పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు దానవీరశూరకర్ణ, ఎన్నికల తర్వాత కుంభకర్ణ

కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీలకు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ఆయన పాలమూరు బిడ్డ, ఇప్పుడు కనీసం పాలమూరు ప్రాజెక్టును పట్టించుకోని బిడ్డ అని ఎద్దేవా చేశారు. నాగర్ కర్నూలు, పాలమూరులలోనే రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తుంటే సిగ్గనిపించడం లేదా అని మండిపడ్డారు. విద్యుత్ ఇవ్వడం లేదని, గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని, రైతు బంధు ఖాతాల్లో పడటం లేదని, వీటికి ఆయనకు సిగ్గనిపించడం లేదా అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకులు తిడుతుంటే తనకు పైశాచిక ఆనందం వస్తుందని రేవంత్ రెడ్డి చెబుతుంటే విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ గ్రామాలు, మండలాల్లో ఉండే సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. మరో సంవత్సరం తర్వాత రేవంత్ రెడ్డి చెబితే, కూర్చున్న కుక్క కూడా లేవదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ దుర్మార్గపు, అరాచకపు పాలనను మరొక్క సంవత్సరం తట్టుకుంటే, చివరి ఏడాది అంతా ఎన్నికల హడావుడి ఉంటుందని అన్నారు.

## మోదీ హైదరాబాద్ సభకు 'జనాగ్రహ సభ'గా నామకరణం

కేంద్రంలో మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని తొలిసారిగా తెలంగాణకు వస్తుండటంతో, దీనిని ఒక చారిత్రాత్మక విజయ సంకేతంగా మలిచేందుకు రాష్ట్ర బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు 'జనాగ్రహ సభ'గా రాష్ట్ర బీజేపీ నేతలు నామకరణం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, విపక్ష బీఆర్ఎస్ వైఫల్యాలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను (ఆగ్రహాన్ని) ఓట్లుగా మలుచుకోవాలన్నది బీజేపీ ఉద్దేశ్యం. ఈ సభను రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా నిర్వహించేందుకు బీజేపీ నేతలు సన్నద్ధమవుతున్నారు. సుమారు 3 లక్షల మందిని సభకు తరలించడం ద్వారా అటు కాంగ్రెస్‌కు, ఇటు బీఆర్ఎస్‌కు తమ బలాన్ని చాటాలని భావిస్తున్నారు. మరోవైపు, కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్, రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ, నేషనల్ హైవేల విస్తరణ వంటి భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం ద్వారా 'డబుల్ ఇంజిన్ సర్కార్' ఆవశ్యకతను ప్రధాని నొక్కి చెప్పనున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో పట్టు సాధించేందుకు మోదీ పర్యటనను ఒక గొప్ప అవకాశంగా వాడుకోవాలని కమలనాథులు భావిస్తున్నారు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అంశాన్ని ప్రస్తావించడం ద్వారా మహిళా ఓటర్లను ఆకర్షించే అవకాశం ఉంది.

## పవన్ కల్యాణ్‌తో నేను బాగానే ఉన్నా.. అతిగా ప్రవర్తిస్తే సహించేదిలేదు: టీడీపీ నేతలకు చంద్రబాబు వార్నింగ్

అమరావతి: టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు సొంత పార్టీ నేతలకు, కార్యకర్తలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అధికారం వచ్చిందన్న అహంతో ఎవరూ ఇగోలకు పోవద్దని, క్రమశిక్షణ తప్పితే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. టీడీపీ కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు.. పార్టీ నేతలు, కార్యకర్తల ప్రవర్తనపై కీలక సూచనలు చేస్తూనే, మరోవైపు వైసీపీపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు.

అతిగా ప్రవర్తిస్తే ప్రజలు హర్షించరు

"ఈ మధ్య జరిగిన కొన్ని సంఘటనలు నన్ను తీవ్ర మనస్తాపానికి గురి చేశాయి. మనం సుపరిపాలన అనే యజ్ఞం చేస్తుంటే, మన నేతలే సరిగా వ్యవహరించకుంటే బాధ కలుగుతుంది. ప్రజలతో సౌమ్యంగా ఉండాలి, వారికి అందుబాటులో ఉండాలి. నేతలు, కార్యకర్తలు చేసే తప్పులు పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తాయి" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలు, ఫొటోలు, కుర్చీల దగ్గర చిన్నపాటి గొడవలు కూడా రాకూడదని, అతిగా ప్రవర్తిస్తే ప్రజలు హర్షించరని హితవు పలికారు. గత పాలకుల గర్వాన్ని, అహంకారాన్ని చూసే ప్రజలు వారికి బుద్ధి చెప్పారని గుర్తుచేశారు. బూతులు, దాడులు, సెటిల్మెంట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

మిత్రపక్షాలతో సమన్వయం అత్యవసరం

కూటమి ధర్మాన్ని పాటిస్తూ జనసేన, బీజేపీ నేతలతో సమన్వయంతో ముందుకు సాగాలని చంద్రబాబు స్పష్టం చేశారు. "నేను, పవన్ కల్యాణ్ ఎంతో చక్కగా ఉంటున్నాం. మంచి సంబంధాలు కొనసాగిస్తున్నాం. ఇదే స్ఫూర్తి క్షేత్రస్థాయిలోనూ కనిపించాలి. బీజేపీని కూడా సమన్వయం చేసుకుని వెళ్లాలి. రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య గ్యాప్ లేదు, రాకూడదు" అని ఆయన పేర్కొన్నారు. తాను లేకుండా ఎంపీ రాకూడదని ఎమ్మెల్యేలు అనడం సరైన పద్ధతి కాదని, అందరూ మనస్పర్థలు లేకుండా పనిచేయాలని సూచించారు.

నేరస్థులతో పోరాడుతున్నాం

ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "నా రాజకీయ జీవితంలో ఎంతోమంది నేతలతో పోరాడాను. కానీ తొలిసారిగా నేరస్థులతో పోరాడుతున్నాం. సొంత బాబాయి వివేకాను హత్య చేసి ఆ నెపాన్ని మనపై నెట్టారు. తమ కార్యకర్తను కారుతో తొక్కించి ఆ పాపాన్ని కూడా మనకే అంటించారు. కబ్జా చేసిన ఆస్తుల కోసం కడపలో అనుచరుడినే చంపేశారు" అని తీవ్ర ఆరోపణలు చేశారు. వాస్తవాలు బయటపడితే ఎదురుదాడి చేయడం వారికి అలవాటని విమర్శించారు. మనది అభివృద్ధి అయితే వాళ్లది అవినీతి అని, మనది వికాసం అయితే వాళ్లది విధ్వంసమని అన్నారు.

భవిష్యత్ ఎన్నికలే లక్ష్యం

రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజలు కూటమికి ఓటేశారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని చంద్రబాబు అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్షంగా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. "మరో మూడేళ్లలో మళ్లీ ఎన్నికలు వస్తాయి. 2024లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు సాధించాలి. అప్పుడే మనం బాగా పనిచేసినట్టు. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా ఉండొద్దు, మళ్లీ మళ్లీ గెలవాలి. పనిచేసిన వారికే పదవులు వస్తాయి" అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేసి పార్టీ ప్రతిష్టను పెంచాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

## రాజకీయ ప్రసంగాల కన్నా ఉపాధి హామీపై మాట్లాడితే బాగుండేది

అమరావతి: ఏపీ ప్రభుత్వం రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నాలపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తనదైన శైలిలో స్పందించారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును స్వాగతిస్తూనే, ఉద్యోగాల కల్పన విషయంలో ప్రభుత్వానికి కీలక సూచనలు చేశారు. ప్రోత్సాహకాలు, భూముల కేటాయింపులకు బదులుగా రాష్ట్ర యువతకు శాశ్వత ఉపాధి లభించేలా స్పష్టమైన హామీ ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రసంగంపై విజయసాయిరెడ్డి స్పందించారు. ఇలాంటి వేదికలపై రాజకీయ ప్రసంగాలు చేయడం కన్నా, గూగుల్ ద్వారా రాష్ట్ర యువతకు ఎంతకాలంలో, ఏయే విభాగాల్లో, ఎన్ని ఉద్యోగాలు వస్తాయో స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను ప్రకటించి ఉంటే బాగుండేదని ఆయన ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఐటీ రంగంలో భారీ స్థాయిలో ఉద్యోగాల కోతలు (లే ఆఫ్స్) ఉన్నాయని గుర్తుచేస్తూ, ఇలాంటి తరుణంలో ఉపాధిపై ప్రభుత్వ భరోసా ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఐటీ కంపెనీలకు ప్రభుత్వం ఎకరా 99 పైసలకే భూములు కేటాయించడంపై తనకు ఎలాంటి అభ్యంతరం లేదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. అయితే, ప్రభుత్వం కల్పించే రాయితీలు, ప్రోత్సాహకాలు రాష్ట్ర ప్రజలకు నిరంతరం, భారీ స్థాయిలో ఉపాధిని కల్పించేలా ఉండాలని షరతు పెట్టారు. అప్పుడే అది ప్రజా ప్రయోజనాల కోసం జరిగిన ఒప్పందంగా పరిగణించవచ్చని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించేందుకు పలు కంపెనీలకు భారీ ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్, విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌కు ఇప్పటికే శంకుస్థాపనలు జరిగాయి. ఈ క్రమంలోనే పలు ఐటీ కంపెనీలకు విశాఖలో ఎకరా భూమిని కేవలం 99 పైసలకే కేటాయించారు. ఇటీవల వైసీపీకి, తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి రాజకీయాలకు విరామం ప్రకటించారు. అయితే, త్వరలోనే మళ్లీ రాజకీయాల్లోకి రీ-ఎంట్రీ ఇస్తానని ప్రకటించిన ఆయన, ప్రస్తుతం ఎక్స్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు, విధానాలపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ చురుగ్గా ఉంటున్నారు.

## నేడు ఏపీ టెన్త్ ఫలితాలు.. మంత్రి నారా లోకేశ్ ప్రకటన

అమరావతి: ఏపీలో పదో తరగతి పరీక్ష ఫలితాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు ముఖ్యమైన అప్‌డేట్. పదో తరగతి పరీక్ష ఫలితాలు నేడు (ఏప్రిల్ 30) ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఫలితాలను సులువుగా తెలుసుకునేందుకు ప్రభుత్వం పలు మార్గాలను అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులు తమ ఫలితాలను results.bse.ap.gov.in అనే అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. వీటితో పాటు మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009కు 'హాయ్' అని సందేశం పంపడం ద్వారా కూడా ఫలితాలను పొందవచ్చని మంత్రి లోకేశ్ తెలిపారు. అలాగే, లీప్ యాప్ ద్వారా కూడా రిజల్ట్స్ తెలుసుకోవచ్చని ఆయన సూచించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ స్కూల్ లాగిన్ ద్వారా నేరుగా మార్కుల మెమోలను డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కల్పించారు. ఈ ఏడాది మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగిన పదో తరగతి పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6.30 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాల విడుదల నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఉత్కంఠ నెలకొంది.

## ఇంధనాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి: ఇంధనాన్ని పక్కదారి పట్టిస్తూ, కృత్రిమ కొరత సృష్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత, అక్రమాలపై మంత్రి నాదెండ్ల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అక్రమాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇంధన బంకుల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. కొన్ని బంకుల్లో స్టాక్ ఉన్నప్పటికీ 'నో స్టాక్' బోర్డులు పెట్టి వినియోగదారులను ఇబ్బంది పెడుతున్నారని, అలాంటి యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంధన లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం అమలు చేస్తున్న 'రేషన్ పద్ధతి'ని కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా ఆక్వా, వరి రైతులకు వ్యవసాయ పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంధన సరఫరాలో ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికగా ఇంధన కొరతపై తప్పుడు వార్తలు వ్యాప్తి చేస్తూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించే వారిని గుర్తించి, వెంటనే కేసులు నమోదు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. ఇంధనం పోయడానికి నిరాకరిస్తున్న బంకులపై 1967 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో బంకుల మూసివేత గణనీయంగా తగ్గిందని, చమురు కంపెనీల నుంచి ఇంధన సరఫరా కూడా మెరుగుపడిందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.

## చంద్రబాబు ఫోన్‌కు కేంద్రమంత్రి ఫిదా.. ఫోన్ ఫీచర్లు అడిగి తెలుసుకున్న అశ్వినీ వైష్ణవ్.. విశాఖ సభలో ఆసక్తికర ఘటన!

అమరావతి: విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గంలోని తర్లువాడలో జరిగిన గూగుల్ క్లౌడ్ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమం ఓ ఆసక్తికర సన్నివేశానికి వేదికైంది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, కేంద్ర రైల్వే, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. అయితే, సభా వేదికపై చంద్రబాబు చేతిలో ఉన్న మొబైల్ ఫోన్‌పై కేంద్రమంత్రి దృష్టి పడింది. వెంటనే ఆయన ఆ ఫోన్‌ను తీసుకుని ఆసక్తిగా పరిశీలించడం అందరినీ ఆకర్షించింది. చంద్రబాబు వాడుతున్న కొత్త ఫోల్డబుల్ ఆండ్రాయిడ్ ఫోన్‌ను చేతిలోకి తీసుకున్న అశ్వినీ వైష్ణవ్, దాని పనితీరు, ప్రత్యేకతల గురించి అడిగి తెలుసుకున్నారు. అది ఏ మోడల్, అందులో ఉన్న ఫీచర్లు ఏమిటని క్షుణ్ణంగా ఆరా తీశారు. చంద్రబాబు కూడా ఓపిగ్గా తన ఫోన్ గురించి కేంద్రమంత్రికి వివరించారు. ఉన్నతస్థాయి నేతల మధ్య జరిగిన ఈ సరదా సంభాషణకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇంతకీ ముఖ్యమంత్రి వాడుతున్న ఆ ఫోన్ ఏ కంపెనీకి చెందింది, దాని ధర ఎంత అనేదానిపై నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

చంద్రబాబుపై అశ్వినీ వైష్ణవ్ ప్రశంసలు

ఈ ఘటనతో పాటు ఇదే సభలో సీఎం చంద్రబాబుపై అశ్వినీ వైష్ణవ్ ప్రశంసల వర్షం కురిపించారు. చంద్రబాబును దేశం గర్వించదగ్గ విజనరీ లీడర్ అని అభివర్ణించారు. గతంలో ఆయన హైదరాబాద్‌లో సైబరాబాద్ నిర్మించి ఐటీ అభివృద్ధికి ఎలా బాటలు వేశారో గుర్తు చేశారు. ఇప్పుడు ఆయన నాయకత్వంలో విశాఖపట్నం కూడా ఓ 'ఐటీపట్నం'గా అభివృద్ధి చెందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుల దార్శనికతకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ముఖ్యంగా రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ఇప్పటికే భారీగా నిధులు కేటాయించామని తెలిపారు.

## అభివృద్ధిలో భాగంగా నిజాంపూర్ కోల్కూర్ గ్రామాలు పాల్గొన్న చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సదాశివపేట మండలం నిజాంపూర్ గ్రామంలో దానం చెరువు ,దక్కలచెరువులో మరమ్మత్తులకు మరియు బతుకమ్మ మెట్ల కొరకు ... కొల్కూరు గ్రామంలో నల్లచెరువు మరియు బతుకమ్మ మెట్ల కొరకు..టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారూ 18 లక్షల రూపాయల పండ్ కోల్కూర్ 20 లక్షలు రూపాయల ఫండ్ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి ,మండల అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్, నిజాంపూర్ గ్రామ సర్పంచ్ తులసి సత్యనారాయణ , మాచిరెడ్డిపల్లి సర్పంచ్ మోహన్ గౌడ్ , కంబాలపల్లి సర్పంచ్ ఇందూరి బాబు, మాణిక్ రెడ్డి, లక్ష్మారెడ్డి , ధనరాజ్ వార్డ్ నెంబర్లు నల్ల బాలయ్య , సాబీర్, జయరాజ్, మల్లేశం, సందీప్, రమేష్, చంద్రమౌళి ,అనంతకృష్ణ ,శేకర్ నరసమ్మ మొనగారి శ్రీనివాస్ మాజీ సర్పంచులు, శ్రీనివాస్ రెడ్డి జంగిలి శ్యామల గోపాల్ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

## (రాగి అంబలి)పంపిణీ చేసిన రామ్ (సుల్తాన్)విజయ దంపతులు

**-వెల్జాల్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణి**

**-మానవసేవ యే మాధవసేవ అంటూ రామ్ (సుల్తాన్)విజయ దంపతులు**

**చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణి**





నేటిశుభోదయ:తలకొండపల్లి :రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర వెల్జాల్ గ్రామ రామ్ (సుల్తాన్)విజయ దంపతుల పెళ్లి రోజుసందర్భంగా వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సుల్తాన్ మాట్లాడుతూ....వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి కార్యక్రమం ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయ్ యాదవ్,కృష్ణయ్య గౌడ్, ఆరిఫ్,రాజు, గోదా జంగాయ్య,లింగం,పవన్, పృథ్వి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాలిగామలో ఉపాధి కూలీలకు రాగిజావా పంపిణీ




గజ్వేల్, 29 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ సిద్దిపేట జిల్లా : గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఉపశమనం లభించింది. పెరుగుతున్న ఎండల దృష్ట్యా, ఒకటో వార్డు మెంబర్ చిట్యాల ఎల్లం ఆధ్వర్యంలో బుధవారం కూలీలకు రాగిజావా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఉపాధి పనుల వద్ద కూలీల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం తమ బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్, ఉప సర్పంచ్ కొమురయ్య, వార్డు మెంబర్ న్యాకం మనోహర్, ఫీల్డ్ అసిస్టెంట్ మాచపురం కృష్ణ, రాజలింగం, ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్న తండ్రి బాధ గురించి మాట్లాడే "పెంపుడు బ్యాచ్"కు సూటి ప్రశ్నలు:



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్రసేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి..నిలదీత "కన్న తండ్రి మనసు బాధపడుతుంది" అంటూ రాజకీయాల కోసం మొసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్ నాయకులకు, వారి అనుయాయులకు తెలంగాణ రాష్ట్రసేన అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి కొన్ని పదునైన ప్రశ్నలు సంధించారు. పెంపుడు జంతువుల్లా యజమానుల మెప్పు కోసం మొరిగే వారు, ఈ క్రింది వాస్తవాలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సస్పెన్షన్ వేటు వేసినప్పుడు తండ్రి ప్రేమ ఏమైంది: సొంత బిడ్డ కవితమ్మను పార్టీ నుండి సస్పెండ్ చేసినప్పుడు, ఒక తండ్రిగా కేసీఆర్ కనీసం బాధ అనిపించలేదా ఆ నిర్ణయం తీసుకున్నప్పుడు తండ్రి మనసు ఎక్కడకు పోయింది దుబాయ్‌లో ఉండే కొందరు కేటుగాళ్లు కవితమ్మను అనరాని మాటలు అంటుంటే, సాక్షాత్తు తండ్రిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కి బాధ కలగలేదా ఎందుకు వారిపై చర్యలు తీసుకోలేదు కేవలం రాజకీయ కక్షతో కవితమ్మను 6 మాసాల పాటు తీహార్ జైల్లో పెట్టినప్పుడు, ఆ తండ్రి మనసు విలవిల లాడలేదెందుకు? కన్న కూతురు జైలు పాలవుతుంటే కనీసం స్పందించలేని నిస్సహాయతకు కారణమేంటి: "నా మీద కుట్రలు జరుగుతున్నాయి" అని కవితమ్మ స్వయంగా బిఆర్ఎస్ భవన్‌లోనే ఆవేదన వ్యక్తం చేసినప్పుడు, ఆ మాటలు విన్న కేసీఆర్ కి బాధ కలగలేదా "అన్నకు రాఖీ కట్టడానికి వస్తున్నా" అని చెల్లెలు చెబుతుంటే, ఆమెను చూడకుండా పారిపోయిన కేటీఆర్‌ను చూసి ఒక తండ్రిగా కేసీఆర్ ఎందుకు బాధపడలేదు ఇది ఏ రకమైన కుటుంబ అనుబంధం సొంత ఇంటి అల్లుడి ఫోన్‌నే ట్యాపింగ్ చేయించినప్పుడు, ఆ తండ్రికి లేదా ఆ మామకు అల్లుడిపై కనీస నైతిక బాధ అనిపించలేదా తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నప్పుడు, తన బిడ్డ గౌరవానికి భంగం కలుగుతుంటే కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారు ఇన్ని అవమానాలు, ఇన్ని కుట్రలు కళ్ళముందే జరుగుతున్నా, కనీసం స్పందించలేకపోతున్నానని కేసీఆర్ ఎప్పుడైనా బాధపడ్డారా"నిజమైన బాధ బిడ్డ జైలుకు వెళ్ళినప్పుడు ఉండాలి, సొంత పార్టీలోనే అవమానాలు ఎదురైనప్పుడు ఉండాలి. అంతేకానీ, రాజకీయ లబ్ధి కోసం ఇప్పుడు 'తండ్రి మనసు' అంటూ డ్రామాలు ఆడటం ఆపాలి. పైన అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం బిఆర్ఎస్ నాయకులకు ఉందా" అని కప్పాటి పాండురంగా రెడ్డి సవాల్ విసిరారు.కప్పాటి పాండురంగా రెడ్డి తెలంగాణ రాష్ట్రసేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు.

## పది ఫలితాల్లో శ్రీ ఆదర్శ విద్యార్థుల ప్రతిభ




చింతకాని, నేటి శుభోదయ ::: పది పరీక్షా ఫలితాల్లో నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన జక్కుల భాను ప్రసాద్ 550 మార్కులు, మంద విష్ణు 547 మార్కులు, సీహెచ్ జోష్ణ 539, అనగాని నక్షత్ర 527, కె. మదన్ కుమార్ 522, జొన్నలగడ్డ సుకేష్ 511 మార్కులు, బండి లక్ష్మీప్రసన్న 511 మార్కులు సాధించారు. పాఠశాలలో చదువుతున్న 29 మంది విద్యార్థులు నూరు శాతం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థుల విజయకేతనం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ 2025-26 సంవత్సరానికి గాను యస్.యస్.సి.ఫలితాలలో విద్యార్థులు అత్యద్భుత పతిభను కనబరిచి 586 అత్యధిక మార్కులతో పాటు అత్యుత్తమ ఫలితాలను సాధించి సత్తా చాటారు. స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ కాలనీ యందు యస్.యస్.సి. ఫలితాలలో విద్యార్థుల అత్యుత్తమైన ప్రతిభ కనబరిచారు. జి.సాయితేజ ఆశ్రిత్, 586/600, యస్‌కె.యాసీన, 578/600, యం.భావన రెడ్డి, 577/600, బి.సాయి షణ్ముఖ శ్రీనివాస్, 577/600, యం.సౌమ్యశ్రీ, 576/600, వై.సిరి ఆకాంక్ష, 574/600, డి.ప్రసన్న, 573/600, జి.రిషిత, 572/600లు సాధించారు. 550 పైగా మార్కులు సాధించిన వారిలో 20 మంది, 540 పైగా 27, 520 పైగా 38, 500 పైగా 51మంది విద్యార్థులతో పాటు 100 శాతం ఉత్తీర్ణత, మంచి మార్కులను సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం అభినందించి ఆశీర్వదించడం జరిగింది. అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించిన, ఉత్తిర్ణులైన విద్యార్థులందరిని అభినందించి వారు భవిష్యత్తులో అత్యున్నతమైన శిఖరాలను అధిరోహించి విజయ దుందుభి మోగించాలని ఆశీర్వదించి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో మంచి ప్రణాళికతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తుతో పాటు ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా బోధన చేపిస్తూ తిరుగులేని విద్యాసంస్థగా నిలిచిందని తెలియజేసారు. పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందించి స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ఉత్తమ ఫలితాలతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా నూతన ఆవిష్కరణలకు ముఖద్వారంగా ఉంటూ విద్యార్థులలో మంచి క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొందిస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## గజ్వేల్ లో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



గజ్వేల్, 29 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ సిద్దిపేట జిల్లా : గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద బుధవారం గజ్వేల్ ప్రభుత్వ పాఠశాలలో 1983 - 84 సంవత్సరంలో చదువుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అంబలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు తోట బిక్షపతి, దూబకుంట లక్ష్మణ్, గందే రమేష్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని 1983 - 84 లో పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులం అందరం కలిసి గత మూడు సంవత్సరాల క్రితం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, అందులో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి సంవత్సరం వేసవికాలంలో మజ్జిగ, అంబలి, పులిహోర ఇలా వివిధ కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ రోజు అంబలి పంపిణీ చేయడం జరిగిందని, అంబలి ఆరోగ్యానికి ఎంతో మంచిదని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎన్ సీ శ్రీనివాస్, గంగిశెట్టి సుధాకర్, ఓబుల్, జగ్గయ్యగారి శ్రీనివాస్, గుంటుకు యాదగిరి, గౌరీశెట్టి శ్రీనివాస్, ఉప్పల వెంకటయ్య, దేశపతి



శంకర్ శర్మ, దూలం వెంకటయ్య, భ్రమరాంబ, రత్నమాల, కృష్ణవేణి, శోభ, శ్రీకాంత్ రెడ్డి, దీనబంధు, వెంకట్ రెడ్డి, హరినాథ్, ధర్మారెడ్డిపల్లి శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, నాగరాజు, నేతి శ్రీనివాస్, వేణుగోపాల్, నర్సింలు, రేణిగుంట శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పెద్ది శ్రీనివాస్, చేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాందాస్ గౌడ్, భూషణం, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో 'సర్వజ్ఞ' విజయకేతనం




ఖమ్మం, నేటి శుభోదయ ::: బుధవారం విడుదలైన పదో తరగతి (ఎస్ ఎస్ సి ) ఫలితాల్లో సర్వజ్ఞ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగురవేసింది. ప్రతి ఏటా లాగే ఈ ఏడాది కూడా వంద శాతం ఉత్తీర్ణత సాధించి తమ విజయ పరంపరను కొనసాగించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ "విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయుల నిరంతర కృషి తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ అఖండ విజయం సాధ్యమైందని" ఆనందం వ్యక్తం చేశారు. మా పాఠశాల నుండి పరీక్షకు హాజరైన విద్యార్థు లందరూ వంద శాతం ఉత్తీర్ణులయ్యారు. టాప్ స్కోరర్లు: కె. హ్రిషికేశ్ - 590, సి.హెచ్. వేంకట రంగ దీక్షిత- 588, ఎల్. అర్షియా ఖాన్ -- 584, సి.హెచ్. సాయి హితేష్ కుమార్ -575, బి. యశస్విని -572, ఎన్. హర్షిత -551, పి. వేదవర్షిత్ -547, ఎస్. అభిషేక్ రెడ్డి - 545, పి. సనా రెడ్డి -544, డి. హన్సిత -542 మార్కులు సాదించారు. పరిమిత సంఖ్యలో విద్యార్థులతో కేవలం ఇంతటి ఉత్తమ పలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ స్థానాలలో నిలవడం గర్వకారణంగా వుందని చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ తెలిపారు. నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు 60 శాతం మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని డైరెక్టర్ నీలిమ తెలిపారు. ఇంతటి విజయాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను , ఉపాధ్యాయేతర సిబ్బందిని అభినందించారు.

## గురుకుల విద్యార్థుల ప్రభంజనం







ఏన్కూరు, నేటి శుభోదయ::పదో తరగతి పరీక్షల్లో ఏన్కూరు గురుకుల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 69 మంది విద్యార్థులకు గాను 69 మంది 100% ఉత్తీర్ణత సాధించారు. సిహెచ్ సాత్విక్ 583 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిచాడు. 575 వై.రోహిత్ , 573 ఐ. రేవంత్, 562 వేణు భార్గవ్ 560 జి రాహుల్ లు అత్యధిక మార్కులు సాధించారు. 550 పైన 11 మంది,500 పై 53 మంది, 450 పైన 13 మంది,400 పైన 2 ఇద్దరు, 350 పైన 01 విద్యార్థులు మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## హకీఖ దావత్ కు హాజరైన మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 29:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం షాహినగర్ ఏఎండి ఫంక్షన్ హాల్ లో జరిగిన మహేశ్వరం మండల మాజీ కోఆప్షన్ నెంబర్ సయ్యద్ ఆదిల్ అలీ పిల్లల హకిఖ దావత్ కు హాజరైన వక్ఫ్ బోర్డు రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ సమీర్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం గ్రామ పెద్దలు సయ్యద్ ఆసిఫ్ అలీ. మహమ్మద్ అబ్బాస్. మహమ్మద్ అబ్దుల్ ఇఫ్తాఖర్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

## ఎస్.ఎస్.సి. ఫలితాల్లో త్రివేణి జైత్రయాత్ర




ఖమ్మం, నేటి శుభోదయ ::: నేటి టి ఎస్ ఎస్ ఎస్ సి - 26 ఫలితాలలో త్రివేణి విద్యార్థులు టాప్ మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. ప్రగతిఫలాల తెలంగాణలో ప్రభంజన ఫలితాల త్రివేణి సంచలన రికార్డును సాధించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం విడుదలైన పదవతరగతి ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు విజయదుందిభి మ్రోగించారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పత్రికకు ఓ ప్రకటనను విడుదల చేశారు. త్రివేణి అన్ని బ్రాంచీలలో గల తమ విద్యార్థులు ఎస్ఎస్ సి లో 600 మార్కులకుగానూ 595 మార్కులు సాధించి టాప్ ప్లేస్లో నిలిచారని తెలిపారు. అలాగే వరుసగా 595, 592, 591, 591, 587, 586, 586, 586, 586, 585, 585, 585, 585, 584, 583, 583, 583, 583, 583, 583, 582, 582, 582, 582, 581, 581, 581, 581, 581, 581, 581, 580 వంటి టాప్ మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది త్రివేణి. 580 మార్కులకు పైగా 33 మంది విద్యార్థులు, 570 మార్కులకు పైగా 81 మంది, 550 మార్కులకు పైగా 268 మంది, 500 లకు పైగా మార్కులను 750 మంది త్రివేణీయులు సూపర్ సక్సెస్ సాధించారని తెలిపారు. గతంలో గ్రేడుల విధానంలోనైనా, నేడు మార్కులు గ్రేడుల విధానంలోనైనా త్రివేణికి తిరుగులేదని తెలిపారు. అలాగే అత్యధిక బ్రాంచీలలో 100 శాతం పాస్పర్సంటేజ్తో మరోసారి తెలంగాణ నెం.1గా త్రివేణి నిలిచిందని



తెలిపారు. ఇన్ని విజయాలకు కారణం మారే తరానికి, మారే విద్యావిధానాలకు అనుగుణంగానూ, నేటి పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యా ప్రణాళికలను రూపొందించి తదనుగుణంగా విద్యనందిస్తున్నామని తెలిపారు. తమ విద్యాసంస్థలో అనుభవం, అంకితభావం గల బోధనా సిబ్బంది ఉండటం వలన ఈ సంచలన విజయాలు సాధించడం సాధ్యమైందని పేర్కొన్నారు. ఎస్ ఎస్ సి లో టాప్రేడ్ల సాధనకే పరిమితం కాక, ఐఐటీ, నీట్, జేఎస్ ఓ, ఎన్ టిఎస్ఈ, ఒలింపియాడ్ లలో విజయం సాధించేలా పటిష్టమైన పునాదిని ఏర్పరుస్తుందని, వారి ఉజ్వల భవితకు నిరంతరం కృషిచేస్తుందని తెలిపారు. ఈ విజయాలు హైదరాబాద్, ఖమ్మం, కొత్తగూడెం లలో గల తమ బ్రాంచీల నుండి సాధించామని ఈ సందర్భంగా ఎస్ ఎస్ సి లో విజయం సాధించిన విద్యార్థులకు, ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు, బోధన, బోధనేతర సిబ్బందికి తమ శుభాభినందనలను తెలిపారు.

## పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే తమ ప్రభుత్వా లక్ష్యం

**– టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: సదాశివపేట మండలంలోని కోల్కూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఖబారక్పూర్ స్వరూప ప్రభు ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం టీజీఐఐసీ తూర్పు నిర్మల జగ్గారెడ్డి చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఎదవారి సొంతింటి కలను నిజం చేయడమే, తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ముబారక్పూర్ స్వరూప సొంత ఇల్లును కట్టుకుంటామని తాము కలలో కూడా హించలేకపోయామని , తమ ఆనంద భాష్పాల ద్వారా నిర్మల జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్, సర్పంచులు మాచిరెడ్డిపల్లి మోహన్ గౌడ్, కంబాలపల్లి సర్పంచ్ ఇందూరిబాబు, నిజాంపూర్ సర్పంచ్ సత్యనారాయణ, కోల్కూర్ నాయకులు మాణిక్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ధనరాజ్, వార్డు సభ్యులు సాబీర్, సందీప్, రమేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి లో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు

**ప్రతి విద్యార్థి ఇకపై ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి. మార్కులు తక్కువ వచ్చిన విద్యార్థులు మనోధైర్యాన్ని కోల్పోకుండా ఉన్నత విద్యను కొనసాగించాలి**





బోనకల్, ఏప్రిల్ ---29 :: పదవ తరగతి ఫలితాల సందర్భంగా విద్యార్థులకు ప్రోత్సాహం నింపేలా బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ సందేశం అందించారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "మార్కులు అనేవి విద్యార్థుల జీవితాన్ని నిర్ణయించే ఒక భాగం మాత్రమే. కొంతమంది విద్యార్థులకు తక్కువ మార్కులు వచ్చినా, మనోధైర్యాన్ని కోల్పోకుండా ముందుకు సాగాలి. ఉన్నత విద్యను కొనసాగిస్తూ తమ లక్ష్యాలను సాధించాలి" అని సూచించారు.విద్యార్థుల విజయంలో తల్లిదండ్రులు మరియు గురువుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, "విద్యార్థులు మంచి దారిలో ముందుకు సాగేందుకు కుటుంబ సభ్యులు, గురువులు అండగా నిలవాలి. వారి ప్రోత్సాహం, మార్గదర్శనం ఉంటే విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారు" అని అన్నారు.అదేవిధంగా, బోనకల్ గ్రామంలో విద్యాభివృద్ధి కోసం గ్రామపంచాయతీ పాలకవర్గం సాయి శక్తులతో కృషి చేస్తోందని వారు తెలిపారు. గ్రామంలోని విద్యా వసతులను మెరుగుపరచడం, విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు.చివరిగా, ప్రతి విద్యార్థి తన ప్రతిభను నమ్ముకుని కృషి చేస్తే భవిష్యత్తులో మంచి స్థాయిని అందుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

గురువారం - 30 - ఏప్రిల్ - 2026

## ఎస్ ఎస్ సి -2026 ఫలితాలలో వీ.డి.వోస్ కాలనీ లోని రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ విద్యార్థుల మార్కుల ప్రభంజనం




ఖమ్మం, నేటి శుభోదయ ::: బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ ఎస్ సి - 2026 ఫలితాలలో వీ.డి.వోస్ కాలనీ లోని రెజొనెన్స్ ఇన్ ఫో స్కూల్ విద్యార్థులు ఎస్.దినేష్-583, బి. సాయిబుద్ధకౌషిక్-576, సి.హెచ్ వంశీతేజ-575, బి. వర్షత్-570,షి. శృతి-568, బి. యామిని-568,, బి. చరణ్-567, కె. పూజ-566, జె. జగదీష్--565, ఎం.డి. ఎతీషం అలీఖాన్- 564, ఎం. సూరజ్ భార్గవ్-562, ఎ. విశాల్-562 ఫలితాలను సాధించి మార్కుల ప్రభంజనాన్ని సృష్టించారని రెజొనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, కె.శ్రీధర్రావు, నీలిమ తెలిపారు. అదే విధంగా ప్రతి ఇద్దరి లో ఒక విద్యార్థికి 500 మార్కులుతో 100 శాతం ఫలితాలు సాధించారు. ప్రతి సబ్జెక్ట్ లోను 100 కు 100 మార్కులు సాధించారని, ఇంత చక్కటి ప్రణాళికతో అనుసరించిన పద్దతుల వల్లనే ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ మూలంగా, అతి తక్కువ మంది విద్యార్థులతో ఇటువంటి మంచి ఫలితాలను సాధించామని పాఠశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, కె.శ్రీధర్రావు, నీలిమ తెలిపారు. ఇటువంటి అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని, పాఠశాల ప్రిన్సిపాల్ ను అభినందించారు.

## పదవ తరగతి 100% పాస్ అయిన గిరిజన సంక్షేమ శాఖ గురుకులం ఖమ్మం రీజియన్

**విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన ఐటిడిఏ పిఓ బి. రాహుల్..**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29,( నేటి శుభోదయ) గిరిజన సంక్షేమ శాఖ గురుకులం ఖమ్మం రీజియన్ లో నడపబడుతున్న పాఠశాలల విద్యార్థిని , విద్యార్థుల యొక్క పదవ తరగతి పరీక్ష ఫలితాలు నేడు విడుదల అయ్యాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం రీజియన్ లోని టి టి డబ్ల్యు యు ఆర్ జె సి భద్రాచలం, సుదిమళ్ళ, మణుగూరు, అన్నపురెడ్డిపల్లి ,కొత్తగూడెం ,వైరా కళాశాలలో 446 మంది బాలికలు పరీక్షలకు హాజరు కాగా 434 మంది పాసయ్యారని, 12 మంది ఫెయిలయ్యారని, 100.00% వచ్చిందని, టి టి డబ్ల్యు యు ఆర్ జె సి దమ్మపేట, కే ఎస్ డి సైట్ ,గుండాల, ఎస్ఓఈ ఖమ్మం, టి టి డబ్ల్యు యు ఆర్ జె సి సింగరేణి, తిరుమలయపాలెం కళాశాలలో బాలురు 413 మంది పరీక్షలు రాయగా 411 మంది పాసయ్యారని, 02 ఇద్దరు ఫెయిల్ అయ్యారని, 100.00 పర్సంటేజ్ వచ్చిందని, గ్రాండ్ టోటల్ బాలురు బాలికలు కలిపి 859 మంది పరీక్షలు రాయగా 845 మంది పాసయ్యారని, 14 మంది ఫెయిలయ్యారని ,98.37% పర్సంటేజ్ వచ్చిందని ఆయన తెలుపుతూ, యు ఆర్ జె సి బాలికలు వైరా, టి డబ్ల్యు ఆర్ ఎస్ బాలురు దమ్మపేట, యు ఆర్ జె సి బాలురు సింగరేణి, యు ఆర్ జె సి బాలురు తిరుమలేయపాలెం, ఎస్ ఓ ఈ బాలురు ఖమ్మం పాఠశాలలు 100% పర్సంటేజ్ వచ్చిందని, ఎస్ ఓ ఈ ఖమ్మం సిద్ధం రానా 583 మార్కులు, మని తేజ 579 మార్కులు, గణేష్ 574 మార్కులు, యు ఆర్ జె సి బాలికలు వైరా ధారావత్ త్ దేశ్విక శ్రీ 567 మార్కులు, దుగ్గిరాల అలేఖ్య 564 మార్కులు, టి డబ్ల్యు ఆర్ ఎస్ బాలికలు భద్రాచలం మేఘన 556 మార్కులు, టి డబ్ల్యు ఆర్ ఎస్ బాలికలు సుదిమల్ల కీర్తన 556 మార్కులతో పాసయ్యారని, ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలు అత్యుత్తమ మార్కులు సాధించిన ఇన్స్టిట్యూషన్ ప్రిన్సిపాల్ అధ్యాపకులకు విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నాగులాపల్లి గ్రామం, సదశివాపేట మండలం, సంగారెడ్డి జిల్లాలో లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం


**ఘనంగా నిర్వహించబడింది.**




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ఐతీ. కిరణ్ రెడ్డి డా. చిరంజీవి, మరియు వ్యవసాయం అధికారి రమేష్ వ్యవసాయ విస్తరణ అధికారి , సర్పంచ్ శివానంద్ అభ్యుదయ రైతు రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.శాస్త్రవేత్తలు రైతులను, పంటల్లో యూరియా వినియోగాన్ని తగ్గించాలనీ, ఇది పురుగులను ఆకర్షిస్తుందని వివరించారు. ఎరువులు, పురుగుమందులను పరిమిత పరిమాణంలో ఉపయోగించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించి, మట్టికి ఆరోగ్యం చేకూరుస్తుందని తెలియజేశారు.అధిక దిగుబడి కొరకు పంట మార్పిడి అనుసరించాలని, అన్నీ సీజన్లలో ఒకే పంట వేయడం మానుకోవాలని సూచించారు. పచ్చి ఎరువు పంటల సాగు ప్రోత్సహించాలనీ వివరించారు.రైతులు పచ్చి ఎరువు పంటల విత్తనాల లభ్యత, ట్రాన్స్ప్లాంటింగ్ యంత్రాలకు సంబంధించిన సబ్సిడీలపై ప్రశ్నలు అడిగారు. శాస్త్రవేత్తలు ప్రో. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన కొత్త రకాల విత్తనాలపై వివరాలు అందించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేస్తే బిల్లులు తీసుకుని భద్రపరుచుకోవాలని సూచించారు.నీటి వృథా తగ్గించేందుకు డ్రిప్ ఎర్రిగేషన్, స్ప్రింక్లర్ విధానాలను పాటించాలని, పర్యావరణ రక్షణకు వృక్షాలను పెంచాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం రైతులలో సరికొత్త పరిజ్ఞానం, సాంకేతికతలపై అవగాహన పెంచి మంచి ఫలితాలు అందించనుందని ఆశిస్తున్నాము.

## కేశంపేటలో పదో తరగతి ఫలితాల జైత్రయాత్ర - 95% ఉత్తీర్ణత

**గ్లోబల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల అద్భుత ఫలితాలు**





కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేట మండలంలో పదవ తరగతి ఫలితాలు ఈసారి అత్యంత మెరుగ్గా నమోదయ్యాయి. మండల విద్యాధికారి ఎం. చంద్రశేఖర్ వెల్లడించిన వివరాల ప్రకారం మొత్తం 95 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. తెలుగు మీడియంలో మొత్తం 119 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 110 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ విభాగంలో కొండారెడ్డిపల్లికి చెందిన వి. స్పందన 495 మార్కులతో ప్రతిభ చాటగా, కొత్తపేటకు చెందిన ఎండి సానియా 469 మార్కులతో మంచి ఫలితాలు సాధించింది.ఇంగ్లీష్ మీడియంలో 269 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 251 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ విభాగంలో జడ్పీహెచ్ఎస్ కేశంపేటకు చెందిన ఎండి అమీనా బేగం 581 మార్కులతో ప్రథమ స్థానం సాధించింది. అలాగే జడ్పీహెచ్ఎస్ కొత్తపేటకు చెందిన కె. అర్చన 549 మార్కులతో ద్వితీయ స్థానం దక్కించుకుంది.ప్రైవేట్ పాఠశాలల విషయానికి వస్తే గ్లోబల్ స్కూల్కు చెందిన దుర్గాపురం ప్రీతి 571 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, బాలాజీ తేజశ్రీ 562 మార్కులతో ద్వితీయ స్థానం పొందింది. ఈ ఫలితాలు మండలంలోని విద్యా ప్రమాణాలను మరింత పెంచాయి.గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు ఇంతటి విజయాలు సాధించడం గర్వకారణమని మండల విద్యాధికారి ఎం. చంద్రశేఖర్ అభిప్రాయపడ్డారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం కలిసి ఈ విజయానికి దోహదపడ్డాయని తెలిపారు.

## రైతుముంగిట 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెనగడపలో ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29,( నేటి శుభోదయ),కొత్తగూడెం నియోజకవర్గానికి ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరయ్యాయని, రైతుల కష్టాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నామని, అందుబాటులోకి వచ్చిన ఈ 22 కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. బుధవారం చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప గ్రామంలో నూతనంగా మంజూరైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ. రైతుల కష్టాలను, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కృషితో గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో కేంద్రాలను మంజూరు చేయించామని తెలిపారు. అధికారులు, ఐకేపి సిబ్బంది కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, ముఖ్యంగా తూకం విషయంలో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు, తేమపేరు తో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, సరిపడ గోనె సంచులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజ ఐకేపీ ద్వారా కొనుగోలు జరుగుతుందని, దళారుల మాయమాటలు నమ్మి తక్కువ ధరకు అమ్ముకోవద్దని కోరారు. కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం విక్రయించిన అనంతరం రైతుల ఖాతాల్లోకి సకాలం లో నిధులు జమ అయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. రైతు పక్షపాతిగా ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఎంపిడివో శుభాషిణి, తహసీల్దార్ నాగరాజు, సర్పంచ్ కారం సీతారాములు, ఉప సర్పంచ్ గోరె బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, నాయకులు నీడలా సుధాకర్, కుంచం కుమార్, కట్ట సత్యనారాయణ, మేఘనాధం, తాజుద్దీన్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లి బాబు యాదవ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: మండుటెండలు 46 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నప్పటికీ మంచి వివాహ ముహూర్తాలు ఉండటంతో రాజకీయ నాయకులకు వివాహాలకు హాజరు కావటం తప్పనిసరి అయింది. ఈ నేపథ్యంలో మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్ పలు వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. బుధవారం నాడు ఈ ఆర్ ఆర్ రిసార్ట్స్ ఖమ్మంలో జరిగిన కుర్రి శ్రీనివాసరావు - విజయ ల కుమారుడు ఉదయ్ తేజ్ కుమార్ యాదవ్ - ప్రవీణ( మదిర మండలం రొంపిమళ్ల గ్రామానికి చెందిన బాజినేని ఆంజనేయులు మల్లీశ్వరి ల కూతురు ) వివాహం,పండితాపురం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన శివరాత్రి వెంకన్న- వసంత ల కూతురు శ్రీ త్రివేణి- ప్రమోద్ కుమార్ ( హైదరాబాద్ కు చెందిన గట్ల చంద్రశేఖర్- విజయ ల కుమారుడు ) ల వివాహం, వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్, ముచ్చర్ల గ్రామంలోని ఫంక్షన్ హాల్లో జరిగిన పొన్నెకల్లు గ్రామానికి చెందిన బొరి గొర్ల రమేష్ - పార్వతి ల కుమారుడు నవీన్ నవ్యశ్రీ( ఏన్కూర్ మండలం తూతకలింగన్నపేట గ్రామానికి చెందిన పల్లెబోయిన ముత్తయ్య - నాగమణి ల కూతురు) వివాహం జరిగింది. ఈ శుభకార్యాలన్నింటిలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ అక్షింతలు వేసి కలకాలం నిండు నూరేళ్లు అన్యోన్య దాంపత్యంతో చల్లగా జీవించాలని, పిల్లాపాపలతో అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, దమ్మాలపాటి సత్యనారాయణ, సత్తి వెంకన్న డాక్టర్ నాగేశ్వరరావు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యం లో పేద విద్యార్థికి సైకిల్ వితరణ



వైరా, నేటి శుభోదయ ::: గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాలా పుల్లారావు ఆధ్వర్యం లో డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ లయన్ లగడపాటి ప్రభాకరరావు పుట్టినరోజు సందర్భంగా వైరా కు చెందిన వేము సుమ శ్రీ కి సైకిల్ అందించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఆదుకోవటం లో గ్రేట్ విజన్ క్లబ్ ముందు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమము లో విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, వరలక్ష్మి, చింతోజు నాగేశ్వరరావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, ఉయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, కే గోపి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రధాన లక్ష్యం

**కొంగరకలాన్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిగిన "గిరిదర్శక్" కార్యక్రమ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29,( నేటి శుభోదయ),కేంద్ర హోం మంత్రిత్వ శాఖ భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల ను ప్రత్యేక దృష్టి ఉన్న జిల్లాలుగా గుర్తించడం జరిగింది. గతంలో మావోయిస్టుల ప్రభావం అధికంగా ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఇప్పుడు నివసించే యువతకు ఉపాధి అవకాశాల ను కల్పించడమే లక్ష్యంగా మంగళవారం కొంగరకలాన్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభమైన పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గిరిదర్శక్ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. భద్రాచలం, పర్ణశాల, కిన్నెరసాని వంటి ఆధ్యాత్మిక, ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలు కలిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన యువకులను గుర్తించి వారికి తగిన శిక్షణను ఇప్పించి ఇట్టి పర్యాటక స్థలాలలో వారిని నియమించే కార్యక్రమమే ఈ గిరిదర్శక్. మొదటి విడుతలో భాగంగా పదిమంది యువకుల ను గుర్తించి వారికి 21 నుండి 28 రోజుల పాటు జిల్లాలోని ఆయా ప్రదేశాల గురించి అవగాహన, మాట్లాడే తీరు,ప్రకృతి మరియు వన్యప్రాణుల గురించి జ్ఞానం,ప్రథమ చికిత్స వంటి విషయాలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.అటవీ,దేవాదాయ పర్యాటక, గిరిజనాభివృద్ధి శాఖలతో సమన్వయంతో పోలీసు శాఖ ఈ అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.గిరిజన గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడే నైపుణ్యం,ఆత్మవిశ్వాసం,స్థానిక జ్ఞానం ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి తదుపరి సరైన శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలియజేశారు.శిక్షణ పొందిన అభ్యర్థులకు వేతనాన్ని కల్పిస్తూ జిల్లాలోని వివిధ పర్యాటక ప్రదేశాల్లో భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు అభివృద్ధికి దూరంగా ఉన్న ఏజెన్సీ ప్రాంత ప్రజలను అభివృద్ధి వైపు నడిపించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇతర శాఖల సమన్వయంతో పోలీస్ శాఖ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూనే ఉంది.వినూత్నంగా చేపడుతున్న ఈ "గిరిదర్శక్" కార్యక్రమం ద్వారా ఎంతోమంది గిరిజన యువతకు మేలు జరుగుతుందని భావిస్తున్నామని ఎస్పీ ఆకాంక్షించారు.

## పదవ తరగతిలో 490 మార్కులు సాధించిన మాస్టర్ జషుకు మిఠాయి తినిపించిన ఎస్ వెంకటేష్



రాజేంద్రనగర్,ఏప్రిల్29(నేటి శుభోదయ):బిఆర్ఎస్ పార్టీ మహిళా ఉద్యమ నాయకురాలు కర్నాటి పద్మ సోదరి కుమారుడు పదవ తరగతిలో 490 మార్కులు సాధించిన మాస్టర్ జషుకు మిఠాయి తినిపించి శాలువాతో సన్మానించి ఆశీర్వదించిన కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్.

## ఎస్ ఎస్ సి 2026 ఫలితాలలో మధువిద్యాలయం విజయకేతనం



వైరా, నేటి శుభోదయ ::: స్థానిక వైరా మధువిద్యాలయంలో ఈరోజు ప్రకటించిన ఎస్ ఎస్ సి ఫలితాలలో బొడ్డు షణ్ముఖ ప్రియా 559, రుద్రాక్ష ప్రణతి 544, వెలిశెట్టి ప్రణయ్ తేజ 543, నరేంద్ర సింగ్ 540, మోదుగు రేఖ శ్రీ 539 మార్కులను సాధించారు. మొత్తం 23 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా మధు విద్యాసంస్థల సెక్రటరీ మల్లెంపాటి వీరభద్ర రావు ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధు విద్యాసంస్థల కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్ ఉపాధ్యక్షులు, ప్రసాద్ రావు కోశాధికారి నర్మదా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ రాంబాబు, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ డివిఆర్ చారి హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ రాజేంద్ర ప్రసాద్, ప్రైమరీ ఇంచార్జ్ కే సౌజన్య, లీడ్ కోఆర్డినేటర్ ఎం ఆల్విన్ బాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఎస్.ఆర్.డిజి పాఠశాల విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన



నేరెడ్ మెట్ , ఏప్రిల్ 29:పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ఏఎస్రావు నగర్లోని ఎస్.ఆర్.డిజి పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హెచ్.వి. సరోజ మాట్లాడుతూ, విద్యకు మించిన ఆయుధం మరొకటి లేదని, విద్యతో పాటు అన్ని రంగాలపై అవగాహన కలిగిన విద్యార్థులే జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని పేర్కొన్నారు.ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో పాఠశాలకు చెందిన చల్ల సంస్కృతి రెడ్డి 589 మార్కులతో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు సాధించారు. అలాగే కీర్తన 587, కార్తిక 576, నంద కిశోర్ 569, కృతిక యాదవ్ 567, అవినాష్ 562, హన్షిత 548 మార్కులు సాధించి ప్రతిభ చాటారు.విద్యార్థుల విజయానికి పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన బోధనతో పాటు ప్రత్యేక శిక్షణ తరగతులు దోహదపడ్డాయని ప్రిన్సిపాల్ తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఆమె స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


## స్వర్ణ గంటి బాబయ్య కు ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 29:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం గ్రామపంచాయతీ మాజీ వార్డ్ నెంబర్ స్వర్ణ గంటద ి యాదయ్య తండ్రి స్వర్ణ గంటి బాబయ్య స్వర్గస్తులయ్యారు బాబయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ . కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారిగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కర్రెల రాములు ముదిరాజ్. శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్ . కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం 14వ వార్డు ఇన్చార్జ్ పుట్లగారి చందు. పార్టీ నాయకులు గగనం ఆంజనేయులు తదితరులు నివాళులు అర్పించడం జరిగింది.

## ఉపాధి హామీలో ఎన్.ఎం.ఎం.ఎస్. పద్ధతిని రద్దుచేయాలి

**: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(బి.కె.ఎం.యు) డిమాండ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో ప్రవేశపెట్టి ఎన్.ఎం.ఎం.ఎస్. వలన ఉపాధిహామీలో పనిచేస్తున్న కార్మికులకు నష్టం జరుగుతుందని, దీనిని తక్షణమే రద్దుచేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బి.కె.ఎం.యు) జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు, ఉ పాధ్యక్షులు పగిడిపల్లి ఏసు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం చింతకాని మండలం రామకృష్ణాపురం, బస్వాపురం గ్రామ పంచాయితీలలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను వీరు పరిశీలించారు. ఎన్.ఎం. ఎం.ఎస్ పద్దతులలో రోజుకు రెండు సార్లు ఫోటోలు తీసి అప్ లోడ్ చేయాలి. సాంకేతికంగా ఉదయం పనిలో చేరే ముందు ఫోటో తీసి అప్లోడ్ చేయాలని పైన సర్వర్ బాగుంటేనే ఫోటోల్ అప్లోడ్ అవుతాయి. గ్రామాలలో టెలిఫోన్ సిగ్నల్స్ సరిగా లేక పోతే ఫోటోలు అప్ లోడ్ కానందున ఉపాధిహామీ కూలీలు పనిలో చేరడం కదరదు. రెండో సారి గ్రూప్ ఫోటోతీసుకోవాలని సాంకేతిక కరణంగా రెండోసారి తీసుకోనందున ఆ కార్మికులు రెండో రోజున పనిలోకి రావడం కదరదు. మూడో రోజు తిరిగి పేరు నమోదు చేసుకొని పనిలో చేరాలి. ఏ రోజుకారోజు నమోదు కాకపోతే వేతనాలు జమకావడంలేదని వారు తెలిపారు. పారదర్శకత పేరుతో కేంద్ర ప్రభుత్వం ఈ నింబందనతో ఈ పథకం మొదటికి మోసం జరిగినట్లు ఉందన్నారు. అందువలన నూతనంగా ప్రవేశపెట్టిన ఎన్.ఎం.ఎం.ఎస్. నిబందను రద్దుచేయాలని తాటి వెంకటేశ్వరరావు, పగిడపల్లి ఏసులు డిమాండ్ చేశారు. రోజు కూలీ డబ్బులు వారం వారం ఖాతాలో జమ చేయాలి. కాని సుమారు జనవరి నెల నుంచి జమచేయడం లేదన్నారు. ప్రస్తుతం వారి ఖాతాలో వేశామని కార్మికులకు చెబుతున్నారు. కాని ఖాతాలో జమ అవడంలేదు. ప్రభుత్వం జోక్యం చేసుకొని కూలీ డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వీరు డిమాండ్ చేశారు. ప్రస్తుత నిత్యావసర వస్తువుల ధరల కనుగుణంగా రోజుకూలీ రూ.700 లు చెల్లించేలా షెడ్యూల్ రెట్లు మార్చాలని వారు డిమాండ్ చేశారు. మార్చి, ఏప్రిల్ నెలలో అదనపు అలవెన్స్ను తక్షణమే ఇవ్వాలని, వడగాల్పులకు ఓ.ఆర్.ఎస్., మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## బీరోలు రైతు వేదిక నందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు రైతు వేదిక నందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వి. చైతన్య మాట్లాడుతూ యూరియా వాడకం తగ్గించి, పంటల మార్పిడి చేయవలసిందిగా, నీటి వినియోగం సామర్థ్యాన్ని ఏ విధంగా పెంచుకోవాలి. పంట ఉత్పాదకతను మెరుగు పరచుకోవడం కోసం సాగునీటి నిర్వహణ, మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలు, అవసరం మేరకు రసాయన వాడకం, సేంద్రియ వ్యవసాయంలో చేపట్టవలసిందిగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ఉప సర్పంచ్ మంగమ్మ, వివిధ గ్రామాలకు చెందిన రైతు సోదరులు, ఏఈఓ ప్రదీప్ పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ పార్టీ మెంబర్షిప్ డ్రైవ్ ను

# విజయవంతం చేయాలి - రేగా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29,( నేటి శుభోదయ),భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో.త్వరలో జరగబోయే బి ఆర్ ఎస్ పార్టీ మెంబర్షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిస్తున్నాను. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో ఈ మెంబర్షిప్ డ్రైవ్ విజయవంతం చేయుటకు నాయకులు, కార్యకర్తలు నడుం బిగించవలసిందిగా మిమ్ములను కోరుచున్నాను. తక్షణమే జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని ప్రతీ గ్రామ పంచాయతీ లో జెండాదిమ్మెలకు గులాబీరంగు వేసి దిమ్మెలపై బి ఆర్ ఎస్ పార్టీ స్లొగన్స్ రాయించి, జెండా దిమ్మలను రెడీ చేయవలసిందిగా కోరుచున్నాను. ఈ కార్యక్రమాలలో అన్ని మండలాల అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, టిబి జీ కె యస్ నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ పి ఏ సీ ఎస్ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, విద్యార్థి, యువజన నాయకులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకులు, ఎస్సీ, ఎస్ టి, బీసీ, మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భాగస్వామ్యులై ఈ మెంబర్షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయవలసిందిగా రేగా కాంతారావు బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు ప్రకటన లో తెలియజేసినారు...

## నారాయణ స్కూల్ ఎస్.ఎస్.సి ఫలితాల్లో

# 591 మార్కులతో ప్రభంజనం



ఖమ్మం, నేటి శుభోదయ ::: మమతా రోడ్ నారాయణ స్కూల్ మరోసారి తన విద్యా ప్రాభవాన్ని చాటుతూ ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలు 2026లో అద్భుత ఫలితాలు సాధించింది . ఈ ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో తమ సత్తా చాటారు . ముఖ్యంగా విద్యార్థిని కమ్మంపాటి లాస్య శ్రీ (హాల్ టికెట్ నం: 2631119514) 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది . ఆమెతో పాటు పిట్టల కృష్ణ సా ం ు ు కౌశిక్ 585/600 మార్కులతో నీలం సాయి రుతిక 583/600 మార్కులతో మరియు ఏటుకూరి ప్రేమ్ కౌశిక్ 582/600 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు . పాఠశాలలోని మొత్తం 29 మంది విద్యార్థుల్లో 25 మంది 500 పైగా మార్కులు సాధించడం విశేషం . అలాగే 11 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించి పాఠశాల కీర్తిని దశదిశలా వ్యాపింపజేశారు . ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఏజీఎం , ఆర్ ఐ , ప్రిన్సిపాల్ , కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు . విద్యార్థుల కృషి , క్రమశిక్షణ , పట్టుదల తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయం సాధ్యమైందని వారు కొనియాడారు . భవిష్యత్తులో కూడా నారాయణ స్కూల్ ఖమ్మం ఇలాగే మరెన్నో విజయాలను సాధిస్తుందని యాజమాన్యం ధీమా వ్యక్తం చేసింది.



## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా

## ఎంఆర్ఎఫ్ కంపెనీ సదాశివపేట, అనోర ఫార్మా కంపెనీ

## గుమ్మడిదలలో భరోసా సెంటర్ ఆధ్వర్యంలో

## చైల్డ్ సేఫ్టీ, బాలల రక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు




నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధిలి : "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం ఈ రోజు తేది: 29.04.2026 నాడు సంగారెడ్డి భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ఎంఆర్ఎఫ్ కంపెనీ సదాశివపేట, అనోర ఫార్మా కంపెనీ గుమ్మడిదలలో బాలల సంక్షేమం, యువత అభివృద్ధి కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భరోసా కో ఆర్డినేటర్ దేవలక్ష్మీ మాట్లాడుతూ.. లింగ సమానత్వం, పితృస్వామ్య వ్యవస్థ, ఆడ, మగా తారతమ్య బేధం లేకుండా నడుచుకోవాలని సూచించారు. స్త్రీలకు సామాన్య గౌరవం ఇస్తూ ప్రతి పనిలో మగవారితో సమానంగా ఆడవారిని అన్ని విషయాలలో సమయంగా చూడాలని అన్నారు. చైల్డ్ మ్యారేజ్ వలన మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించడం జరిగింది. పోక్సో చట్టాల గురించి అవగాహన కల్పిస్తూ, పోక్సో కేసులను తీవ్రంగా పరిగణిస్తూ నిందితులకు కఠిన శిక్షలు అమలు చేయబడుతున్నాయని తెలిపారు. పోక్సో చట్టం సెక్షన్ 19 ప్రకారం, కేసుకు సంబంధించిన సమాచారాన్ని అందించడం తప్పని సరి అన్నారు. మౌనం వీడి నిర్భయంగా ముందుకు వచ్చినప్పుడే సమస్యలకు న్యాయం జరిగి, ఇతరులకు అలాంటి ఘటనలు జరగకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో ఉపయోగపడే డైల్ 100, మహిళా హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్లను అదేవిధంగా జిల్లా భరోసా కేంటర్ నెంబర్ 8712656773 మీ ఫోన్ లో సేవ్ చేసి పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో సదాశివపేట సిఐ వెంకటేశ్ ,ఎంఆర్ఎఫ్ అడ్మిన్ పటేల్, అనోర ఫార్మా కంపెనీ హెచ్ఆర్ మానేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, కంపెనీ యాజమాన్య, భరోసా సిబ్బంది, స్థానిక పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థుల ఘన విజయం



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో..పదవ తరగతి ఫలితాల్లో మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. మొత్తం 108 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 93 మంది ఉత్తీర్ణులయ్యారు.పాఠశాలలో కొర్ర అక్ష 549 మార్కులతో ప్రథమ స్థానాన్ని సాధించి టాపర్‌గా నిలిచింది. అలాగే ఏడుగురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. భాషమోని శివాని 532, చెన్నం ఈనోశ్ 525, వద్య యశోద 507, ఇస్లావత్ గాయత్రి 507, పాలోజీ బిందు శ్రీ 507, కుమ్మరి దీక్షిత 506 మార్కులు సాధించి మెరుగైన ఫలితాలు నమోదు చేశారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ గోపి మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## టెన్త్ ఫలితాల్లో శ్రీచైతన్య పాఠశాల విజయకేతనం




వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 29 నేటి శుభోదయ: తెలంగాణా పదో తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ.587 మార్కులతో అగ్రస్థానంలో ఇ.అరవింద్ 587, పి లోకేష్ 587 మార్కులతో వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ లోనే ప్రథమ స్థానంలో నిలిచారని పాఠశాల ప్రిన్సిపల్ కె అమర్ నాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వీటితోపాటు బి శివప్రసాద్ 584,బి శ్రీజ 582, కె మణి చందన 582,కే స్ఫూర్తి 581, పి హరిప్రియ 578, పి హర్షవర్ధన్ 576, పి మణికంఠ 573, వి మనశ్విత 571 మార్కులు సాధించారు. 43 మంది విద్యార్థిని విద్యార్థులలో 29 మంది 500కు పైగా మార్కులు సాధించడం తో పాటు 100% ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందని పాఠశాల ప్రిన్సిపల్ కే,అమర్నాథ్ తెలిపారు ఈ ఘనతకు కారకులైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ విద్య శ్రీధర్,డీజీఎం చేతన్, ఏజిఎం పద్మాకర్,అకాడమిక్ కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, పాఠశాల డీన్ చిరంజీవి,సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్, నాసా ఇంచార్జ్ రాజ్ కుమార్, టెన్త్ క్లాస్ ఇంచార్జ్ డి నవజీవన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## గోల్కొండ వారి రిసెప్షన్ కు హాజరైన కాంగ్రెస్ నాయకులు



( మేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 29:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కారోబార్ గోల్కొండ శంకర్ కుమారుడు రిసెప్షన్ ఫంక్షన్ కు హాజరైన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. మరియు ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండల అధ్యక్షులు కాకి కుమార్ ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్ తదితరు లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

## ఖమ్మం నగరంలో అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



ఖమ్మం, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య బుధవారం నగరంలోని పలు విభాగాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ పర్యటనలో భాగంగా రఘునాథపాలెం నుండి ప్రారంభమైన సుడా (స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పనులను ఆర్ అండ్ బి రహదారుల పరిస్థితిని ఆయన స్వయంగా పరిశీలించారు.ముఖ్యంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ, 22వ డివిజన్లలో కొనసాగుతున్న ఇంజనీరింగ్ పనులను కమిషనర్ తనిఖీ చేశారు. అక్కడ నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్ల నాణ్యతను అధికారులతో కలిసి వెరిఫై చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ జారీ చేసిన ముఖ్య సూచనలను పాటించాలి అని ఆదేశించారు. నీటి నిల్వ ఉండకూడదు అని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ డిజైన్లు ఉండాలని అధికారులను ఆదేశించారు. మురుగునీరు సాఫీగా వెళ్లేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. నాణ్యతా ప్రమాణాలను వివరించారు. సీసీ రోడ్ల నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ప్రజల సౌకర్యంపై పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనుల వల్ల స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి బృందం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు, మహిళా మరియు బాలల రక్షణపై కంపనీ ఉద్యోగులకు

**ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా కంది మండలం జుల్కల్ గ్రామంలోని యం.వై.కె కంపెనీ, యు.ఐ పైప్ ఫిట్టింగ్ కంపెనీ లలో ఎ.హెచ్.టి.యు సంగారెడ్డి బృందం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు, మహిళా మరియు బాలల రక్షణపై కంపనీ ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాలు**




నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి: ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. ఆదేశానుసారం, ఈ రోజు (29.04.2026) సంగారెడ్డి జిల్లా, కంది మండలం జుల్కల్ గ్రామంలోని యం.వై.కె కంపెనీ, యు.ఐ పైప్ ఫిట్టింగ్ కంపెనీ లలో లలో అంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏహెచ్‌టీయూ ఇన్‌చార్జ్ సీహెచ్. ప్రసాద్ రావు ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో ఏహెచ్‌టీయూ బృందం అధికారులు మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా, కార్మికుల అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, ఈవ్ టీజింగ్, అవయవాల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాలలపై లైంగిక దాడులు, సైబర్ స్టాకింగ్, సైబర్ బులీయింగ్, సైబర్ మోసాలు వంటి అంశాలపై వివరించడం జరిగింది. అదేవిధంగా అత్యవసర సేవల కోసం పోలీస్ ఎమర్జెన్సీ నంబర్లు 100, 112, మహిళల హెల్ప్‌లైన్ 1091 / 181 / 1098, చైల్డ్ హెల్ప్‌లైన్, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 వంటి సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ యాజమాన్యం ఏహెచ్‌టీయూ ఎస్ఐ యం.డి లాల్ అహ్మెద్, మాణిక్ రెడ్డి, సిబ్బంది, కంపెనీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు బీసీ వాదం

## బీపీ మండల్ 40 సిఫారసులు అమలుకై పోరాటం

### భేరి రామచంద్ర యాదవ్..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :పల్లె పల్లెకు బీసీ వాదం బీపీ మండల్ 40 సిఫారసులు అమలుకై పోరాటం అనే నినాదంతో పోరాటం చేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. పార్లమెంట్లో ఓబీసీ బిల్లు ప్రవేశపెట్టాలి రెండు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాలలో రాబోయే ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు రాజ్యాంగ సవరణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యమంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. బీసీ సామాజిక చట్టం ను వెంటనే అమలు చేయాలి కేంద్రంలో ఓబీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి బీసీల రాజ్యాంగబద్ధమైన హక్కులను సాధించుకునేందుకు ప్రతి గ్రామంలో బీసీలు సంఘటితం అవ్వాలని బీసీ కులాల ఐక్యవేదిక సంఘాల అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు.

## శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్ హైస్కూల్ పెద్ద గోల్కొండ




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 29:) రంగారెడ్డి జిల్లాలోనే అత్యంత విద్యారంగంలో ముందుకు దూసుకెళ్తున్న ఏకైక స్కూల్ శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్, పెద్ద గోల్కొండ లో నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఉత్తమ ఫలితాలు అందిస్తూ రావడం జరుగుతుంది కాబట్టి 2026-27 సంవత్సరానికి అడ్మిషన్స్ జరుగుతున్నాయి కాబట్టి మీ యొక్క పిల్లలని స్కూల్లో చేర్పించవలసిందిగా విజ్ఞప్తి శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ పెద్ద గోల్కొండ

## టిజిఎస్ డబ్ల్యూఆర్ఈఐ ఎస్ జెసి/జి సిఓఈ కమ్మదానం గురుకుల విద్యార్థి బుడేలు సౌజన్యకు

## 600 మార్కులకు 559 మార్కులు సాధించి రికార్డు బ్రేక్



షాద్ నగర్,ఏప్రిల్ 29నేటి శుభోదయ):టిజిఎస్ డబ్ల్యూఆర్ఈఐ ఎస్ జెసి/జి సిఓఈ రంగారెడ్డి జిల్లా గురుకులం కమ్మదానం పాఠశాలలో పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థి బుడేలు సౌజన్య 10వ తరగతి ఫలితాల్లో 600కు 559 మార్కులు సాధించి రికార్డు బ్రేక్ చేసిందని పాఠశాల విద్యార్థులు తెలిపారు.మా పాఠశాలలో చదువుకున్న విద్యార్థి అత్యుత్తమ మార్కులు సాధించడంతో ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం తల్లిదండ్రులు సౌజన్యకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ..ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో ముందున్నారని తెలిపారు.ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి డబ్బులు గుల్ల చేసుకోవడం తప్ప ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని సూచించారు.ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తే నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు సహకరిస్తారని తెలిపారు.

## పేదోడికే డీజిల్ కొరత.. పెద్దోడికి కావలసినంత

### చేతివాటం ప్రదర్శిస్తున్న ఆపరేటర్లు




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి : పెట్రోల్,డీజిల్ నిల్వలు నిండుగా ఉన్నాయని ఎలాంటి కొరత లేదని ప్రభుత్వం చెప్పే గాలి మాటలు నీటి మూటలుగానే ఉన్నాయి. రెక్కాడితే కాని డొక్కాడని పేదోడి బతుకులు పెట్రోల్, డీజిల్ కొరత వలన వ్యాపారాలు సాగక నరకయాతన పడుతున్నారు. చిన్నపాటి వాహనాలు గల పేదోడు రోజు రెండు లేక మూడు వందల రూపాయల ఇంధనాన్ని నింపుకొని ఏరోజుకారోజు సంపాదించి జీవనం సాగించే పేదోడికి ఇంధనం కొరత వలన వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అధిక వడ్డీకి ఫైనాన్స్ ద్వారా వాహనాలు తీసుకున్న వారు వాయిదాలు చెల్లించక పోవడంతో వారి వాహనాలను ఫైనాన్స్ వారు జప్తు చేసే పరిస్థితి వచ్చింది. ఇది ఇలా ఉండగా పెట్రోల్ డీజిల్ కొరత పేతుడికి మాత్రమే ఎందుకు ఉంటుంది. ఈ కొరత వలన ధన బలం కానీ, రికమండేషన్స్ ఉన్నవారికీ కానీ ఈ కొరత ప్రభావం ఏమైనా ఉంటుందా,సదాశివాపేట లోని విట్టలయ్య పుంపులో మాత్రం ఆపరేటర్లదే ఇష్టారాజ్యం. డీజిల్ లేదని చెపుతూనే వారికి నచ్చినవారికి డబ్బాలకు డబ్బాలు నింపుతూనే వుంటారు. చాటు మాటున కార్లలో పోస్తూనే వుంటారు. వీరి ఆగదాలను అరికట్టలేరా అని ప్రజలు అంటున్నారు. స్టాక్ లేదని చెబుతూనే చాటుగా విక్రాయించడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# ప్రాణాలు పోతున్నా ఇటు చూడరా

### ఎక్లాస్ ఖాన్ పేటలో రోడ్డు డివైడర్ తో పొంచి ఉన్న ముప్పు

### ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ మహిళ మృతి

### గతంలో ప్రాణాలు కోల్పోయిన నారాయణ సెట్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 29: కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో ముఖ్య రహదారిపై వేసిన డివైడర్ ప్రజల ప్రాణాలను తోడేస్తోంది. ఇప్పటికే ఈ డివైడర్ కారణంగా ఇద్దరు వ్యక్తులు గ్రామంలో చనిపోయారనీ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు తాజాగా గ్రామానికి చెందిన దాసరి సత్యమ్మ అనే మహిళ రోడ్డు డివైడర్ కారణంగా ఆర్టిసి బస్సు ఢీకొని దుర్మరణం చెందడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై గ్రామం మధ్య ఇరకాటంగా నిర్మించిన ఈ డివైడర్ కారణంగా గతంలో కూడా అనేక సందర్భాల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఎవరు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. గ్రామానికి చెందిన నారాయణసెట్ కూడా రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. రోడ్డు దాటడానికి ఎంతో కష్టంగా మారుతుందని గ్రామస్తులు అంటున్నారు. రోడ్డుపై ఇరకాటంగా రెండు వాహనాలు కూడా వెళ్లలేని దుస్థితి నెలకొందని అయినప్పటికీ ఈ డివైడర్ తొలగించకుండా అలాగే కొనసాగించడం అధికారులకు ఏలాంటి లాభాలు తెచ్చిపెడుతుందని గ్రామస్తులు వెటకారంగా ప్రశ్నిస్తున్నారు. అనుకూలంగా లేని చోట డివైడర్ పెద్దగా నిర్మించి రోడ్డును ఇబ్బందుల పాలు చేస్తుంటే అధికారులకు కనిపించడం లేదా అని గ్రామస్తులు అంటున్నారు. దాసరి సత్తెమ్మ దుర్మరణంతో గ్రామంలో డివైడర్ నిర్మించిన తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు నెలకొన్నాయి. వెంటనే డివైడర్ కూల్చివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు అధికారులు పూనుకుంటారా లేక గ్రామస్తులే శ్రమదానంతో డివైడర్ను తొలగించాలా అని ప్రశ్నిస్తున్నారు.

## ఎస్ ఎస్ సి లో అఖండ విజయంతో

## మెరిసిన రెజోనెన్స్ శ్రీనివాస్ నగర్ విద్యార్థులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: "కష్టమే విజయానికి మార్గం" అనే నమ్మకంతో ముందుకు సాగిన రెజోనెన్స్ స్కూల్, శ్రీనివాస్ నగర్ విద్యార్థులు ఈ ఏడాది ఎస్ ఎస్ సి పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించారు. పాఠశాల విద్యార్థులందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలు నమోదు చేసి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రారంభమైన మొదటి బ్యాచ్లోనే, అతి తక్కువ మంది విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధించి, అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. జోషువా 548 మార్కులతో టాప్ స్కోర్ సాధించి తన ప్రతిభను చాటారు. ఈ విజయం కేవలం ఒక విద్యార్థి సాధన మాత్రమే కాకుండా, పాఠశాల మొత్తం కృషి, క్రమశిక్షణకు ప్రతిబింబంగా నిలిచింది. ఈ ఫలితాలు కేవలం సంఖ్యలు కావు, ప్రతి విద్యార్థి చేసిన కష్టానికి, పట్టుదలకు, లక్ష్యసాధనకు ప్రతీకలు. ప్రతి ఉదయం ప్రారంభమైన శ్రమ, ప్రతి రాత్రి చదివిన క్షణాలు, ప్రతి సందేహాన్ని అధిగమించిన ధైర్యం ఇవన్నీ ఈ విజయానికి బలమైన పునాది అయ్యాయి. రెజోనెన్స్ విద్యార్థులు తమ ప్రతిభతో "సాధించాలంటే సాధ్యమే" అనే సందేశాన్ని అందరికీ చాటిచెప్పారు.ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ "ఈ 100 శాతం ఫలితాలు మా విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం వల్ల సాధ్యమయ్యాయి. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నాను" అని తెలిపారు. కరస్పాండెంట్ నీలిమ మాట్లాడుతూ "ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీయడం మా లక్ష్యం. ఈ విజయాలు వారికి మరింత ఆత్మవిశ్వాసాన్ని అందించి, భవిష్యత్తులో గొప్ప విజయాల వైపు నడిపించాలని కోరుకుంటున్నాము" అని పేర్కొన్నారు.ఈ గొప్ప విజయానికి కారణమైన విద్యార్థులకు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# బంగ్లా వెంకటాపూర్ లో పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**వైభవంగా పెద్దమ్మతల్లి కళ్యాణ మహోత్సవం**

**కన్నుల పండుగగా ధ్వజస్తంభం ఏర్పాటు**



గజ్వేల్, 29 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్ధిపేట జిల్లా : గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు, బుధవారం ధ్వజ స్థంభశీ ఏర్పాటు చేశారు, అమ్మవారి కళ్యాణం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు, ఈ సందర్భంగా, ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ, పెద్దమ్మతల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, గత కొన్ని సంవత్సరాల క్రితం పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించుకొని ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ సంవత్సరం ధ్వజస్తంభం ఏర్పాటు చేసి



విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పురోహితులు, ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు, మహిళలు, చిన్నారులు, యువకులు, బంగ్లా వెంకటా పూర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# రంగారెడ్డి జిల్లా జేఏసీ చైర్మన్ గా డాక్టర్ కే:రామారావు ఏకగ్రీవం



రంగారెడ్డి,ఏప్రిల్ 29(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు,గెజిటెడ్ అధికారులు,ఉపాధ్యాయులు,కార్మికులు,పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై రంగారెడ్డి జిల్లా ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) మే నెల 5 తేదీన రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కొంగరకలాన్ నందు జరగబోయే ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తేదీ.28.4.2026న టీజీ జెఎసి రంగారెడ్డి జిల్లా సన్నాహక సమావేశం టీజీవో భవన్ నాంపల్లి నందు ఏర్పాటు చేసినారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15.25 లక్షల ఉద్యోగుల,పెన్షనర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని,పి.ఆర్.సి, పెండింగ్ బిల్స్,ఇ.హెచ్.ఎస్,సి.పి.ఎస్ రద్దు లాంటి నాలుగు ప్రధాన డిమాండ్లతో పాటు ఇతర 64 పెండింగ్ అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా ఉద్యోగుల జేఏసీ మే నెల ఐదవ తేదీన జరగబోయే ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమానికి నాయకత్వ బాధ్యతలు టీజీవో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కె.రామారావుకు అప్పచెప్పుతూ మరియు వారిని మే 5వ తారీకున జరగబోయే కార్యక్రమానికి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఆమోదించనైనది.ఈ సమావేశంలో టీఎన్జీవో బాధ్యులు యశ్వంత్,శ్రీనివాస్,గోపాల్ నాయక్,రంగయ్య,పిఆర్ టి యు బాధ్యులు మహేందర్ రెడ్డి,టిఎస్ యు బాద్యులు ప్రవీణ్ కుమార్,టీజీవో బాధ్యులు శ్రీనేష్ కుమార్ నోరి,నూతన కంటి వెంకట్,టిఆర్టిఎఫ్ యం.రమేష్,జిటిఏ బాద్యులు నరసింహ,టీజీవో బాద్యులు రేవతి,శాంతి శ్రీ,అనిత,మహేశ్వరి,రాకేష్,మసూద్ అలీ,వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అన్ని రకాలుగా ప్రభుత్వం మద్దతు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**మొక్కజొన్న మద్దతు ధర రూ.2400, వరి మొదటి రకం రూ.2389**

**వరి సాధారణ రకం రూ.2369**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 29 : అన్నదాతకు అన్ని రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతుగా ఉంటుందని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలిగినా తీర్చేందుకు సిద్ధంగా ఉంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్నకు రూ.2400 ప్రకటించిందని వెల్లడించారు. అదేవిధంగా వరి మొదటి రకానికి రూ.2389, సాధారణ రకానికి రూ.2369 రూపాయలు చెల్లిస్తుందని వెల్లడించారు. ప్రైవేటు సంస్థల వద్దకు వెళ్లి మోసపోకుండా రైతులు ప్రభుత్వం ద్వారానే వరిని కొనుగోలు చేయాలని సూచించారు. ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా తన దృష్టికి వస్తే ఇబ్బందులు నివారిస్తానని వెల్లడించారు. వ్యవసాయ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వారికి అన్ని విధాలా సహకరించాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, డైరెక్టర్లు కరుణాకర్, కొర్ర రవి, జానంపేట సురేష్, మాజీ జెడ్పిటిసి పి. వెంకట్రాంరెడ్డి, భరత్ లావోటి, సందీప్ కుమార్, ఏఎంసీ అధికారి శ్రీనివాస్, ఏవో నిశాంత్ కుమార్, ఏ ఈ లు తేజ్ కుమార్, గోవర్ధన్, పిఏసిఎస్ కార్యదర్శి రఘునందన్, కొనుగోలు కేంద్రం ఇన్చార్జ్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ ఫలితాల్లో ఎస్ఎఫ్ఎస్ విజయభేరీ
















ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని బల్లేపల్లి లో ఎస్ఎఫ్ఎస్ మిషనరీ స్కూల్ విద్యార్థులుటెన్త్ ఫలితాల్లో విజయభేరీ మోగించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ పి.రాజారెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు.600 ల మార్కులకు గాను తిప్పర్తి లేఖశ్రీ(578), ఎస్.శ్లోకారెడ్డి(569),పి.హర్షద్ బీ(564),ఎం. దానివిక తేజ(555),ఐ. రవితేజ(548) మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఈసందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఫాదర్ సంపత్ లు ఉత్తమ విద్యార్థులను అభినందించారు.

# అర్జీ ఏదైనా, పరిష్కారం పక్కా

- మూడు నెలల్లోగా పెండింగ్ సమస్యలన్నీ క్లియర్
- సాధాబైనామాలకు 45 రోజుల్లోనే విముక్తి
- త్వరలో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ
- ఆరెంపుల క్లస్టర్ 'ప్రజాదర్బార్'లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గర్జన





ఖమ్మం, ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ప్రజా ప్రభుత్వం ప్రజల ముంగిటకే వచ్చిందని, ప్రజలు ఇచ్చే ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

### గడువులోగా పరిష్కారం అధికారులకు ఆదేశం

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "సాధారణ సమస్యలను వారం రోజుల్లోనే పరిష్కరించాలని అధికారులకు సూచించాం. ఇక ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న దీర్ఘకాలిక సమస్యలకు గరిష్ఠంగా 3 నెలల గడువు విధిస్తున్నాం. ఈలోపు ప్రతి దరఖాస్తుకు ఒక స్పష్టమైన పరిష్కారం చూపడమే మా లక్ష్యం" అని ప్రకటించారు. ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న సాధాబైనామా సమస్యలను 45 రోజుల్లోనే కొలిక్కి తెస్తామని కీలక ప్రకటన చేశారు.

### పేదల సొంతింటి కల, మా బాధ్యత

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇళ్లు లేక ఇబ్బంది పడ్డ పేదలకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశాం. ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తూ పారదర్శకత పాటిస్తున్నాం అని తెలిపారు. త్వరలోనే రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుడతామన్నారు. రూరల్ మండల పరిధిలోని 12 గ్రామాల్లో గత రెండున్నరేళ్లలో రూ.386 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు.

### - అన్నదాతకు వెన్నుదన్నుగా

రైతుల సంక్షేమంలో తమ ప్రభుత్వం రాజీ పడదని మంత్రి స్పష్టం చేశారు. రూ. 20,656 కోట్లతో 25 లక్షల మందికి రైతు రుణమాఫీ పూర్తి చేశామని, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తున్నామని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్ల కోసం వేచి చూస్తున్న అర్హులకు త్వరలోనే శుభవార్త చెబుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల చీఫ్ ఇంజనీర్లు, జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..



# కలెక్టర్ ఆదేశించినా కనిపించని ఇంధనం

**షాద్ నగర్ లో "నో స్టాక్,,,,,!**

**ఆయిల్ కంపెనీల నుండి పెట్రోల్ బంకులకు విడుదల కానీ పెట్రోల్, డీజిల్**

**పెట్రోల్ డీజిల్ కొరత సృష్టించవద్దని స్పష్టంగా చెబుతున్నా బేఖాతరు**

**రోజుకు లక్ష లీటర్ల పెట్రోల్ డీజిల్ అవసరాలు**

**బంకుల్లో లేని చుక్క పెట్రో డీజిల్**

**స్పందనలేని ప్లానింగ్, సెల్స్ ఆఫీసర్ విభాగాలు**

**ఉదయం.. సాయంత్రం అంటూ లోడ్ ఇవ్వకుండా ముప్పు తిప్పలు**

**షాద్ నగర్ లో అధికారుల పర్యవేక్షణ ఏది..**





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 29:పెట్రోల్, డీజిల్ కొరతతో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలో ప్రజానీకం ఆందోళనకు గురవుతున్నది. ఎక్కడికి వెళ్లినా బంకుల్లో "నో స్టాక్" బోర్డులు దర్శనం ఇస్తున్నాయి. డీజిల్, పెట్రోల్ కొరత కారణంగా వాహనదారులు బంకుల వద్ద గంటల తరబడి బారులు తీరుతున్నారు. గత రెండు రోజులుగా ఇంధన కొరత తీవ్రం కావడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు సరిపడా అయిల్ నిల్వలున్నాయని సాక్షాత్తు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి డీలర్లతో టెలి కాన్ఫరెన్స్ లో చెబుతుండగా బంకుల్లో మాత్రం చుక్క పెట్రోల్ డీజిల్ లేక నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తుండటం గమనార్హం. పెట్రోల్ బంకుల యజమానులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ప్రచారంలో వాస్తవాలు లేవు. అసలు విషయానికి వస్తే అధికారులు చెప్పినట్టు డీలర్లు పెట్రోల్ డీజిల్ కోసం డబ్బులు చెల్లించినా ఆయిల్ కంపెనీల నుండి ఒక్క ట్యాంకర్ కూడా విడుదల కావడం గగనంగా మారింది. డబ్బులు కడుతున్న ట్యాంకర్లు ఇవ్వడం లేదు. డీలర్లు ప్లానింగ్ అధికారులకు మాట్లాడాలని ప్రయత్నించిన స్పందించడం లేదు. అదేవిధంగా సేల్స్ ఆఫీసర్స్ కూడా మొహం చాటేస్తున్నారు. పరిస్థితులు ఈ విధంగా ఉంటే జిల్లా కలెక్టర్ మాత్రం కచ్చితంగా నో స్టాక్ బోర్డులు పెట్టకూడదని కచ్చితంగా పెట్రోల్ డీజిల్ ప్రజలకు సరఫరా చేయాలని చెబుతున్నారు. పరిస్థితి ఇలా ఉంటే పెట్రోల్ డీజిల్ కంపెనీల నుండి ట్యాంకులు ఎలా గేటు దాటుతాయని డీలర్లు ప్రశ్నిస్తున్నారు. డబ్బులు కట్టక కూడా రోజుల తరబడి ఎదురుచూపు ఎందుకని డీలర్లు ప్రశ్నిస్తున్నారు. కలెక్టర్ చెప్పిన విషయాలు 100% బాగున్నాయని కానీ ఆచరణలో మాత్రం కంపెనీలు మాత్రం పాటించడం లేదని మీడియా ముందు వాపోతున్నారు. గత రెండు రోజులుగా షాద్ నగర్ లో కొన్ని బంకులకు మాత్రమే ఒకట్రెండు ట్యాంకర్లు వస్తుండడంతో అవి సరిపోక వాహనదారులు ఇబ్బందులు పడుతూ కార్లు, బైకులను పక్కన పెట్టి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. మరోవైపు ఎక్కడో ఒక్క చోట బంకుల్లో ఆయిల్ నిల్వలున్నప్పటికీ భారీగా వాహనదారులు వస్తుండటంతో పరిస్థితి చేయి దాటిపోయే ప్రమాదం ఉందని నో స్టాక్ బోర్డులు పెడుతున్నట్లు చెబుతున్నారు.మరి కొన్ని చోట్ల పోలీసు బందోబస్తు మధ్య సరఫరా జరుగుతుంది. వచ్చే ఒక్క ట్యాంకర్ భారీగా వచ్చే వాహనాలతో గంటలో ఖాళీ అవుతున్నది. పెట్రోల్, డీజిల్ కొరత ప్రచారంతో అవసరమున్నా, లేకున్నా ప్రతి వాహనదారుడు ట్యాంక్ ఫుల్ చేస్తుండటంతో కొరత ఏర్పడుతున్నది. మరోవైపు పెట్రోల్ కోసం డబ్బాలు పట్టుకొని భారీ క్యూ లైన్లలో వాహనదారులు నిల్చుంటున్నారు.

### అధికారుల పర్యవేక్షణ ఏది..

షాద్ నగర్ లో పెట్రోల్ డీజిల్ సరఫరాపై సివిల్ సప్లై, రెవిన్యూ తదితర విభాగాల అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రంగా ఉందని ప్రజలు అంటున్నారు. జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ నారాయణరెడ్డి ఇప్పటికే పెట్రోల్ డీజిల్ కొరతపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. ఏ బంకులో కూడా పెట్రోల్ డీజిల్ కొరత నోస్టాగ్ బోర్డులు కనిపించకూడదని ఆదేశించారు. దానికి అనుగుణంగా ఆర్డిఓ, తహసిల్దార్ తదితర సంబంధిత విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణలు జరపాలని ఆదేశాలు జరిచేశారు. అయితే షాద్ నగర్ లో ఇక్కడ చూసిన పెట్రోల్ డీజిల్ కొరత స్పష్టంగా కనిపిస్తుంది. ఎక్కడో ఒకచోట ఒక బంకు ఆయిల్ ట్యాంకర్ వస్తే అక్కడ గంటల తరబడి ప్రజలు పెట్రోల్ డీజిల్ కోసం సిగపట్లు పడుతున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. గత నాలుగైదు రోజులుగా అన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. డీలర్లు డబ్బులు ఆయిల్ కంపెనీలకు చెల్లిస్తున్నప్పటికీ కోటా విడుదల కావడంలేదని అంటున్నారు. సేల్స్ అధికారులు, ప్లానింగ్ అధికారులు మాత్రం కోట రిలీజ్ చేయకుండా తప్పించుకు తిరుగుతున్నారు అని సాక్షాత్తు డీలర్లు చెబుతున్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో రోజుకు లక్ష లీటర్లకు పైగా పెట్రోల్ డీజిల్ అవసరాలు ఉంటాయి. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అడుగుకొకటి చొప్పునపెట్రోల్ డీజిల్ బంకులు ఉన్నాయి.

# సీఎన్జీ గ్యాస్,పెట్రోల్,డీజిల్, కొరత వలన


**ఆటో డ్రైవర్లు ఆందోళన**



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 29 నేటి శుభోదయ: ఇంధన కొరత వల్ల తమ జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని సిఐటియు తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు.గత వారం రోజుల నుండి డీజిల్, పెట్రోల్, సిఎన్జి గ్యాస్ కొరత వల్ల ఇబ్బందుల పాలవుతున్న ఆటో డ్రైవర్లు బుధవారం వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ జంక్షన్ లో తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు తాటికాయల రత్నం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంల యూనియన్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ..రోజువారీ ఆదాయం తగ్గిపోవడంతో కుటుంబాలను పోషించడం కష్టమవుతోందని తెలిపారు వరంగల్ నగరంలో సుమారు 25 వేల మంది ఆటో కార్మికులు ఈరోజు ఇబ్బందుల పాలు అవుతున్నారు ఎందుకంటే గత వారం రోజులు నుండి డీజిల్ పెట్రోల్ మరియు సీఎన్జీ గ్యాస్ కొలత వల్ల కార్మికులు చాలా ఇబ్బందుల పాలు అవుతున్నారు.పరిస్థితి రోజురోజుకు ఆటో డ్రైవర్ల పరిస్థితి దిగజారి పోతుంది ఈ వేసవికాలం అనంతరం మళ్లీ స్కూల్లో కాలేజీలు మొదలైతే గనక మళ్ళీ స్కూల్ ఫీజులు కాలేజీ ఫీజులతో ఇబ్బంది పడే పరిస్థితి ఉంది ఆటో డ్రైవర్ కుటుంబాలు ఇప్పటికే మహాలక్ష్మి పథకంతో రాష్ట్రమంతా ఆటో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు వారి ఉపాధికి భంగం కలిగి రోడ్డున పడ్డ పరిస్థితి స్పష్టంగా కనబడుతోంది ఈ తరుణంలో ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా యుద్ధం వల్ల "మూలిగే నక్కపై తాటి పండు" పడ్డ చందాగా నేడు పరిస్థితులు మారిపోయాయి దీనికి కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం గానీ పట్టించుకునే పరిస్థితి లేదు ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న కాలంలో మరింత ధరలు పెరిగిపోయి ప్రజలు మరియు ఆటో డ్రైవర్ కుటుంబాలు రోడ్డు మీద పడే పరిస్థితి స్పష్టంగా కనబడుతుంది కావున ఇప్పటికైనా ఈ ప్రభుత్వాలు మేల్కొని వెంటనే డీజిల్, పెట్రోల్, సిఎన్జి గ్యాస్ కొరత నుండి ఉపశమనం కలిగించాలి అదేవిధంగా పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ మైదాన్ ఆటో అడ్డ అధ్యక్షులు మంద ప్రభాకర్, మరియు ఆటో డ్రైవర్లు సదానందం సామ్మెల్ ఇక్బాల్, ప్రశాంత్, భద్రయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు..

# ఆక్రమణలు 10 రోజుల్లో తొలగించండి..హైడ్రా ఆదేశం

**ముష్కి చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్న ఆక్రమణలను పది రోజుల్లో తొలగించాలని హైడ్రా అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ.**



రాజేంద్రనగర్,29 ఏప్రిల్(నేటి శుభోదయ):ముష్కి చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్న ఆక్రమణలను పది రోజుల్లో తొలగించాలని హైడ్రా అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.బుధవారం హైడ్రా ఉన్నతాధికారులు నార్సింగి సర్కిల్ పరిధిలోని మై హోమ్ అవతార్ సమీపంలో ఉన్న ముష్కి లేక్ను సందర్శించారు.చెరువు ఎస్టీఎల్ పరిధిలో కొనసాగుతున్న ఆక్రమణలపై సమగ్ర వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా అక్కడి భూముల యజమానులు,నివాసితులతో అధికారులు నేరుగా మాట్లాడారు.ఎస్టీఎల్ పరిధిలోని ఆక్రమిత ప్రాంతాలను స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని సూచించారు.గత రెండు నెలలుగా పలుమార్లు నోటీసులు జారీ చేసి ముందస్తు సమాచారం అందించామని అధికారులు తెలియజేశారు.స్థానికుల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న అధికారులు,ఇది చివరి అవకాశం అని స్పష్టం చేశారు.ఆక్రమణలు తొలగించేందుకు 10 రోజుల గడువు ఇచ్చినట్టు వెల్లడించారు.చెరువుల పరిరక్షణ,ప్రభుత్వ భూముల సంరక్షణలో భాగంగా ఎస్టీఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హైడ్రా అధికారులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ రమ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాలు - విద్యార్థులకు అభినందనలు

**మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి**



కేశంపేట, నేటి శుభోదయ: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులందరికీ కేశంపేట మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విద్యార్థులు చూపించిన కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఈ విజయానికి మూల కారణమని ఆమె పేర్కొన్నారు. వారి విజయంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులకు, నిరంతరం ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ విజయాన్ని ఒక మైలురాయిగా తీసుకుని, మరింత ఉన్నత లక్ష్యాల సాధనలో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు.భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత విద్యలో మెరుగైన ఫలితాలు సాధిస్తూ, సమాజానికి సేవ చేసే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు కోసం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని కోరారు

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

:మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మంత్రులు సీతక్క, కొండ సురేఖ - అట్టహాసంగా ఎస్ఆర్ఎఫ్ అవార్డుల ప్రదానోత్సవం

- ర్యాంకులు సాధించిన గ్లోబల్ రెయిన్ బో విద్యార్థులకు అతిథుల అభినందన



హైదరాబాద్, ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థి దశనుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మంత్రి సీతక్క విద్యార్థులకు సూచించారు. బుధవారం హైదరాబాద్ లోని శిల్పకళా వేదిక, హైటెక్ సీటీ, మదాపూర్ హైదరాబాద్ లో జరిగిన అవార్డు ప్రదానోత్సంలో ముఖ్యఅతిథులు హాజరై మాట్లాడారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తరగతిగదుల్లోనే నిర్మాణమవుతుందన్నారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఒలింపియాడ్ పరీక్షలు సాధారణ పాఠశాల పాఠ్యాంశాలకు మించి, సంభావిత అవగాహన పెంపొందించుకోవడానికి ఇవి సహాయ పడతాయన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇతర విద్యార్థులతో పోటీపడి తమ స్థాయిని తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఈ పరీక్షలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం




పెరుగుతుందన్నారు. భవిష్యత్ ఐఐటీ , జేఈఈ , నీట్ ఇతర ఉన్నత పోటీ పరీక్షలకు కావలసిన బేసిక్స్, స్పీడ్ అక్యూరసీని ఇవి పెంపొందిస్తాయన్నారు. రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన కూసమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో విద్యార్థులకు అతిథుల అభినందించారు. అవార్డుల రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని గ్లోబల్ రెయిన్ బో, జేవీఆర్ కళాశాలల కరస్పాండెంట్ ఎర్షాద్ అహ్మద్ అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు నిరంతరం శ్రమిస్తామని పేర్కొన్నారు.

## పది ఫలితాల్లో కస్తూర్బా గాంధీ విద్యార్థిని

### చిన్నంబావి మండల కస్తూర్బా గాంధీ విద్యార్థిని చందన టాప్.




వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం. ( నేటి శుభోదయ). ఏప్రిల్ 29.: పట్టుదల తో వ్యవసాయ కూలీ బిడ్డ చందన టెన్త్ ఫలితాల్లో మండల టాప్. పేదరిక వ్యవసాయ కూలీ ఇంట్లో పుట్టిన చందన చదువులో చురుకుగా ఉంటూ ఈరోజు 10 ఫలితాల్లో జిల్లా మూడవ స్థానం సాధించడం చిన్నంబాయివ్యవసాయ కూలీ ఇంట్లో పుట్టిన చందన చదువులో చురుకుగా ఉంటూ ఈరోజు పది ఫలితాల్లో జిల్లా మూడవ స్థానం సాధించడం చిన్నంబాయి కస్తూరిబా గాంధీ పాఠశాల కు చెందిన చందన. చిన్నంబావి మండల కేంద్రానికి గర్వకారణం అని మండల ప్రజలు చందన ప్రతిభను చూసి గర్వపడుతున్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా స్కూల్ విద్యార్థిని మండల టాపర్ రావడం మరియు జిల్లా మూడవ స్థానంలో ర్యాంక్ సాధించడం ఎంతో గర్వకారణమని మండల ప్రజలు కొనియాడారు. చందన ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. పదో తరగతి ఫలితాల్లో వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ఘనత ఒక ఎత్తయితే, నిరుపేద కుటుంబం నుండి వచ్చిన ఓ అమ్మాయి విజయం మరో ఎత్తు. మంగలి శేఖర్, మాధవి దంపతులు వ్యవసాయ పనులు చేసుకుంటూ కొప్పునూర్ లో నివసిస్తున్నారు. తమ కష్టాన్ని కళ్లారా చూసిన వారి కుమార్తె టి. చందన, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుకుంటూ అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. నిన్న వెలువడిన ఫలితాల్లో చందన 540/600 మార్కులు సాధించి మండల స్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. తన



తల్లిదండ్రుల కష్టాన్ని వృధా చేయకూడదనే పట్టుదలతో చదివి ఈ విజయం అందుకున్నానని ఆమె ఆత్మవిశ్వాసంతో తెలిపింది. భవిష్యత్తులో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ చేసి, వ్యవసాయ రంగంలో స్థిరపడతానని ఆమె ఆకాంక్షను వ్యక్తం చేసింది. మండలంలో వచ్చిన 99.54% చారిత్రాత్మక విజయంతో పాటు, పేదరికాన్ని జయించి చందన సాధించిన విజయం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. మండల అధికారులు, స్థానిక నాయకులు చందన ప్రతిభను ప్రత్యేకంగా అభినందించారు.

## టెన్త్ లో 410 మార్కులు సాధించిన దానప్ప గారి గీత మాధురి



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 29:)మహేశ్వరం మండల్ కేంద్రంలో గర్ల్స్ హై స్కూల్ లో పదవ తరగతి ఫలితాల్లో మహేశ్వరం గ్రామానికి చెందిన దానప్ప గారి గీత మాధురి, 410 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు , ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు చంద్రశేఖర్ సుమలత, మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించి విద్యా సంస్థకు గురువులకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రులు ఆశిస్తున్నారు, ఇకముందు కాలేజీలలో కూడా ఉత్తమ ర్యాంకు తో పాటు, ఉత్తమ ఫలితాలు సాధించి, అందరికీ ఆదర్శంగా నిలవాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు,

## భూమి పూజ చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### చేగూర్ గ్రామపంచాయతీ భవనానికీ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 29 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని నందిగామ మండల చేగూర్ గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమిపూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఈ భవనం నిర్మాణం కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామపంచాయతీ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్, ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్, వార్డు సభ్యులు ఎం. భాస్కర్ గౌడ్, పబ్బే పూజిత ప్రవీణ్, గునుగుర్తి రాజశేఖర్, పబ్బే శేఖర్, సురేష్, విఘ్నేశ్వరి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్‌లు గొల్లపల్లి అశోక్, బుగ్గ సాలయ్య, మాజీ సర్పంచ్ బుయ్యని రజనీత్ వీరేందర్, కావాలి కృష్ణ, మాజీ ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల బుచ్చయ్య, యం అంజంగౌడ్, పసుల పాండు, రవీందర్, శేఖర్, తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రతి పనికి ప్రజల సహకారం అవసరమని, చేగూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు.

# షాద్ నగర్ అసెంబ్లీలో కొత్త పదవులు గురూ.. పైరవీలు షురూ..

**కాంగ్రెస్ పార్టీ పదవుల రద్దు.. కొత్త పదవులకు కసరత్తులు.. మండల అధ్యక్ష పదవులకు నెలకొన్న పోటీ.. పదవుల హారం ఎవరిని వరించేనో.. షాద్ నగర్ నియోజకవర్గంలో దాదాపు ఎంపిక ప్రక్రియ పూర్తి..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 29 :అసెంబ్లీ ఎన్నికలతో మొదలుపెట్టి ఇప్పటిదాకా జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు మినహా అన్ని ఎన్నికలు పూర్తయ్యాయి. పార్టీ కోసం పని చేసిన వారు చాలామంది అవకాశాలు దక్కించుకుంటే, కొందరు నిరాశకు గురయ్యారు. ప్రస్తుతం కొందరు ప్రాదేశిక ఎన్నికల వైపు ఎదురుచూస్తుండగా, మరికొందరు నామినేటెడ్ పదవుల కోసం కళ్ళల్లో వత్తులు వేసుకొని చూస్తున్నారు. ఇలాంటి సమయంలో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో పాత పదవులన్నీ రద్దు అయ్యాయి. కొత్తగా వాటి స్థానంలో రథసారథులను నిర్మించేందుకు సమయం రానే వచ్చింది. ప్రస్తుతం పాత పదవులు రద్దుచేసి కొత్త పదవులకు నేతల ఎంపికకు సంబంధించి కసరతులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో షాద్ నగర్ అసెంబ్లీలో మండలాల వారీగా అధ్యక్ష స్థానాన్ని మొదలుకొని కీలక పోస్టుల్లో ఎవరెవరు ఉంటారు అనేదానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఒక్కసారి నియోజకవర్గ కాంగ్రెస్ పై కన్నేసినట్లయితే..

### ఎప్పటినుంచో ఎదురుచూపులు..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నామినేటెడ్, తదితర పార్టీ పదవుల కోసం ఎదురుచూస్తున్న నాయకులు చాలామంది ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో, తాజా పురపాలక ఎన్నికల్లో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన చాలామంది నాయకులకు ఏదైనా నామినేటెడ్ పదవి లేదా పార్టీ పదవి అందుకోవాలనే ఆసక్తి ఉంది. ఈ నేపథ్యంలోనే పార్టీ పదవుల కోసం పోటీ కొనసాగుతోంది. నియోజకవర్గంలో ప్రస్తుతం ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడిగా చల్లా శ్రీకాంత్ రెడ్డి ఉండగా, ఈసారి బాలరాజు గౌడ్, ఇంకా అయిదారుల పేర్లు పోటీలో వినిపిస్తున్నాయి వీరితో పాటు మరికొందరు మండల పార్టీ అధ్యక్ష పదవికి పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా కొందుర్గు మండలం నుంచి సీనియర్ నాయకుడు పురుషోత్తం రెడ్డి, మాజీ జడ్పిటిసి చిట్టెం దామోదర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మల్లేష్, సయ్యద్ సాదిక్ లు పోటీలో ఉన్నట్లు స్పష్టమవుతుంది. ఇక చౌదరి గుండా మండలంలో జాకారం సర్పంచ్ బీసీ నేత చంద్రశేఖర్, నందిగామ మండలంలో కుమార్ గౌడ్, కొత్తూరు మండలంలో యారం శేఖర్ రెడ్డి, అంబటి ప్రభాకర్ తదితరుల పేర్లు మండల అధ్యక్ష పదవుల బరిలో ఉన్నట్లు స్పష్టమవుతుంది. ఇక మున్సిపాలిటీ విషయానికి వస్తే ఇక్కడ పట్టణ అధ్యక్షుడిగా ప్రస్తుతం కొంకళ్ల చెన్నయ్య పనిచేస్తున్నారు. గత మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ టికెట్ ఆశించి భంగపడిన ఆయన అప్పటినుంచి పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో పట్టణ అధ్యక్షుడు పదవిలో అతడినే కొనసాగిస్తారా, లేక కొత్తవారికి అవకాశం ఉంటుందా? అన్నది ప్రస్తుతం సస్పెన్స్ గా ఉంది. కపటన అధ్యక్ష పదవి కోసం యువజన కాంగ్రెస్ నాయకులు కాచుకుని కూర్చున్నట్లు తెలుస్తోంది. ఇక కిందిస్థాయి పదవులకు కూడా భారీ పోటీ నెలకొని ఉంది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై పదవుల విషయంలో క్రమంగా ఒత్తిడి పెరుగుతుంది. మరి ఆయన ఎవరికి పార్టీలో అవకాశం ఇస్తారు.. ఎవరెవరికి నామినేటెడ్ పదవులు పొందుతారు.. అన్నది తేలాల్సి ఉంది.

### పనిచేసే వారికే ప్రాధాన్యం..

పార్టీ కోసం పనిచేసిన వారికే ప్రాధాన్యం ఇవ్వాలనే సంకల్పంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత పూర్తిగా క్షీణించిన దశలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అండగా ఉన్న నాయకులు ఉన్నారు. కరెక్ట్ గా ఎన్నికల ముందు పార్టీలో చేరి పార్టీకి బలం చేకూర్చిన నాయకులు ఉన్నారు. వీళ్ల కాకుండా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలోకి చేరి కీలకంగా వ్యవహరిస్తున్న వాళ్ళు ఉన్నారు. అయితే మొదటి నుంచి పార్టీ కోసం పనిచేస్తూ, కష్ట సమయాల్లో పార్టీకి, ఎమ్మెల్యేకు అండగా ఉన్న వ్యక్తులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలనే డిమాండ్ సీనియర్ నాయకుల నుంచి ఉంది. అదే విధంగా ఎన్నికల సమయంలో పార్టీకి అదనపు బలంగా మారి పార్టీ గెలుపుకు సహకరించిన నాయకులను కూడా పరిగణలోకి తీసుకోవాలని ఆలోచన కూడా నాయకుల్లో లేకపోలేదు. ఎటు తిరిగి ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చాక పార్టీలో కొనసాగుతున్న వ్యక్తులకు పదవులు ఇవ్వకూడదు అనే డిమాండ్ కార్యకర్తల నుంచి వస్తుంది. పార్టీ సీనియర్ నాయకులు కూడా ఇదే అంటున్నారు. మరి పదవుల ఎంపికకు సంబంధించి పరిశీలకులు, ఎమ్మెల్యే ఎలా స్పందిస్తారో.. ఎవరెవరికి అవకాశం కల్పిస్తారో వేచి చూడాలి. అలాగే మహిళా విభాగంలో కూడా అనేకమంది ఆసక్తి చూపిస్తున్నారు ఎవరెవరికి పార్టీ పదవులు పోలిస్తాయో వేచి చూడాలి..

## వెల్లటూర్ గ్రామానికి గర్వకారణం

## ఎంబిబిఎస్ పట్టా సాధించిన డా. శానమోని సంధ్యారాణి

### రాష్ట్ర బీజేపీ నాయకులు కురువ చిన్న మల్లయ్య



వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూరు గ్రామానికి చెందిన డా. శానమోని సంధ్యారాణి ఎంబిబిఎస్ పట్టా సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. తల్లిదండ్రులు శానమోని శ్రీనివాసులు, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె. సిద్ధిపేటలోని ఎంబిబిఎస్ విశ్వవిద్యాలయం నుంచి ఆమె ఈ ప్రతిష్ఠాత్మక పట్టాను పొందారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ నాయకులు కురువ చిన్న మల్లయ్య సంధ్యారాణికి కృతజ్ఞతలు , ఆమె కృషిని ప్రశంసించారు. సంధ్యారాణి సాధించిన విజయాన్ని ఆదర్శంగా తీసుకుని గ్రామంలోని విద్యార్థులు మరింత కృషి చేసి ఉన్నత ర్యాంకులు సాధించాలని ఆయన సూచించారు.అలాగే ఆడపిల్లలు విద్యలో ముందుకు రావాలని, పేద ప్రజల ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఇంకా ఉన్నత చదువులు పూర్తి చేసి మరిన్ని విజయాలు సాధించాలని సంధ్యారాణికి శుభాకాంక్షలు తెలిపారు.డా. సంధ్యారాణి విజయంతో వెల్టూరు గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు ఆమెను అభినందనలు తెలుపుతూ ,భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా సేవలందించాలని ఆశిస్తున్నారు.

## పది ఫలితాలలో బిబిఎం విద్యార్థుల ఘన విజయం



ఖమ్మం, నేటి శుభోదయ ::: బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక నాయుడుపేటలోని బిబిఎం పాఠశాల విద్యా ర్థులు 600 మార్కులకుగాను డి మేఘన 586, టి శ్రీ చరిత 585, బి చరణ్ 579, ఆర్ ప్రియన్ 578 , టి జశ్వంత్ 573 , ఎం కీర్తన 572 మార్కులు సాధించడమే కాక హాజరైన విద్యార్థులందరూ 70 శాతం పైగా మార్కులతో ఉత్తీర్ణత సాధించడం జరిగింది. అంతే కాకుండా ప్రతి ఐదుగురిలో నలుగురికి 500 పైగా మార్కులు సాధించారు. ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల డైరెక్టర్ గుర్రం కాంతరావు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి. నాగమణి, ప్రిన్సిపాల్ ఆర్.గోపాల్ రావు, ఉపేందర్, మీరా, అజయ్ , పద్మ శ్రీ, భారతి, సునంధ, అనిత పాల్గొన్నారు.


## జిల్లా టాపర్ అమీనా -- కేశంపేటకు కీర్తి పతాకం



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని అమీనా పదవ తరగతి ఫలితాల్లో 581 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానం దక్కించుకుని అందరి ప్రశంసలు అందుకుంది. సాధారణ కుటుంబానికి చెందిన అమీనా కష్టపడి చదివి ఈ అద్భుత విజయాన్ని సాధించడం విశేషం. ఆమె విజయంతో కేశంపేట మండలం మొత్తం ఆనందోత్సాహాల్లో మునిగిపోయింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొజ్జం సంతోష్ శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో అమీనా కు ఘన సన్మానం నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై అమీనా ను అభినందించారు. పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సత్కరించారు. సర్పంచ్ మాట్లాడుతూ అమీనా సాధించిన విజయం గ్రామానికి గర్వకారణమని, ఆమె భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అమీనా కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంజాయి దశరథ, తలసాని పవన్ కుమార్ రెడ్డి, కడియాల అంజయ్య, మహేష్, యాదయ్య, పిల్లి అమరేష్, రజాక్, నాజియా తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## తుమ్మలూరు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల

### ( జడ్పీహెచ్ఎస్ ) విద్యార్థులు ఎస్ఎస్సి 2026 ఫలితాల్లో అద్భుత ప్రతిభ




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 29: )రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం..ఆకంపల్లి పల్లవి -- 550 మార్కులతో స్కూల్ టాపర్గా ప్రథమ స్థానం సాధించింది. జెనిగే శివాని -- 523 మార్కులతో ద్వితీయ స్థానం సాధించింది. బి. వరలక్ష్మి -- 501 మార్కులతో తృతీయ స్థానం సాధించింది.ఈ ముగ్గురు విద్యార్థినులు తమ కష్టపడి చదివిన ఫలితంగా అద్భుత విజయాలు సాధించి, మన పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు.వారికి హృదయపూర్వక అభినందనలు వారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుందాము

# సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ

### కొత్తూరు సిఐ జి.నరసయ్య

### ఇముల్ నర్వ రైతు వేదికలో చైల్డ్ సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్ డ్రగ్స్ పై అవగాహన సదస్సు




షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, ఏప్రిల్ 29:సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలు యువతలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీస్ శాఖలు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన పొందుతున్నాయి ఈ నేపథ్యంలో చైల్డ్ సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్ మరియు సే నో టు డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు బుధవారం కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామ రైతు వేదికలో విస్తృత స్థాయి సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ సమావేశం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు,ఎంపీడీవో.

,ఆరోగ్య శాఖ అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై సమగ్ర అవగాహన కల్పించారుప్రస్తుతం మొబైల్ ఫోన్లు సోషల్ మీడియా ఆన్‌లైన్ బ్యాంకింగ్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో మోసగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని అధికారులు తెలిపారు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్ లింకులు ఓటిపీలు బ్యాంకు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని హెచ్చరించారు సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు అదేవిధంగా విద్యార్థులు మరియు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని చెడు అలవాట్లు భవిష్యత్తును నాశనం చేస్తాయని వివరించారు మంచి స్నేహాలు విద్య క్రమశిక్షణతో ముందుకు సాగితే సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని మొబైల్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారుసమావేశంలో పాల్గొన్న విద్యార్థులు సైబర్ భద్రతపై పలు సందేహాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలోఎంపీడీవో అరుంధతి,ఎమ్మార్వో ముంతాజ్ బేగం,ఎస్సై సత్యశీల రెడ్డి ఆరోగ్యశాఖ ప్రజా ప్రతినిధులు విద్యార్థులు, అంగన్వాడి సిబ్బంది,ఆశా వర్కర్లు, మహిళలు యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# మితిమీరిన సాంబమూర్తి ఆగడాలు

### -ప్రశ్నిస్తే గుడిసెలు తొలగించి ఇతరులకు అమ్ముకుంటున్న గుడిసె సెంటర్ నాయకుడు



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 29, నేటి శుభోదయ:పేదల పక్షాన పోరాడుతున్నామని పేదల నోటికాడి కూడును లాక్కొని పందికొక్కుల బలిసిన ఊసరవెల్లి సాంబమూర్తి దౌర్జన్యాలను అరికట్టాలని లక్ష్మీపురంలో బలవంతంగా గుడిసెలు పీకేయడంతో రోడ్డు మీద పడ్డ గుడిసె వాసులు పేర్కొన్నారు. గత కొన్ని ఏండ్ల నుండి సిపిఎం పార్టీ జెండా నీడలో 2022 న గ్రేటర్ వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ మండలం తిమ్మాపూర్ శివారులో బెస్తం చెరువు సెంటర్ వద్ద లక్ష్మీపురం పేరుతో గుడిసెలు వేసుకున్న కొందరు అమాయక పేద ప్రజలు అన్యాయాలను సాంబమూర్తి ని ప్రశ్నించడంతో అక్కడ ఉన్న శాఖ సభ్యుల తో కొట్టించి బలవంతంగా వారి గుడిసెలు పీకేసి బయటికి పంపించడంతో వారికి జరిగిన అన్యాయాన్ని బుధవారం విలేకరుల ముందు బాధిత గుడిసవాసులు పీకేసిన గుడిసెలను ప్రదర్శిస్తూ వారి బాధను వెళ్ళగక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బురద నీటిలో సిపిఎం పార్టీ జెండా నీడన గుడిసెలు వేసుకున్నామని గుడిసె కోల్పోయిన బాధితులు వాపోయారు. సెంటర్ నాయకుడిగా ధర్మారపు సాంబమూర్తి పార్టీ పేరు చెప్పి దోచుకున్నాడని తను ఎంత అడిగితే అంత ఇచ్చుకున్నామని ఇదేంటని ప్రశ్నించిన ఆతనికి నమస్తే పెట్టకున్న పక్కనున్న వారితో గొడవలు పెట్టించి దౌర్జన్యాలకు దించే నీచపు మనస్తత్వం ఉన్న వ్యక్తి సాంబమూర్తి అని అన్నారు. గుడిసె వాసులు అన్యాయాలను ప్రశ్నించడంతో నాలుగు సంవత్సరాల నుండి ఉన్న తమ గుడిసెలను పీకేసాడని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. పేదల రక్తాన్ని జలగల పీల్చుకొని త్రాగడం మరిగాడని ఇదేంటని అడిగితే గుడిసె వాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడనీ బాధిత గుడిసె వాసులకు న్యాయం చేయాలని వారు కోరారు. మీడియా ప్రతినిధులకు తమ ఆవేదన పంచుకున్న వారిలో మన్నూరు జ్యోతి, వెంకటలక్ష్మి, సమీనా, బాబర్, నాగేందర్ కిరణ్ తబిత, ఆరోగ్యం, గణేష్, చరణ్, శోభ, పుష్ప లు ఉన్నారు.

## ఇబ్రహీంపట్నం గడ్డమీద విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**విజ్ఞాన్ హైస్కూల్లో చదువుతున్న పెత్తుల విద్యార్థి మండల్ లో ఉత్తమ ఫలితాన్ని సాధించాడు. 10వ తరగతి విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ రుద్రాణి**






ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 29:నేడు విడుదలైనటువంటి పదవ తరగతి ఫలితాల్లో ఇబ్రహీంపట్నం విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారు...పెత్తుల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నెట్టు శివప్రసాద్ 600 మార్కులకు గాను 583 మార్కులు సాధించారు.....20 మందికి పైన 500 కు పైగా మార్కులు సాధించారు...ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ఆ స్కూల్ ప్రిన్సిపల్ అభినందించారు.. జీవితంలో అత్యుత్త స్థానానికి ఎదగాలంటే ఇది తొలిమెట్టుగా భావించాలని చదువుకుంటే బ్రతుకు మారుతుంది భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని ఈ సందర్భంగా పెత్తుల గ్రామానికి చేరుకొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం జంగిలి రాజశేఖర్, యాసమోని శేఖర్, శివరాలా లింగస్వామి పాల్గొన్నారు.

## గజ్వేల్ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో మహిళా రక్షణపై అవగాహన సదస్సు

**వేధింపులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదు. గజ్వేల్ షీటీం ఎస్సై శ్రీరాములు**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99లో భాగంగా అవగాహన**




గజ్వేల్, 29 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో బుధవారం గజ్వేల్ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లల రక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గజ్వేల్ షీటీం ఎస్సై శ్రీరాములు మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొనే సవాళ్లపై అవగాహన కల్పించారు. తోటి ఉద్యోగులు లేదా బయటి వ్యక్తుల ద్వారా ఎదురయ్యే మానసిక, శారీరక వేధింపులను ఏమాత్రం భరించవద్దని సూచించారు. సెక్సువల్ హెరాస్మెంట్‌కు పాల్పడే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి ఘటనలు జరిగినప్పుడు వెంటనే పై అధికారులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, అత్యవసర సమయాల్లో 100 లేదా 112 నెంబర్లకు డయల్ చేయాలని ఎస్సై సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి బాధ్యులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ సుశీల రత్నం మాట్లాడుతూ రాత్రి సమయాల్లో ఆసుపత్రిలో ఎదురవుతున్న ఇబ్బందులను పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. మద్యం సేవించి వచ్చే గుర్తుతెలియని వ్యక్తులు, చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడే వారి వల్ల ఆసుపత్రిలో అలజడి నెలకొంటుందని, అటువంటి సమయంలో పోలీసుల గస్తీ, తక్షణ సహాయం అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల (ఆర్ఎంఓ), సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ విమల, హెడ్ నర్సులు వకుళాదేవి, నిర్మల, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ రజిత, నర్సింగ్ ఆఫీసర్లు మేరీ పుష్ప, సరిత, ఆంజనేయులు, శోభ, సుమలత, కనకలక్ష్మి, వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, పోలీస్ సిబ్బంది రామచంద్రారెడ్డి, మహేష్, శ్యామల, భాస్కర్ రెడ్డి, ఇమ్యునైజేషన్ డిపార్ట్మెంట్ నుంచి తుమ్మ లత, డేటా ఎంట్రీ ఆపరేటర్లు స్రవంతి, అశోక్, ఇందిరా, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో వాణి విద్యాలయం ప్రభంజనం



వైరా, నేటి శుభోదయ ::: పదవ తరగతి ఫలితాల్లో వైరా పరిధిలో గల వాణి వివేకానంద విద్యలయం ప్రభంజనం సృష్టించిందని పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు, ప్రిన్సిపల్ వాణి తెలియజేశారు. బుధవారం వెలవడిన ఎస్ఎస్సి ఫలితాల్లో మా పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని వైరా నియోజకవర్గ స్థాయిలో మా పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిందని అత్యధిక మార్కులు సాధించిన వారిలోమాడుగుల కీర్తి ప్రణవ 582/600, ఓగిరాల జాహ్నవి 579/600, చంగల ఉషశ్రీ 577/600, కనగంటి తేజశ్రీ 572/600 అత్యుత్తమ మార్కులు సాధించారని సుమారుగా 37 మందికి 500 కి పైగా మార్కులు సాధించారని ప్రతి సంవత్సరం ఫలితాలలో మా వాణి విద్యాలయం విద్యార్థులు చరిత్ర సృష్టిస్తారని ఇలాంటి గొప్ప విజయం మా పాఠశాల కే సాధ్యమని వాళ్ళు తెలియజేశారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎలిమినేడు

**పదవ తరగతి ఫలితాల్లో 95% ఉత్తీర్ణత -- పాఠశాల చరిత్రలో సువర్ణ అధ్యాయం**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఏప్రిల్ 29:మార్చి 2026లో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎలిమినేడు విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సంవత్సరం పాఠశాల విద్యార్థులు 95% ఉత్తీర్ణత సాధించి పాఠశాల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయాన్ని లిఖించారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, ప్రధానోపాధ్యాయుల సమర్థ నాయకత్వం మరియు తల్లిదండ్రుల సహకారం ఈ విజయానికి ప్రధాన కారణమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ అద్భుత ఫలితాలు పాఠశాల ప్రతిష్టను మరింత పెంచాయి.ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు, యువకులు, పూర్వ విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఎలిమినేడు పాఠశాల మరోసారి నిరూపించిందని ప్రశంసించారు. 500 మార్కుల పైన సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులు:నేరెళ్ల భాను ప్రసాద్ -- 565 మార్కులు పులముని బాలరాజ్ 531 మార్కులు బుట్టి శివప్రసాద్ 524 మార్కులఈ విద్యార్థుల ప్రతిభ పాఠశాలకు మాత్రమే కాకుండా గ్రామానికి కూడా గర్వకారణంగా నిలిచింది. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అందరూ ఆశీర్వదించారు. ఇదే విధమైన కృషిని కొనసాగిస్తూ ఎలిమినేడు పాఠశాలను జిల్లా, రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, “విద్యార్థుల విజయం మా అందరి సమిష్టి కృషి ఫలితం. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాల కోసం కృషి చేస్తాము” అని తెలిపారు.

# ప్రజాదర్బార్ లో వచ్చిన అన్ని దరఖాస్తులు 3 నెలల్లో పరిష్కారం

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి - సాధాబైనామా దరఖాస్తులు 45 రోజుల్లో పరిష్కారం - త్వరలో ఇందిరమ్మ ఇండ్ల రెండవ దశ ప్రారంభం - ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన అన్ని దరఖాస్తులను మూడు నెలల కాలం లోపు పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు అండగా నిలుస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలనే లక్ష్యంతో పరిపాలన కొనసాగుతోందన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట 99 రోజుల పాటు విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పాలేరు నియోజక వర్గ పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీ లను క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు వ్యక్తిగతంగా ఉన్న సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతోందన్నారు.ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను వారం రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గరిష్టంగా మూడు నెలలలోగా తప్పనిసరిగా పరిష్కరించేందుకు కట్టుదిట్టమైన ప్రణాళికతో పనిచేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. న్యాయబద్ధమైన ప్రతి దరఖాస్తును తప్పకుండా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.గతంలో పదేళ్లపాటు పాలన చేసిన వారు ప్రజల కష్టాలను పట్టించుకోలేదని విమర్శిస్తూ, ధనిక రాష్ట్రంగా ఉన్నప్పటికీ పేదలకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన చేయలేదన్నారు. కానీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, ఆరెంపుల గ్రామానికి 109 ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు.రూరల్ మండలం పరిధిలోని 12 గ్రామ పంచాయతీల్లో అభివృద్ధికి గత రెండున్నర సంవత్సరాల్లో 386 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని రైతులను భయపెట్టిన పరిస్థితులను గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు పూర్తి మద్దతుగా నిలుస్తోందన్నారు. వరి పంటకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నా మని తెలిపారు. అలాగే గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి పది సంవత్సరాలు పట్టిందని, ప్రస్తుత ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే మొత్తం 20,656 కోట్లతో సుమారు 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని అన్నారు.ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేయడం వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, ప్రతి ప్రజాదర్బార్‌లో అధికంగా ఇళ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. గతంలో ధరణి పేరుతో ఏర్పడిన సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరించామని పేర్కొన్నారు.న్యాయమైన సాధా బైనామా దరఖాస్తులను రాబోయే 45 రోజుల్లో పరిష్కరించనున్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కొత్త ఆసరా పెన్షన్ల మంజూరు, రేషన్ కార్డుల జారీ వంటి అంశాలను సానుకూలంగా పరిశీలించి అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే త్వరలో ఇందిరమ్మ ఇండ్ల రెండవ దశను ప్రారంభించి మరింతమంది అర్హులైన పేదలకు గృహ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో ప్రత్యేకంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆరెంపుల నాల్గవ క్లస్టర్‌గా కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు తమ దరఖాస్తులతో పాటు సంబంధిత పత్రాలు సమర్పిస్తే సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని సూచించారు.మంత్రి ఆదేశాల మేరకు ప్రతి క్లస్టర్‌లో వచ్చిన దరఖాస్తులను నమోదు చేసి, వారం, నెల, మూడు నెలల వ్యవధిలో పరిష్కరించేలా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి దరఖాస్తును డిజిటల్‌గా నమోదు చేసి పారదర్శకంగా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్., విద్యుత్ శాఖ, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, అడిషనల్ ఎస్పీ, జిల్లా అధికారులు,ఆర్డీఓ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి ఫలితాల్లో గ్లోబల్ రెయిన్బో విద్యార్థుల ప్రతిభ

**- మండలంలో ప్రథమ స్థానం**







ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్బో పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యధిక మార్కులు సాధించారు. మండలంలోని అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. పెరుగు శశి కుమార్ 576, అక్షయ 575, హర్షిత 567 మార్కులు సాధించారు. పరీక్ష రాసిన 27 మంది విద్యార్థులలో 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి 100 శాతం ఉత్తీర్ణతతో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా గ్లోబల్ రెయిన్బో జేవియర్ కళాశాలల కరస్పాండెంట్ మహమ్మద్ ఇర్షాద్ మాట్లాడుతూ ప్రతి ఏటా విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తున్నారని, గత పది సంవత్సరాలుగా మండలంలో మొదటి స్థానానికి కైవసం చేసుకోవడం సంతోషకరమన్నారు.

## ఎస్ఎస్సీ-2026 ఫలితాలలో విన్ ఫీల్డ్ హై స్కూల్ అత్యున్నత ఫలితాల ఆవిష్కరణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: బుధవారం విడుదలైన తెలంగాణ ఎస్ఎస్సీ - 2026 పరీక్షా ఫలితాల్లో విన్ఫీల్డ్ హై స్కూల్ అత్యున్నత ఫలితాలు ఆవిష్కరించిందని పాఠశాల యాజమాన్యం గద్దె పుల్లారావు, మన్నె కిషోర్ కుమార్, పోలవరపు శ్రీకాంత్ తెలిపారు. మన్నె 'అక్షిత్ కుమార్-589 రాష్ట్ర స్థాయి మార్కులు సాదించాడని, బి.హర్షవర్ధన్ - 584 , బి. దేకేశ్వర్-579, సయ్యద్ ఖుతిఖా మిస్కీన్ - 578, టి . యశస్విని 576, టి. జస్సిక 576, బి. అచ్యుత్ నాయక్ 575, టి.రేవంట్-574, ఎల్. లిఖిత్ సాయి 574 మార్కులు సాధించారని తెలిపారు. మొత్తం 161 పరీక్షలకు హాజరైన విద్యార్థులు, 500 లకు పైగా మార్కులు సాధించిన వారు 94 మంది, 70 శాతం పైగా మార్కులు సాధించిన వారు 147 అత్యున్నత ఫలితాలు సాధించారని తెలిపారు. విద్యార్థులను, తోడ్పడిన ఉపాధ్యాయుని, బృందాన్ని, సహకరించిన తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం గద్దె పుల్లారావు, మన్నె కిషోర్ కుమార్, పోలవరపు శ్రీకాంత్ ప్రత్యేకంగా అభినందించారు.

## క్రమశిక్షణ తప్పిన ముగ్గురు పోలీసులను సస్పెండ్

**-సిపి ఉత్తర్వులు జారీ**




వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 29 నేటి శుభోదయ:వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి,శాఖా నిబంధనలను ఉల్లంఘించిన ముగ్గురు పోలీస్ సిబ్బందిపై కమిషనర్ కఠిన చర్యలు తీసుకున్నారు.

ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లతో పాటు ఒక కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ యం. తిరుపతి పోలీస్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు నిర్ధారణ అయ్యింది.

కేవలం వ్యాపారమే కాకుండా, సకాలంలో డబ్బు చెల్లించని వారి ఇళ్లపై దాడులకు కూడా పాల్పడినట్లు అభియోగాలు రావడంతో సీపీ ఆయనను సస్పెండ్ చేశారు.హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ టి. రాములు మద్యం నైట్ ఇంచార్జిగా విధుల్లో ఉన్న సమయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంతో ఆయనపై సస్పెన్షన్ వేటు పడింది.

చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ. రమేష్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ఓ) ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ అతిక్రమించినందుకు గాను ఆయనను కూడా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.శాఖలో క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడే వారిపై ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు

## పిల్లలకు అర్థమయ్యే విధంగా ఏఐ బోధన చేయాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**రోబోటిక్స్ శిక్షణ త్వరలో ప్రారంభం**

**మంథనిలో 'సూపర్ సమ్మర్' ఏఐ శిక్షణ కార్యక్రమం పరిశీలన**



మంథని, ఏప్రిల్ - 29, నేటి శుభోదయ:పిల్లలకు అర్థమయ్యే విధంగా ఏఐ బోధన చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంథనిలోని జడ్పీహెచ్ఎస్ (బాలికలు) పాఠశాలలో నిర్వహిస్తున్న ఏఐ శిక్షణ తరగతులను , వయోవృద్ధుల కోసం ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన డ్రాయింగ్‌లను కంప్యూటర్‌లోకి మార్చి, ఏఐ సాయంతో యానిమేషన్‌గా రూపొందించిన విధానాన్ని కలెక్టర్ ఆసక్తిగా వీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ... విద్యార్థులకు ఏఐపై పూర్తి అవగాహన కల్పించేలా ఉపాధ్యాయులు మరింత సమయం కేటాయించి, పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలని సూచించారు.



భవిష్యత్ పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని తెలిపారు.రోబోటిక్స్ శిక్షణ ఎప్పుడు ప్రారంభమవుతుందనే అంశంపై కలెక్టర్ ఆరా తీసి, త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యాశాఖ స్టార్టప్ “సూపర్ టీచర్” తో సమన్వయం చేస్తూ మంథనిలో “సూపర్ సమ్మర్” పేరుతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇందులో 70 మంది విద్యార్థులు నమోదు చేసుకుని రెండు బ్యాచ్‌లలో శిక్షణ పొందుతున్నారని తెలిపారు.మంథని అనంతరం రామగుండం, పెద్దపల్లి ప్రాంతాల్లో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను విస్తరించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం మంథనిలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వం వయవృద్ధులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అందులో భాగంగా మన జిల్లాలో సుల్తానాబాద్ ప్రాంతంలో వృద్ధుల ఆశ్రమం నిర్మించామని అన్నారు. వయోవృద్ధులు సమయాన్ని ఉల్లాసంగా గడిపేందుకు వీలుగా డే కేర్ సెంటర్ మంథనిలో ఏర్పాటు చేశామని, ఈ సెంటర్ కు రెగ్యులర్ గా 100 మంది పైగా వృద్ధులు వస్తూ దీనిని వినియోగించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. డే కేర్ సెంటర్లో వృద్ధులు కోసం మరిన్ని ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ ,శిశు సంక్షేమ శాఖ అధికారి వేణు గోపాల్,ఐటీ శాఖకు చెందిన టీ ఫైబర్ ప్రత్యేక అధికారి జే.ఎస్. రాహుల్ తదితరులు పాల్గొన్నారు.


## బీజేపీలోకి వైద్యుల చేరికలు

**- రాష్ట్ర మెడికల్ సెల్ ఆధ్వర్యంలో కార్యక్రమంనిర్వహించిన**

**డాక్టర్ సెల్ కన్వీనర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి**



వికారాబాద్ ఏప్రిల్ 29 నేటి శుభోదయ:హైదరాబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర మెడికల్ సెల్ ఆధ్వర్యంలో వైద్యుల చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు సమక్షంలో రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో పలువురు ప్రముఖ వైద్యులు బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలుకుతూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ఉదయ్ కిరణ్, డాక్టర్ రఘు తేజ, డాక్టర్ స్వప్న శ్రీకాంత్ పార్టీ సభ్యత్వం స్వీకరించారు. ప్రజాసేవే లక్ష్యంగా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై బీజేపీలో చేరినట్లు వారు తెలిపారు.చేరికల అనంతరం వైద్యులు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ సెల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి రాక సందర్భంగా “వైద్య సేతు” పేరుతో భారీ రక్తదాన శిబిరాలు నిర్వహించి పదివేల యూనిట్ల రక్తదానం చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతామని తెలిపారు.రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి మెడికల్ సెల్ నిరంతరం కృషి చేస్తుందని, ప్రజలకు వైద్య సేవలు చేరువ చేయడం ప్రధాన ధ్యేయమని కన్వీనర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వైద్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ విద్యా వికాస్ హై స్కూల్ లో ఎస్ ఎస్ సి విద్యార్థుల సంబరాలు




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో శ్రీ విద్యా వికాస్ హై స్కూల్. ఎస్ఎస్సి విద్యార్థుల ప్రభంజనం స్కూల్ ఆవరణలో సంబరాలు విద్యార్థిని విద్యార్థులకు మంచి మార్కులు రావడంతో.. స్కూల్ యజమాన్యం టపాకాయలు పేల్చి పాసైన విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు ప్రతి విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు శ్రీ విద్యా వికాస్ హై స్కూల్ పెద్దపులి నాగారం

# ముగ్గురు ఇన్‌స్పెక్టర్లకు పదోన్నతి

**డిఎస్పీలుగా సీతారెడ్డి, రాజు, శ్రీనివాస్ గౌడ్**



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 29 నేటి శుభోదయ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ముగ్గురు ఇన్‌స్పెక్టర్లకు పదోన్నతి లభించింది. రాష్ట్రవ్యాప్తంగా పలువురు ఇన్‌స్పెక్టర్లకు డీఎస్పీలుగా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేయగా, అందులో వరంగల్ కమిషనరేట్ నుంచి ముగ్గురు చోటు దక్కించుకున్నారు. పదోన్నతి పొందిన వారు వీరేపదోన్నతి పొందిన వారిలో హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గొర్ల సీతారెడ్డి, టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న సార్ల రాజు, మరియు ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఇన్‌స్పెక్టర్ బోలగాని శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు. వీరి ముగ్గురినీ డీఎస్పీలుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 35 మంది ఇన్‌స్పెక్టర్లకు డీఎస్పీలుగా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదోన్నతుల పట్ల వరంగల్ పోలీస్ శాఖలోని తోటి అధికారులు మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో ‘హార్వెస్ట్’ కు ఉన్నత శ్రేణి ఫలితాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షాఫలితాల్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించి, అగ్రశ్రేణిలో నిలిచారని ‘హార్వెస్ట్’ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికిగానూ, విడుదల చేసిన ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థిని గుండ్ల జశ్వంతి 584/600 మార్కులు సాధించి పాఠశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. మాహిదా మీర్జా 583/600, ఉదారపు చరణ్ 579/600, కొల్లి సిద్ధార్థ్ 579/600, కె. శ్రీరేష్మ 576/600, చింతల సాయి తరుణ్ 576/600, వై. దీపికారెడ్డి 574/600, వి. హర్షిత్ 574/600 మార్కులు సాధించి ఉన్నత శ్రేణిలో నిలిచారన్నారు. తమ విద్యార్థినీ, విద్యార్థులు 550 మార్కులకి పైగా 28మంది, 500 మార్కులకి పైగా 80 మంది సాధించారని వారు వివరించారు. సబ్జెక్టుల వారీగా తెలుగులో 63 మంది, హిందీలో 29 మంది, ఇంగ్లీషులో 57 మంది, గణితంలో 44 మంది, సైన్స్ 45 మంది, సోషల్లో 76 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఎ1 గ్రేడ్లు సాధించడం జరిగిందన్నారు. స్కూల్ యావరేజ్ మార్కు 502 ఉండగా సబ్జెక్ యావరేజెస్ తెలుగు 85.5, హిందీ 77, ఇంగ్లీష్ 85. 26, గణితం 82, సైన్స్ 85, సోషల్ 87 గా ఉన్నాయి. తమ పాఠశాల నుండి 141 మంది విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో ‘హార్వెస్ట్’ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.

## భద్రాచలం త్రివేణి పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల ప్రభంజనం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29, ( నేటి శుభోదయ), త్రివేణి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కె.దర్శిని 579/600 మార్కులతో భద్రాచలం డివిజన్ టాప్ ప్లేస్ లో నిలిచింది. అదేవిధంగా పి. హర్షిణీప్రియ 574/600, కె.మనోహర్ రెడ్డి 572/600 , జిపిల్.అక్షయ 570/600 మరియు వి. సాయి సిరి 570/600 వంటి టాప్ మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. త్రివేణి పాఠశాలలో మొత్తం పదవ తరగతి విద్యార్థులు 82 మందికి గాను 51 మందికి పైగా 500 మార్కులతో విజయ ఢంకా మోగించారు.ఈ సందర్భంగా త్రివేణి స్కూల్ ప్రిన్సిపాల్ నిరుపమ మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో టాప్ ప్లేస్ లో నిలవటానికి సహకరించిన తల్లిదండ్రులకు మరియు బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఇంత అత్యధిక శాతం మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులందరకి శుభాశీస్సులు అందించారు .త్రివేణి పాఠశాలలో ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వారి యొక్క సత్తా చాటుతున్నందుకు ,ఈ ఘనవిజయానికి చక్కటి ప్రణాళికను రూపొందిస్తున్న యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమల, అకాడమిక్ ఇన్చార్జి నరేష్ ,క్యాంపస్ ఇన్చార్జి సురేష్ , సందీప్,తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా,ఏప్రిల్29(నేటి శుభోదయ):నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని,252 జీఓకు అనుగుణంగా నియమ,నిబంధనలు పాటించాలని సూచించారు.మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల సమాచారం చేరవేయడంలో కీలక



పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని,ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు.అనంతరం కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.సమావేశంలో డీపీఆర్ఓ బాలేశ్వరి,డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కె.శ్రీకాంత్ రెడ్డి,శేఖర్ ఉప్పరి,సయ్యద్ ఇక్రముల్లా హుస్సైని,అన్నవరపు శేఖర్ బాబు,మహ్మద్ సిరాజ్,గంజి ప్రదీప్ కుమార్,సిహెచ్.రాంరెడ్డి,ఎం.శ్రీనివాస్,యు.శివ కుమార్,రొయ్యల రాజు,ఏఈఐఈ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.


# త్యాగధనుల పేరుతో అక్రమార్కుల ‘విశ్వరూపం’

**ఫ్రీడమ్ ఫైటర్ పేరిట రూ.800 కోట్ల భారీ దోపిడీ**

**ఎంగిలి మెతుకులకు వ్యవస్థను అమ్మేసిన అధికారులు.**

**విజిలెన్స్ విచారణలో షాకింగ్ నిజాలు!**

హైదరాబాద్ నేటి శుభోదయ ప్రతినిధి:అధికార గర్వం, అధికారుల అవినీతి దాహం తోడైతే ప్రభుత్వ ఆస్తులకు రక్షణ ఉండదని బండ్లగూడ భూ కుంభకోణం నిరూపించింది. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల పేరును కూడా వదలకుండా, నకిలీ పత్రాలతో అక్షరాలా రూ. 800 కోట్ల విలువైన ప్రభుత్వ సంపదను కొల్లగొట్టేందుకు పక్కా స్కెచ్ వేశారు. ఉప్పల్ మండలం బండ్లగూడలోని సర్వే నంబర్ 36/5లో సాగిన ఈ అక్రమ భాగోతం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోందని సామాజిక కార్యకర్త బాబా గౌడ్ పేర్కొన్నారు.


GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

From
The Collector & District Magistrate,
Medchal Malkajgiri District

To
The Revenue Divisional Officer,
Keesara Division,
Medchal Malkajgiri District

Lr.No.E2/364/2025, dated.19.01.2026

Sir,

Sub: Lands – Medchal Malkajgiri District – Keesara Division – Uppal Mandal Bandlaguda Village – Sy.No.36/5 – Complaint received – Instructions issued – Regarding.

Ref: 1. Tahsildar, Uppal Mandal, Lr.No.B/724/2025, dated.06.06.2025.
2. The RDO, Keesara Division, Lr.No.B/577/2025, dated 18.09.2025.
3. This office lr.no.even, dt:-22-11-2025 addressed to the Government in Home department.
4. The Govt memo.no.32259/LM&FF/A2/2025, Revenue (Land matters & Freedom Fighters) Dept, dt:-31-12-2025.

&&&

Your attention is invited to the subject cited and reference 3rd cited, wherein, report is submitted to address the Home Department of Telangana State to ascertain whether Rachakonda Kanakaiah was Freedom fighter or not for further conclusion of the matter.

In the reference 2nd cited, the Government was addressed to communicate the list of freedom fighters pertaining to erstwhile Ranga Reddy District or any other details/documents to confirm whether Sri. Rachakonda Kanakaiah was a freedom fighter/political sufferer, so as to take further necessary action in the matter.

In the reference 3rd cited, the Government have informed that, after thorough search, the details of Rachakonda Kanakaiah (freedom fighter) is not traced out.

In view of the above, it is requested to take necessary action as per the Telangana Bhu Bharati (Record of Rights in land) Act, 2025 read with Telangana Bhu Bharati (Record of Rights in land) Rules, 2025 duly issuing notices to all the concerned.

Yours faithfully,
Sd/-
District Collector,
Medchal Malkajgiri District

//Attested//
Superintendent, Collectorate,
Medchal Malkajgiri District

// Issued Under RTI Act //

**కుంభకోణం వెనుక ‘సూత్రధారి’ – యంత్రాంగం బరితెగింపు!**

ఈ బహుకోణ కుంభకోణంలో ప్రధాన సూత్రధారి దేపా భాస్కర్ రెడ్డి అని దర్యాప్తులో తేలింది. రాచకొండ కనకయ్య అనే వ్యక్తికి, అసలు ఉనికిలో లేని ‘స్వాతంత్ర్య సమరయోధుడి’ ముసుగు తొడిగి, ఫోర్జరీ రికార్డులతో సుమారు 10 ఎకరాల అత్యంత విలువైన భూమిని తన ఖాతాలో వేసుకునేందుకు తెగబడ్డారు.‘కంచె చేను మేసిన చందంగా’ వ్యవస్థను కాపాడాల్సిన అప్పటి ఉప్పల్ తహశీల్దార్ రమేష్ కుమార్, కీసర ఆర్డీఓ లచ్చిరెడ్డి నిబంధనలను తుంగలో తొక్కి అక్రమార్కులకు రెడ్ కార్పెట్ పరిచారు. కళ్లు మూసుకుని రిపోర్టులు ఇచ్చారా? లేక కాసుల కక్కుర్తితో ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నారా? అన్నది ఇప్పుడు సమాజం అడుగుతున్న సూటి ప్రశ్న.




**ప్రభుత్వ ఖజానాకు భారీ కన్నం**

బహిరంగ మార్కెట్లో గజం లక్షల్లో పలుకుతున్న ఈ ప్రాంతంలో, సర్కారు భూమిని ప్రైవేటు పరం చేయడం ద్వారా ప్రభుత్వానికి వందల కోట్ల నష్టం వాటిల్లింది. ఇది కేవలం భూమి కబ్జా మాత్రమే కాదు, ప్రజల నమ్మకంపై జరిగిన దాడి.


**త్యాగధనుల పేరిట దగా.. బట్టబయలైన బండారం!**

స్వాతంత్ర్య సమరయోధుల జాబితాలో లేని వ్యక్తిని ‘ఫ్రీడమ్ ఫైటర్’గా చిత్రించడం ఈ కుంభకోణంలో అత్యంత హేయమైన అంశం. సామాజిక కార్యకర్త పట్నం బాబా గౌడ్ సాహసోపేతమైన పోరాటంతో ఈ అక్రమ సామ్రాజ్యం కుప్పకూలింది. హోం శాఖ, రెవెన్యూ విభాగాల రికార్డుల్లో ఎక్కడా లేని వ్యక్తికి భూమిని ఎలా కేటాయించారో అధికారులకే తెలియాలి. ఇది అక్షరాలా ‘గద్దల’ వేట. “ప్రభుత్వ భూమి అంటే పాలకుల జాగీరు కాదు, అది ప్రజల ఆస్తి. త్యాగధనుల పేరు చెప్పి దోచుకున్న ఈ తిమింగలాలను, వారికి సహకరించిన అవినీతి అధికారులను కఠినంగా శిక్షించాలి.” – బాధిత ప్రజల ఆగ్రహం




**ప్రభుత్వ యాక్షన్: క్రిమినల్ వేట షురూ!**


విజిలెన్స్ విచారణలో అక్రమాలు అడ్డంగా దొరికిపోవడంతో సీసీఎల్ఏ కఠిన ఆదేశాలు జారీ చేసింది: 1. తక్షణ స్వాధీనం: తెలంగాణ భూ భారతి చట్టం 2025 ప్రకారం, ఆ 10 ఎకరాలను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు అందాయి. 2. క్రిమినల్ కేసులు: ఫోర్జరీ పత్రాల సృష్టికర్త భాస్కర్ రెడ్డితో పాటు, విధులను విస్మరించిన అధికారులపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. 3. సమగ్ర ప్రక్షాళన: ఈ కుంభకోణం వెనుక ఉన్న అసలు ‘పెద్దల’ జాతకాలను బయటకు తీసేందుకు విజిలెన్స్ రంగంలోకి దిగింది. అక్రమంగా విక్రయించిన ప్లాట్ల విషయంలో కొనుగోలుదారులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. అధికారుల అండ ఉన్నా, రాజకీయ బలం ఉన్నా ప్రజల ఆస్తిని కాజేస్తే జైలు గోడలు తప్పవు, ఈ ఘటన భూ కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తోంది.




# భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

**మల్కాజిగిరి జోన్ లో ఎవరి అండదండలతో అక్రమ నిర్మాణాలు.ఉన్నతాధికారులకు పిర్యాదు చేసిన ఫలితం శూన్యం.నిబంధనలు తుంగలో..వాణిజ్య భవనం జోరుగా!.**



మల్కాజిగిరి,ఏప్రిల్ 29(నేటి శుభోదయ):మల్కాజిగిరి.. మౌలాలి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణం,నిబంధనలు పాటించాల్సిన చోట అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. సామాన్యుడు చిన్న ఇల్లు కట్టుకుంటే వంద నిబంధనలు చెప్పే టౌన్ ప్లానింగ్ అధికారులు,కళ్ళముందే భారీ ఉల్లంఘనలు జరుగుతున్నా పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మౌలాలి సర్కిల్ పరిధిలోని వినాయక నగర్ లో ప్రస్తుతం ఇదే పరిస్థితి నెలకొంది.వినాయక నగర్ పరిధిలో ని లోని మూడు గుళ్ళ పక్కన ఉన్న 100 ఫీట్ల ప్రధాన రహదారిపై ఒక భారీ భవన నిర్మాణం జరుగుతోంది.నిబంధనల ప్రకారం ఇక్కడ నివాస గృహ అవసరాల కోసం అనుమతులు తీసుకున్నట్లు తెలుస్తోంది.కానీ,క్షేత్రస్థాయిలో మాత్రం సదరు యజమాని




నిబంధనలకు విరుద్ధంగా ఏలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా పూర్తిస్థాయి వాణిజ్య భవనాన్ని నిర్మిస్తున్నారు.ప్రధాన రహదారిపై ఇలాంటి నిర్మాణాలు చేపట్టడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నార.ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని గత మూడు నెలలుగా స్థానిక ప్రజలు పలుమార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన చూసి చూడనట్లు వాహరిస్తున్నారని మండి పడ్తున్నారు.భవనం పునాది దశలో ఉన్నప్పుడే ఫిర్యాదులు చేసినప్పటికీ,అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ప్రస్తుతము బిల్డింగ్ పూర్తి కావస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రధాన రహదారిపై ఇంత భారీ నిర్మాణం జరుగుతుంటే అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు.భవనం పూర్తయ్యే వరకు వేచి చూసి,ఆ తర్వాత తూతూమంత్రంగా చర్యలు తీసుకుంటారా అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.అధికారుల ఉదాసీనత చూస్తుంటే నిర్మాణదారులకు, అధికారులకు మధ్య భారీ స్థాయిలో అంతర్గత ఒప్పందాలు కుదిరాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మామూళ్ల మత్తులో పడి అధికారులు నిబంధనలను పక్కన పెట్టేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, వినాయక నగర్ 100 ఫీట్ల రోడ్డులో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాన్ని పరిశీలించి,నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



## సాయి మెరిట్ హైస్కూల్ లో విద్య కుసుమాల సందడి

**పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత.**




నేటి శుభోదయ ప్రతినిధి ముదిగొండ, ఏప్రిల్ 29,:ముదిగొండ మండలంలోని కమలాపురం గ్రామంలో విద్యాకుసుమాలు వికసించాయి. స్థానిక సాయి మెరిట్ హై స్కూల్ పదో తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోంది. ఈ ఏడాది పరీక్షలకు హాజరైన 31 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, అత్యుత్తమ మార్కులతో పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు. నూటికి నూరు శాతం ఫలితాలను సాధించడం ద్వారా ఈ పాఠశాల మండలంలోనే ఒక ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది.ప్రతిభావంతులైన విద్యార్థుల జాబితాలో బెజవాడ మానస 580 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది. ఆమె అడుగుజాడల్లోనే నడుస్తూ కోయ హేమ 571 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. వీరిద్దరితో పాటు మరో 16 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం గమనార్హం. కేవలం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, అత్యధిక మార్కులతో మెరుగైన ఫలితాలు రావడం పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలుస్తోంది.ఈ విజయోత్సాహంపై పాఠశాల కరస్పాండెంట్ కందుల శంకరయ్య మరియు ప్రధానోపాధ్యాయుడు సూరంపల్లి వెంకటేశ్వర్లు స్పందిస్తూ విద్యార్థుల నిరంతర కృషి, ఉపాధ్యాయుల క్రమశిక్షణతో కూడిన బోధన, తల్లిదండ్రుల సహకారమే ఈ గెలుపుకు పునాదులని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.బోధనలో నిబద్ధతను చాటుతూ విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు నారాయణ, నాగ బిక్షం, ప్రసన్న, శ్రీనివాస్ మరియు సాయి తమ శిష్యుల విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఫలితాల్లో మెరుగైన రికార్డులను సృష్టిస్తున్న సాయి మెరిట్ హై స్కూల్, ఈ ఏడాది కూడా తన విజయ పరంపరను కొనసాగించడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. తల్లిదండ్రులు సైతం తమ బిడ్డల ప్రతిభను చూసి గర్వంగా ఫీల్ అవుతున్నారు.

## వీధి కుక్కల దాడి -- 40 గొర్రెల మృతి




రామాపురం నేటి శుభోదయ దినపత్రిక ఏప్రిల్ 29ం అన్నమయ్య జిల్లా రామాపురం మండలం సరస్వతిపల్లి గ్రామ పంచాయతీ హరిజనవాడలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పిల్లిండ్ల ఆంజనేయులు కుటుంబానికి చెందిన గొర్రెల మందపై వీధి కుక్కలు దాడి చేసి సుమారు 40 గొర్రెలను చంపివేశాయి. ఈ ఘటనతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. గ్రామస్తుల వివరాల ప్రకారం, రాత్రి సమయంలో కుక్కల గుంపు ఒక్కసారిగా గొర్రెల మందపై దాడి చేసింది. ఉదయం రైతులు గమనించే సరికి 40 గొర్రెలు మృతిచెందినట్లు గుర్తించారు. ఈ ఘటనలో గొర్రెల యజమానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. ఈ 40 గొర్రెల విలువ సుమారు 4 నుండి 5 లక్షలు రూపాయలు ఉంటుందని గొర్రెల యజమాని పిలిండ్ల ఆంజనేయులు వాపోతున్నాడు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో వీధి కుక్కల దాడులు పెరుగుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువులపై ఈ విధమైన దాడులు వరుసగా జరుగుతుండటంతో తమ జీవనోపాధి ప్రమాదంలో పడుతోందని వారు చెబుతున్నారు.ఈ ఘటనపై గ్రామస్తులు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే బాధిత రైతుకు తక్షణ నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## 58 డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వాన ఖమ్మం నగరంలో పలు చోట్ల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నారు. బుధవారం ఖమ్మం నగరంలో గల 58 వ డివిజన్ లో గల వివేకా నగర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా డ్రైన్, రోడ్ల అభివృద్ధికి గాను కోటి రూపాయలు నిధులు మంజూరు చేసి దానిలో భాగంగా శంకుస్థాపన చేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆ ఏరియా ఇంచార్జి కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో తమ ప్రభుత్వం ఈ డివిజన్ కు దాదాపు 5 కోట్ల వరకు నిధులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ప్రభుత్వంగా ముందుకు సాగుతుందని వివరించారు. తన హయాంలో అభివృద్దే



ధ్యేయంగా పనిచేస్తూ వచ్చానని అదేవిధంగా భవిష్యత్ లో కూడా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఉప మేయర్ పాతిమా జోహార్, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, మిక్కిలినేని నరేందర్, తోటకూరి శివయ్య, కమర్తపు మురళి, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నల్లమల వేణు, ఆశయ్య, కూచిపూడి శ్రీనివాసరావు, కాలనీ వాసులు హనుమారెడ్డి, వీరభద్రం, కొప్పుల చంద్రశేఖర్, శేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ పేర్లు నమోదు ఉన్న

**- మార్క్ ఫెడ్ పోర్టల్ లో పేర్లు కనిపించడం లేదని**

**- రైతులు నుంచి మొక్కజొన్న కొనుగోలు తిరస్కరించిన సిబ్బంది**

**- మా పంట కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి కి రైతులు వినతి**



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలం అష్ణగుర్తి గొల్లెన్ పాడ్ గ్రామాల్లో రైతులు రబీ సీజన్లో మొక్కజొన్న సాగు చేసి వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ నమోదు లో కూడా మొక్కజొన్న సాగు చేసినట్లు సమాచారం చూపిస్తుంది. మొక్కజొన్న కొనుగోలు చేస్తున్న మార్క్ ఫెడ్ పోర్టల్ లో వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ లో పేర్లు కనిపించడం లేదని ఆ రైతులు నుంచి మొక్కజొన్న కొనుగోలు చేయడం లేదు, మా పంట వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ జాబితా ప్రకారం కొనుగోలు చేయాలని రైతులు మండల వ్యవసాయ శాఖ అధికారి ముంజఖాన్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో రెండు, మూడు రోజులు కౌలు రైతుల నుంచి ధృవీకరణ పత్రాలు ఆన్లైన్ చేసి మొక్కజొన్న కొనుగోలు చేసిన మార్క్ ఫెడ్ అధికారులు కౌలు రైతుల ఆన్లైన్ నిలుపుదల వల ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు, వ్యవసాయ శాఖ అధికారులు నుంచి రబీ సీజన్లో మొక్కజొన్న సాగు చేసిన రైతులు జాబితా తీసుకుని మొక్కజొన్న కొనుగోలు చేస్తున్న మార్క్ ఫెడ్ తమ వద్ద ఉన్న రైతులు జాబితా లో కొందరు పేర్లు మిస్ కావడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ జాబితా లో రైతులు పేర్లు కొందరు నమోదు కాలేదని ఇబ్బందులు పడుతున్నారని మరోవైపు జాబితాలో పేర్లు మిస్ చేయడం సరికాదని వ్యవసాయ అధికారుల ధృవీకరణ తో మొక్కజొన్న కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రోత్సాహం తో ఖమ్మం జిల్లా లో పామాయిల్ సాగు పెరిగింది అని అట్టి పామాయిల్ తోటల్లో అంతర పంట మొక్కజొన్న సాగు చేసిన రైతులు తమ పేర్ల వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ లో లేకపోవడం వల్ల మొక్కజొన్న విక్రయం చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు అని, పామాయిల్ తోటల్లో అంతర పంట మొక్కజొన్న సాగు చేసిన రైతులు నుంచి పంట కొనుగోలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు వెంపటి వెంకటేశ్వరరావు, చంద్ర వెంకట్రావు, రాజేంద్ర ప్రసాద్, లక్ష్మణ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి 20 వేలు ఆర్థిక సాయం



వైరా, నేటి శుభోదయ ::: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీటెక్ చదువుతున్న నిరుపేద విద్యార్థిని కి రూ 20.000 లను జిల్లా మార్కెట్ కోఆర్డినేటర్ లయన్ లగడపాటి ప్రభాకర్ రావు పుట్టినరోజు పురస్కరించుకుని వారి దాతృత్వంతో బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ ద్వారా అనేకమంది విద్యార్థిని విద్యార్థులకు చదువులు నిమిత్తం సహాయ సహకారాలు అందించామని పై చదువులు నిమిత్తం ఎంతోమందికి ఆర్థికంగా ఆదుకున్నామని తెలిపారు. విద్యార్థి విద్యార్థులు చదువులో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్, వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారి గద్దె నీరజ, లయన్స్ క్లబ్ సభ్యులు ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జునరావ్, సుగ్గల మాధవి, తిరుపతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పెంజర్ల శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయానికి ఆవు,దూడ అందజేత

**దాత నల్లచెరువు తాండ దన్నాడ వెంకటేష్ యాదవ్**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నల్ల చెరువు తండకు చెందిన దాత దన్నాడ వెంకటేష్ యాదవ్.... కొత్తూరు మండలంలో పెంజర్ల శ్రీ స్వయంభు అనంతపద్మనాభ స్వామి ఆలయానికి మహేశ్వరం మండలం నల్లచెరువు తాండకు చెందిన దాత దన్నాడ వెంకటేష్ యాదవ్ ఆవు,దుడను ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో ప్రసిద్ధిగాంచిన అనంత పద్మనాభ స్వామి ఆలయానికి అందజేసినందుకు ఆయన ఎంతో సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో పాత్లావత్ సందీప్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.వెంకటేష్ యాదవ్ కుటుంబానికి ఆ పద్మనాభ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుకున్నారు..

## ప్రజల గడప వద్దకే పరిపాలన-సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**: రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- 3 నెలల్లో న్యాయబద్ధమైన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కార్యాచరణ**

**- మే 4న మెగా జాబ్ మేళా -- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు**

**- వరి, మొక్కజొన్న పంటలను కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) పై కొనుగోలు**





ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: ప్రజల సమస్యలను వారి గడప వద్దనే పరిష్కరించడం ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన "ప్రజాదర్బార్" కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశలను గత పాలకులు విస్మరించడంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించేలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.గతంలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కాలేదని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అధికారులను ప్రజల వద్దకు పంపించి దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరించామని అన్నారు. ప్రజాపాలనకు రెండేళ్ల పూర్తైన సందర్భంగా మరోసారి 99 రోజుల ప్రజా ప్రగతి ప్రణాళికను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ పరిధిలో 10 నుంచి 13 గ్రామ పంచాయతీలను చేర్చి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. మూడు నెలల్లో న్యాయబద్ధమైన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించామని, ప్రతి దరఖాస్తుపై జవాబుదారీతనంతో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, నిర్మాణ పురోగతిని బట్టి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేయడం వల్ల ప్రభుత్వంపై విశ్వాసం పెరగడంతో ప్రజా దర్బార్‌లో వచ్చే దరఖాస్తులలో ఎక్కువ శాతం ఇందిరమ్మ ఇండ్ల కోసమే ఉంటున్నాయని తెలిపారు. ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను భూభారతి ద్వారా పరిష్కరించామని, సాదా బైనామా దరఖాస్తులను కూడా నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూ సేకరణలో వచ్చిన సమస్యలను కూడా పరిష్కరిస్తూ, పెండింగ్ అంశాలను వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూ సర్వే చేపడుతున్నామని, రిజిస్ట్రేషన్ సమయంలో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ నమోదు చేసే విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. మనిషికి ఆధార్ కార్డు లాగా ప్రతి భూమికి ప్రత్యేకంగా భూధార్ నెంబర్ ఇచ్చే వ్యవస్థను ప్రవేశపెడుతున్నామని, పైలట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాల్లో అమలు చేస్తున్నామని, కూసుమంచి మండలంలో కూడా అమలు జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో పాలేరు నియోజక వర్గం ముందుంటుందని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా వరి, మొక్కజొన్న పంటలను పెద్ద ఎత్తున రైతులు పండించారని, వాటిని కనీస మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, పంటకు సంబంధించిన చెల్లింపులను రికార్డు సమయంలో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.మే 4న ఖమ్మంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, 80కి పైగా కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ కూసుమంచి మండలంలోని మొదటి క్లస్టర్ పరిధిలో నేడు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను స్వీకరించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రజల గడప వద్దకే పరిపాలన తీసుకు రావడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. దరఖాస్తుల్లో సంపూర్ణ కాంటాక్ట్ వివరాలు ఇవ్వాలని ప్రజలకు సూచించారు.అనంతరం మే 4న జరిగే మెగా జాబ్ మేళా పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా సాధికారత

### రక్షణపై అవగాహన కార్యక్రమం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా భరోసా సెంటర్ ద్వారా మహిళల రక్షణ, సాధికారతపై అవగాహన కార్యక్రమం ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భరోసా సెంటర్ ఇన్‌చార్జ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.డి. షహీనా ఆధ్వర్యంలో నిర్వహించగా కోఆర్డినేటర్ రాజకుమారి సమన్వయం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ డా. కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ మహిళల భద్రత, సాధికారత సమాజ అభివృద్ధికి అత్యంత కీలకమని పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. భరోసా సెంటర్ వంటి సంస్థలు మహిళలకు రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అభినందించారు. విద్యార్థినులు తమ సమస్యలను భయపడకుండా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సమాజంలో మహిళలపై జరిగే అన్యాయాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ డా. బి. గోపాల్ మాట్లాడుతూ మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. భరోసా సెంటర్ వంటి సంస్థలు అందిస్తున్న సేవలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యతో పాటు భద్రతపై అవగాహన కూడా అత్యంత అవసరమని పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. కళాశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను తరచూ నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. భరోసా సెంటర్, ఖమ్మం ఇన్‌చార్జ్ ఎస్ఐ ఎస్.డి. షహీనా మాట్లాడుతూ ప్రతి మహిళ తనలో అపారమైన శక్తి, సామర్థ్యం దాగి ఉందని పేర్కొన్నారు. మహిళలు ఎప్పుడూ బలహీనులు కాదని, తమ కాళ్లపై తాము నిలబడే ధైర్యం కలిగి ఉండాలని అన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాలు ఒక కొత్త




అవకాశం అని భావించి ముందుకు సాగాలని సూచించారు.తమకు లభించే అవకాశాలను సరిగ్గా గుర్తించి వినియోగించు కుంటే ఎవరూ అడ్డుకోలేరని, అన్యాయం ఎదురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా ఎదిరించాలని భావోద్వేగంతో పిలుపునిచ్చారు. ప్రతి మహిళ తన గౌరవాన్ని కాపాడుకోవడం మాత్రమే కాకుండా, ఇతర మహిళలకు కూడా అండగా నిలవాలని అన్నారు. మహిళలపై జరిగే అన్యాయాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భరోసా సెంటర్ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని ఆమె హృదయ పూర్వకంగా తెలిపారు. అవసరమైనప్పుడు ముందుకు వచ్చి సహాయం కోరాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, 112 వంటి సేవలను వినియోగించు కోవాలని, భరోసా సెంటర్ ద్వారా ఉచిత కౌన్సెలింగ్, న్యాయ సహాయం అందుబాటులో ఉంటాయని తెలిపారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంచుకుని ధైర్యంగా జీవించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.అకాడెమిక్ డైరెక్టర్ ఎ. వెంకట రమణ మాట్లాడుతూ మహిళలు తమ హక్కులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం ద్వారా మాత్రమే సమాజంలో ధైర్యంగా ముందుకు సాగగలరని పేర్కొన్నారు. విద్యార్థినులు తమలోని ప్రతిభను వెలికితీసుకుని, ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు, ఇలాంటి కార్యక్రమాలు కేవలం అవగాహనకే పరిమితం కాకుండా, విద్యార్థుల ఆలోచనా విధానంలో సానుకూల మార్పు తీసుకు వస్తాయని, భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భరోసా కోఆర్డినేటర్ రాజకుమారి మాట్లాడుతూ మహిళలు సోషల్ మీడియా వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మహిళలకు హాని కలిగించే, తప్పుదారి పట్టించే సోషల్ మీడియా యాప్స్‌ను అనుసరించ కుండా ఉండాలని సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని, ఆన్‌లైన్‌లో పరిచయమయ్యే వ్యక్తులపై పూర్తిగా నమ్మకం పెట్టుకోవద్దని చెప్పారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా, సురక్షితంగా ఉపయోగించుకోవడం ద్వారా తమను తాము రక్షించుకోవచ్చని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో భరోసా సిబ్బంది విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పోలీసు,



నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి: డిస్ట్రిక్ట్ వెల్ఫేర్, చైల్డ్ వెల్ఫేర్ శాఖల సమన్వయంతో యం.ఎన్.ఆర్ మెడికల్ కళాశాలలో మహిళల భద్రత, బాలల రక్షణ, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహణ.ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ పాండు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపిఎస్ పాల్గొన్నారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ రోజు (29.04.2026) సంగారెడ్డి యం.ఎన్.ఆర్ మెడికల్ కళాశాలలో జిల్లా పోలీసు, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్, చైల్డ్ వెల్ఫేర్ శాఖల సమన్వయంతో మహిళల భద్రత, బాలల రక్షణ, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో మహిళల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్ బృందాలు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. బాధిత మహిళలకు సఖీ కేంద్రం, భరోసా కేంద్రాలు అండగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యాసంస్థలు, పని ప్రదేశాలలో ఎలాంటి సమస్యలు ఎదురైనా హెల్ప్‌లైన్ నంబర్లు 100, 112, 1930, 1098 లేదా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656772 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మౌనం వీడి నిర్భయంగా ముందుకు



వచ్చినప్పుడే సమస్యలకు న్యాయం జరిగి, ఇతరులకు అలాంటి ఘటనలు జరగకుండా నివారించవచ్చని పేర్కొన్నారు.పోక్సో కేసులను తీవ్రంగా పరిగణిస్తూ నిందితులకు కఠిన శిక్షలు అమలు చేయబడుతున్నాయని తెలిపారు. పోక్సో చట్టం సెక్షన్ 19 ప్రకారం, కేసుకు సంబంధించిన సమాచారాన్ని అందించని వారు కూడా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, విద్యావంతులే ఎక్కువగా ఈ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. అత్యాశకు లోనై సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దని సూచించారు. "డిజిటల్ అరెస్ట్" పేరుతో గుర్తు తెలియని నంబర్ల నుండి కాల్స్ చేసి పోలీసులమని బెదిరిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అసలు డిజిటల్ అరెస్ట్ అనే పద్ధతి లేదని, ఏ పోలీసు అధికారులు వీడియో కాల్స్ ద్వారా విచారణ చేయరని స్పష్టం చేశారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు మొదటి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని, వెంటనే 1930 కు కాల్ చేయడం లేదా చీజ్రా పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.మాదక ద్రవ్యాల దుర్వినియోగం సమాజానికి, ముఖ్యంగా యువతకు అత్యంత ప్రమాదకరమని తెలిపారు. మొదట సరదాగా ప్రారంభించిన ఈ అలవాటు క్రమంగా వ్యసనంగా మారి, యువత తమ జీవితంపై పట్టు కోల్పోయే పరిస్థితి వస్తుందని చెప్పారు. చదువు, కుటుంబ బాధ్యతలు, భవిష్యత్ లక్ష్యాలను విస్మరించి మత్తులో కాలం గడుపుతున్నారని అన్నారు. మాదక ద్రవ్యాలకు సంభందించిన సమాచారం ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా జిల్లా ఎస్-న్యాబ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు.యువత అనవసర అలవాట్లకు దూరంగా ఉండి, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ అధికారి లలిత కుమారి, సిడబ్ల్యుసి సభ్యుడు వెంకటేశం, డిప్యూటీ డీఎం హెచ్‌ఓ నాగనిర్మల, కళాశాల ప్రిన్సిపల్ డా. శ్యామ్ కుమార్, చైల్డ్‌లైన్ ప్రతినిధి రత్నం, డీఎస్పీ సత్తయ్య గౌడ్, ఇన్స్ట్రక్టర్లు నాగేశ్వర్ రావు, క్రాంతి కుమార్, రవి, షీ టీమ్ ఎస్ఐ పూలభాయ్, సిబ్బంది, భరోసా సిబ్బంది పాల్గొని మహిళల భద్రత, బాలల రక్షణపై అవగాహన కల్పించారు.

